
# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు






# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




## ప్రజల హృదయాల్లో శాశ్వతం ఎన్టీఆర్

ప్రధాని నరేంద్ర మోదీ ఘననివాళి

- వివరాలు 4 లో.

## ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రజల ఆకాంక్ష

- తెలుగుజాతి గుండెల్లో చిరస్మరణీయుడు
- దేశంలో ఆయనను మించిన నేత లేడు
- టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు
- మహానాడులో ఏకగ్రీవంగా తీర్మానం
- మహిళలకు రిజర్వేషన్ మనమే ప్రారంభిద్దాం
- చట్టసభల్లో 33 శాతం కల్పించాలని
- కేంద్రాన్ని మరోమారు కోరతామని వెల్లడి
- జయంతి సందర్భంగా జోహార్లు అర్పించిన నేతలు



తెలుగుజాతికి వెలుగై నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇవ్వాలని మహానాడులో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రజలందరి డిమాండ్ అని టీడీపీ అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని గురువారం మహానాడు రెండో రోజున ఎన్టీఆర్‌కు నివాళి అర్పించే తీర్మానంపై ప్రసంగించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తామని తెలిపారు.

3




# గొడ్డలి పార్టీ నీడ పడకూడదు

- విధ్వంసానికి ఆ పార్టీకి ఏడు విభాగాలు
- కుట్రలను ప్రజలకు వివరించి ఎండగట్టాలి
- 2029కి ఇప్పటి నుంచే సిద్ధం కావాలి
- ప్రతి ఎన్నికల్లోనూ గెలవాలి.. మళ్లీమళ్లీ రావాలి
- నాడు పరదాలు.. నేడు ప్రజల మధ్య పాలన
- సిగ్గు లేకుండా మెగా డీఎస్సీపైనా ఆరోపణలు
- మహిళలకు చట్టసభల్లో 33 శాతం సీట్లిస్తాం
- జెన్ జీ, జెన్ అల్ఫాకు అవకాశాలూ కల్పిస్తాం
- పార్టీ కోసం ప్రాణాలొడ్డిన కార్యకర్తలే స్ఫూర్తి
- మహానాడులో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు
- జయంతి సందర్భంగా ఎన్టీఆర్‌కు ఘన నివాళి
- జై కార్యకర్త.. జైజై కార్యకర్త నినాదంతో ముగిసిన రెండురోజుల పసుపు పండుగ

2



జై కార్యకర్త.. జైజై కార్యకర్త...

*రాష్ట్రంపై గొడ్డలి పార్టీ వేటు పడకూడదు..రాష్ట్రాన్ని విధ్వంసం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారు..విధ్వంసరచనకు ఆ పార్టీకి ఏడు విభాగాలు ఉన్నాయి..గొడ్డలి పార్టీ కుట్రలను ప్రజలకు వివరించి ఎండగట్టాలని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి ఎన్నికల్లోనూ గెలవాలి..మళ్లీ మళ్లీ కూటమి రావాలి..స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి.. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం సీట్లిస్తామని చెప్పారు. రెండోరోజు మహానాడులో 44 ఏళ్ల పార్టీ ప్రస్థానం, కార్యకర్తల పోరాటాలు, రాజకీయ తీర్మానంలో ఆయన ప్రసంగించారు. కూటమి పాలనలో అభివృద్ధిని వివరిస్తూ.. కార్యకర్తల త్యాగాలను గుర్తుచేసుకుంటూ శిరస్సు వంచి పాదాభివందనం చేశారు. జై కార్యకర్త.. జైజై కార్యకర్త నినాదంతో సభను ముగించారు.*

## కార్యకర్తలే పార్టీకి శాశ్వత నిధి



- పోరాటయోధులకు పాదాభివందనం
- మహానాడు రాజకీయ తీర్మానంలో చంద్రబాబు
- భవిష్యత్ కార్యాచరణపై క్యాడర్‌కు దిశానిర్దేశం

5

## ట్రెండ్ సెట్టర్‌గా మహానాడు

- వర్చువల్‌గా 24.5 లక్షల మంది హాజరు
- క్లస్టర్ల వారీగా నిర్వహణతో సందడి
- వివిధ అంశాలపై 21 తీర్మానాలు
- 88 మంది నాయకుల ప్రసంగం
- ఆడబిడ్డలకు మహానాడు అంకితం
- చట్టసభల్లో స్త్రీశక్తి 33 శాతం సీట్లు
- ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని తీర్మానం
- ప్రతిబింబించిన కార్యకర్తే అధినేత నినాదం

3



*హైబ్రిడ్ మహానాడు 2026 సరికొత్త చరిత్ర సృష్టించింది. 1875 క్లస్టర్లు, 12 దేశాల నుంచి వేలాది నాయకులు, కార్యకర్తలు వర్చువల్‌గా పాల్గొన్నారు. మొత్తం 24.5 లక్షల మంది భాగస్వామ్యం అయి చరిత్రను తిరగరాశారు. పొదుపు చర్యల్లో భాగంగా వేదిక మారినా.. విధానం మారినా కార్యకర్తల్లో జోష్ ఏమాత్రం తగ్గలేదని నిరూపించారు.*

## మహిళా నాయకత్వాన్ని తయారుచేస్తాం

- సిద్ధాంతపరంగానే సంస్కరణలు
- నా తెలుగుదేశం..నా బాధ్యత శాసనం
- స్థానిక ఎన్నికలకు సిద్ధంగానే ఉన్నాం
- జగన్‌రెడ్డిలా ఏకగ్రీవాలు చేసుకోం
- ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం
- డీఎస్సీలో అక్రమాలు జరిగితే నిరూపించాలి
- రాజారెడ్డి రక్తచరిత్రను ఆయనే బయటపెట్టారు
- మహానాడులో ఇష్టాగోష్ఠిగా నారా లోకేష్

6



# రాష్ట్రంపై గొడ్డలి వేటు పడకూడదు

- విధ్వంసానికి ఆ పార్టీకి ఏడు విభాగాలు
- సిగ్గు లేకుండా మెగా డీఎస్సీపైనా ఆరోపణలు
- కుట్రలను ప్రజలకు వివరించి ఎండగట్టాలి
- ప్రతి ఎన్నికల్లోనూ గెలవాలి.. ఎన్డీయే రావాలి
- 2029 ఎన్నికలకు ఇప్పటినుంచే సిద్ధం కావాలి
- మహిళలకు చట్టసభల్లో 33 శాతం సీట్లిస్తాం
- జెన్ జీ, జెన్ అల్ఫాకు అవకాశాలు కల్పిస్తాం
- వెనుకబడిన వర్గాలను ముందుకు తీసుకెళతాం
- సీఎం అంటే కామన్ మ్యాన్ అనేలా పాలన ఉండాలి
- పార్టీ కోసం ప్రాణాలొదిన కార్యకర్తలే నాకు స్ఫూర్తి
- మహానాడులో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు
- ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన హైబ్రిడ్ మహానాడు
- రెండురోజుల్లో 24.5 లక్షల మంది హాజరు
- క్లస్టర్ల వారీగా డిజిటల్‌గా నిర్వహణతో సందడి
- ఆసాంతం ప్రతిబింబించిన కార్యకర్తే అధినేత
- జై కార్యకర్త.. జైజై కార్యకర్త నినాదంతో ముగిసిన పసుపు పండుగ

మంగళగిరి(చైతన్యరథం): జై కార్యకర్త... జైజై కార్యకర్త అంటూ మహానాడు వేదికగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నినదించారు. రెండు రోజుల మహానాడు ఆసాంతం కార్యకర్తే అధినేత అనే అంశాన్ని అడుగు అడుగునా ప్రతిబింబించేలా నడిచింది. మహానాడు రెండు రోజుల కార్యక్రమంలో జరిగిన ప్రసంగాల్లోనూ ఇదే ప్రతిఫలించిం ది. కార్యకర్తను మరిచిపోవద్దు అంటూ స్వయంగా చంద్రబాబు నేతలకు దిశానిర్దేశం చేశారు. క్యాడర్..క్యాడర్..క్యాడర్ ఇదే తారక మంత్రం కావాలని స్పష్టం చేశారు. గురువారం రెండోరోజు మహానాడు సందర్భంగా సీఎం చంద్రబాబు ముగింపు ఉప న్యాసం చేశారు. వివిధ కీలకాంశాలను ప్రస్తావించారు. వర్చువల్ మహానా డు విజయవంతమైంది..అదరగొట్టింది. అత్యద్భుతంగా మహానా డు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,875 క్లస్టర్లతో పాటు 12 దేశాల నుంచి కార్యకర్తలు, నేతలు హాజరయ్యారు. ఈ రెండురోజుల మహానాడులో ఏకంగా 24.5 లక్షల మంది హాజరు కావటం ఓ రికార్డ్. రికార్డులు సృష్టించడం, వాటిని తిరగరాయడం టీడీపీకి మాత్రమే సాధ్యమని తెలిపారు.

## కార్యకర్తలే శిరోధార్యం..వారికి పాదాభివందనం

కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని ఆచరిస్తూ ఈ మహానాడులో వారికి భాగస్వామ్యం కల్పించాం. ఆకాశమే హద్దుగా పార్టీలో కార్యకర్తలు ఎదిగేందుకు అవకాశాలు కల్పించాం. నేతలు, కార్యకర్తలను చూసి నేను కూడా పోటీపడే పరిస్థితి వచ్చింది. శాశ్వతంగా పార్టీని మోసింది, మోసేది, మోయ బోయేది కార్యకర్తలే. వారందరికీ పాదాభివందనం. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160కోట్ల మేర ఖర్చు చేశాం. నాపై కార్యకర్తలు, ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తున్నాను. టీడీపీ కుటుంబ సభ్యులకు నేను ఎప్పుడూ రుణపడి ఉంటాను. కార్యకర్తల బిడ్డలకు విద్య, సాధికారత, నైపుణ్యం లాంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాం. సోషల్ రీ ఇంజనీరింగ్ ద్వారా విస్తృత అవకాశాలు కల్పిస్తున్నాం, బూత్ కమిటీలు, యూనిట్లు, క్లస్టర్ల వరకూ అందరికీ న్యాయం చేస్తున్నాం. ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్ మెంట్ మా లక్ష్యం. నీతి నిజాయితీగా కార్యకర్తలు ఆర్థికంగా ఎదిగేలా నేను బాధ్యత తీసుకుంటాను. ప్రజల కోసం పనిచేసే కార్యకర్తల కోసం నేతలు కూడా పనిచేయాలి. పార్టీ కోసం, జెండా కోసం నేతలు, కార్యకర్తలు తమ ఆస్తులు అమ్ముకున్నారు. మెడపై కత్తి పెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ ప్రాణం వదిలిన కార్యకర్తలే నాకు శిరోధార్యమని స్పష్టం చేశారు.



రాష్ట్రం మీద గొడ్డలి వేటు పడకూడదు

"రాష్ట్రంలో గొడ్డలి పార్టీ నేరాలు ఘోరాలు చేస్తోంది. రాజకీయాల్లో ఇలాంటి వాటిని నేను ఎప్పుడూ ఊహించలేదు. బాబాయిని హత్య చేసి నాపైకే మరక అంటించే ప్రయత్నం చేశారు. గొడ్డలి పార్టీకి అధికారం పోయింది.. ప్రతిపక్ష హోదా పోయింది.. అయినా అహంకారం మాత్రం పోలేదు. కుట్ర, కుతంత్రాలు మాత్రం మానటం లేదు. దేశంలో ఏ రాజకీయ పార్టీకైనా యువత, రైతులు, మహిళలు ఇతర వర్గాలు విభాగాలుగా ఉంటాయి. కానీ గొడ్డలి పార్టీకి గంజాయి బ్యాచ్,బ్లేడ్ బ్యాచ్, సోషల్ మీడియా సైకోల బ్యాచ్, ఫేక్ ప్రచారాల కోసం పేటీఎం బ్యాచ్, హత్యా రాజకీయాల కిరాయి హంతక బ్యాచ్, దేవాల యాలపై దాడి చేసే బ్యాచ్, కల్తీ లిక్కర్ బ్యాచ్ కూడా మరో విభాగంగా గొడ్డలి పార్టీకి ఉంది. ఇలా ఏడు విభాగాలు ఏర్పాటు చేసుకుని రాష్ట్రాన్ని విధ్వంసం చేసేందుకు కుట్రలు పన్నుతోంది. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజలకు అర్థమయ్యే చెప్పడానికి ఎంత బాధ్యతగా తీసుకుంటారో.. గొడ్డలి పార్టీ కుట్రలను ఎండగట్టే విషయంలోనూ అంతే బాధ్యత తీసుకోవాలి. గొడ్డలి పార్టీ కుట్రలను ప్రజలకు వివ రించాలి..వాళ్లు చేసే నష్టాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇవన్నీ చేయాలంటే పబ్లిక్‌తో కనెక్టివిటీ అనేది ముఖ్యం. వాళ్ల తప్పులను ఎండగడుతున్న సందర్భంలో మనం కూడా జాగ్రత్తగా ఉండాలి. ఏ స్థాయి వాళ్లకైనా క్యారెక్టర్ ముఖ్యం. మరక అంటకూడదు. ఎవరు వేలెత్తి తప్పు పట్టని విధంగా నేతలు, కార్యకర్తలు పనిచేయాలి. ప్రజా జీవితంలో ఉండే వాళ్లకు ఓపిక అవసరం. స్థానిక ఎన్నికల్లో మనం అంతా కలిసి సత్తా చాటాలి. ప్రతి ఎన్నికల్లో గెలవాలి. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలు, నేతలు, కార్యకర్తలతో సమన్వయంతోపాటు సఖ్యతతో మెలగాలి. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్, ఎన్డీఏ అగైన్ అండ్ అగైన్ అనేదే నినాదమే మనది కావాలని పిలుపు ఇచ్చారు.

## అప్పుడు పరదాల పాలన.. ఇప్పుడు ప్రజల మధ్య పాలన

"గత ప్రభుత్వ నిర్వాకం వల్ల అన్ని వ్యవస్థలు విధ్వంసం అయ్యాయి. అన్నింటినీ గాడిన పెట్టి పనిచేస్తున్నాం. ఆర్థిక పరిస్థితి సహకరించకున్నా ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు సంక్షేమం చేస్తూనే.. అభివృద్ధి పనులు పెద్దఎత్తున చేపడుతున్నాం.. పెట్టుబడులు తెస్తున్నాం. విభజన తర్వాత మనపై నమ్మకంతోనే రైతులు రాజధాని అమరావతి కోసం భూములిచ్చారు. గత పాలకులు ప్రజావేదికను కూల్చారు. పెట్టుబడులను తరిమేసి విధ్వంసం సృష్టించారు. వారు సృష్టించిన విధ్వంసం తో రాష్ట్రానికి పెట్టుబడి దారులు రావాలంటే భయ పడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ ఏపీ బ్రాండ్ పునరుద్ధరించి విశ్వాసం కల్పించాం. అమరావతిని, పోలవరం ప్రాజెక్టు, స్టీల్ ప్లాంట్‌లను తిరిగి నిల బెట్టేందుకు కేంద్రం సహకారం అందించింది. వెంటిలేటర్‌పై ఉండే ఆర్థిక వ్యవస్థకు కేంద్ర సహకారంతో ఆక్సిజన్ ఇచ్చాం. ఇదేమీ సులువుగా అయిపోలేదు. గత పాలకులు చేసిన రూ.10 లక్షల కోట్ల అప్పు కారణంగా ఏపీ దివాలా తీసే పరిస్థితికి చేరు కుంది. వాటన్నింటినీ రీషెడ్యూల్ చేసి అప్పుల భారాన్ని తగ్గించు కునేందుకు ప్రయత్నిస్తున్నాం. రూ.12 వేల కోట్లతో మళ్లీ కేంద్ర పథకాలను పునరుద్ధరించాం. కుప్పకూలిన వ్యవస్థలన్నింటినీ సరిదిద్దాం. క్యాబినెట్ సమావేశాలు, ఎస్ఐపీబీ సమావేశాలు, కలెక్టర్ల సదస్సులు, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలతో పాటు పట్టాదా రు పాస్ పుస్తకాల కోసం క్షేత్రస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. గతంలో పరదాల పాలన జరిగితే ఇప్పుడు ప్రజల మధ్య పాలన చేస్తున్నాం. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథ కం అందిందా లేదా అని తనిఖీ చేస్తున్నాం. సీఎం అంటే కామన్ మ్యాన్ అనే విధానంలో మా పాలన కొనసాగుతోందని తెలిపారు.

## సంపద సృష్టించి సంక్షేమం ఇవ్వటమే టీడీపీ లక్ష్యం

గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ సంస్థ, ఆర్సెలార్ మిట్టల్ లాంటి సంస్థలు వచ్చాయంటే చాలా సంతోషం అనిపించింది. 23 నెలల్లోనే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తేగలిగాం. ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చేస్తున్నాం. సమాజమే దేవాలయం అన్న ఎన్టీఆర్ ఆశయాన్ని శిరోధార్యంగా భావించి అభివృద్ధి చేస్తున్నాం. ఆదాయం లేకుండా, అప్పులు చేసి సంక్షేమం చేయటం ఏమిటి? సంపద సృష్టించి సంక్షేమం ఇవ్వటమే టీడీపీ లక్ష్యం. మొదటి తేదీనే పెన్షన్, మహిళలకు స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం 2.0 లాంటి పథకాలను అందిస్తున్నాం. పేదల జీవన ప్రమాణాలు పెంచాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఆర్థిక అసమానతలు తగ్గించి ప్రతిఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలన్నదే ఆశయం. అందరికీ ఉద్యోగం, ఉపాధి కల్పించేలా పెట్టుబడి దారుల్లో నమ్మకాన్ని కల్పిస్తున్నాం. దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఏపీకి 25 శాతం వచ్చాయి. సైనింగ్, గ్రౌండింగ్, ఓపెనింగ్ ఇలా అన్నిటికీ తేదీలు నిర్దేశించి ఒప్పందాలు చేసుకుంటున్నాం. కేవలం 36 రోజుల్లోనే 5వ తరం ఫైటర్ జెట్ తయారీ, టెస్టింగ్ ప్రాజెక్టు ఏపీకి వచ్చిం దంటే రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఎలా ఉందన్నది తెలుస్తోంద వెల్లడించారు.

## వారి కుట్రలు ఇక పనిచేయవు

"పోర్టులు, ఎయిర్‌పోర్టులు వంటి మౌలిక సదుపాయాలతో పాటు పరిశ్రమలకు తగిన మానవవనరులను కూడా తయారు చేసే లక్ష్యంతో ముందుకెళుతున్నాం. నైపుణ్యాల కల్పన కోసం దేశంతో పాటు అంతర్జాతీయంగా అత్యుత్తమ స్కిల్ డెవలప్‌మెం ట్ సంస్థలను ఏపీకి తీసుకువస్తున్నాం. ఏఐ, క్వాంటం లాంటి అంశాల్లోనూ మన యువతకు పెద్దఎత్తున స్కిల్ డెవలప్‌మెంట్ చేస్తున్నాం. కోర్టుల్లో వేసిన కేసులను ఎదుర్కొని మెగా డీఎస్సీతో పాటు కానిస్టేబుళ్ల ఉద్యోగాలను కూడా ఇచ్చాం. అసాక్షి అనే అక్రమ పత్రిక ద్వారా మెగా డీఎస్సీపై లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారు. వారు చేస్తున్న కుట్రలు కుతంత్రాలు ఇక పని చేయ వు. యువతలో అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తే దుష్ప్రచారం చేసిన వారిని నడి రోడ్డున నిలబెడతాం. ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరిరోజు అని హెచ్చరించారు.

## అన్ని ప్రాజెక్టులూ ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం

రాష్ట్రంలో నీటి భద్రత కోసం సాగునీటి ప్రాజెక్టుల క్యాలెండర్ విడుదల చేశాం. రూ.40 వేల కోట్ల వ్యయంతో ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ అన్ని ప్రాజెక్టులూ ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తాం. గోదావరి నుంచి కావేరి అనుసంధానం దిశగా ప్రయ త్నాలు చేస్తున్నాం.గోదావరి నుంచి నల్లమల సాగర్‌కు నీటిని తరలించాలని ఆలోచన చేస్తున్నాం. భూమినే జలాశయంగా చేసుకుని పెద్దఎత్తున నీటిని నిల్వ చేసుకునేలా ప్రణాళికలు చేశాం. ప్రస్తుత ఎండాకాలం లోనూ రాష్ట్రంలోని రిజర్వాయర్లలో 65 శాతం నీటి నిల్వలు ఉన్నాయి. ఎల్‌నినో కారణంగా ఈసారి వర్ష పాతం తగ్గే అవకాశం ఉన్నా..సరైన నీటి నిర్వహణతో ఇబ్బందులు లేకుండా చేయాలని నిర్ణయించాం. రాయలసీమను రతనాల సీమగా తయారు చేస్తాం. మైక్రో ఇరిగేషన్ ద్వారా ఆ ప్రాంతంలోని పంటలకు నీరు ఇచ్చి సస్య శ్యామలం చేస్తాం. కోస్తా జిల్లాల్లో ఆక్వా సాగుకు రూ.1.50కే యూనిట్ విద్యుత్‌ను ఇచ్చేలా చర్యలు చేపట్టాం. మరో రెండు నెలల్లో భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వచ్చేస్తుంది. గుంతలు లేని రోడ్లుగా రాష్ట్ర రహదారుల ను తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి దానిని నిలబెట్టుకున్నాం. విద్యుత్ కొనుగోలులో 38 పైసల మేర తగ్గించాం. రూ.4,462కోట్లు విద్యుత్ భారం ప్రజలపై లేకుండా ట్రూడౌన్ చేశాం. భవిష్యత్తులో రూ.1.20 మేర విద్యుత్ ఛార్జీలు తగ్గించేలా చర్యలు చేపడుతున్నాం. ప్రతిఒక్కరూ ఇంటి పై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేయండి. ఏపీలో తయారయ్యే ఉత్పత్తులు పూర్తి నాణ్యతతో తయారవ్వాలన్నదే మా లక్ష్యం. ద్వాక్రా ఉత్పత్తులకు స్వయం బ్రాండ్ కల్పించాం. చెత్త పన్ను రద్దు చేసి గత పాలకులు వదిలి వెళ్లిన 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించాం. అన్ని పౌరసేవ లను వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అందించేలా చర్యలు చేపట్టాం. ధృవపత్రాలు కూడా దాని ద్వారానే అందు బాటులో ఉంచేలా చేశామని చెప్పారు.

## టెక్నాలజీకి ఆధ్యాత్మికత తోడైతే ఆనందాంధ్రప్రదేశ్

మహిళా మహానాడు ఇది. వారికి అంకితం చేస్తూ దీనిని నిర్వహించుకున్నాం. దేశంలోనే మొదటిసారి మహిళలకు రాజకీ య రిజర్వేషన్ కల్పించే పార్టీగా టీడీపీ నిలిచింది. నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ ప్రతిపాదించినట్టుగా తెలుగుదేశం పార్టీలో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు కల్పిస్తాం. ఏ ఆలోచన చేసినా, పాలసీ చేసినా యువత భవిష్యత్తు కోసమే. గతంలో ఐటీ ఇప్పుడు ఏఐ, క్వాంటం అల్గారిథమ్స్ లాంటి అంశాలను యువత కోసమే తెచ్చాం. మహిళల కోసం, యువత కోసం, బీసీ వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తోంది. టీడీపీకి అండగా ఉన్న బీసీలకు పార్టీ రుణపడి ఉంటుంది. ఆ వర్గాలను ఆర్థికంగా ముందుకు తేవటమే లక్ష్యంగా పనిచేస్తు న్నాం. రాష్ట్రంలో టెక్నాలజీతో పాటు ఆధ్యాత్మికత కూడా అవసర మే. ప్రశాంతతకూ, మానసిక ఆనందానికి కేంద్రాలుగా ఆధ్యాత్మిక ప్రదేశాలను తీర్చిదిద్దుతాం. టెక్నాలజీకి ఆధ్యాత్మికత తోడైతే ఆనం దాంధ్రప్రదేశ్ సాధ్యమవుతుంది. ప్రభుత్వం అనేక అసాధ్యాలను సుసాధ్యం చేసి చూపించింది. ఎన్డీయే ప్రభుత్వం చేసిన పనులను క్యాడర్ ప్రజల ఇళ్లకు వెళ్లి వివరించాలి. ప్రజల అవసరాలు గుర్తించి సాయం చేయాలి. అర్హులకు పథకాలు అందేలా చూడాలి. అధికారులతో కలిసి నియోజకవర్గాల్లో పర్యటించాలని సూచించా రు. మహానాడును గ్రాండ్ సక్సెస్ చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.




చైతన్యరథం

# ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రజల ఆకాంక్ష

- తెలుగుజాతి గుండెల్లో చిరస్మరణీయుడు
- దేశంలో ఆయనను మించిన నేత లేడు
- టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు
- మహానాడులో ఏకగ్రీవంగా తీర్మానం
- మహిళలకు రిజర్వేషన్ మనమే ప్రారంభిద్దాం
- చట్టసభల్లో 33 శాతం కల్పించాలని
- కేంద్రాన్ని మరోమారు కోరతామని వెల్లడి



అమరావతి(చైతన్యరథం): తెలుగుజాతికి వెలుగై నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇవ్వాలని మహానాడులో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రజలందరి డిమాండ్ అని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దేశరాజకీయాల్లో పెనుమార్పులకు నాంది పలికిన మహోన్నత నాయకుడికి భారత రత్న ఇవ్వాలని కోరారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని గురువారం మహానాడు రెండో రోజున ఎన్టీఆర్‌కు నివాళి అర్పించే తీర్మానంపై సీఎం చంద్రబాబు ప్రసంగించారు. తెలుగుజాతి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని కొనియాడారు. సామాన్య ప్రజల సంక్షేమానికి పెద్దపీటవేస్తూ నిర్ణయాలు తీసుకున్నారని వివరించారు. ప్రజల మనస్సుల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయ స్థానం సంపాదించారన్నారు. తెలుగు ప్రజల ఐక్యత కోసం పని చేసిన మహోన్నత నేత ఎన్టీఆర్ అని... భారత రాజకీయ చరిత్రలో ఆయన సేవలు విశిష్టం... అపూర్వం అని స్పష్టం చేశారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని మహానాడు ఏకగ్రీవంగా తీర్మా నించింది.

### ఎన్టీఆర్ ఖ్యాతి మరెవరికీ సాధ్యం కాదు

'తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో శాశ్వతం గా నిలిచిపోయే వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ జయంతి తెలుగు వారం దరికీ పండుగ రోజు. సాధారణ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి సినీ జీవితంతో పాటు రాజకీయాల్లోకి వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఎదిగారు. ఎన్టీఆర్ మళ్లీ పుడితే తప్ప ఆయన క్రమశిక్షణ, ఆయన ఖ్యాతి మరెవరికీ సాధ్యం కాదు. ఆయన ఎక్కడ ఉన్నా తెలుగువారి ఆత్మగౌరవం కోసమే జీవించారు. రైతుబిడ్డ నుంచి సినిమాల్లో శ్రీరామ, శ్రీకృష్ణ పాత్రల వరకూ, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా, ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా ఆయన చరిత్ర సృష్టిం చారు. ఎన్టీఆర్ పేరు తలుచుకుంటేనే పట్టుదల, ఆత్మవిశ్వాసం వస్తుంది. ఆయన పేరు తలచుకుని సంకల్పం చేస్తే చాలు దేనికీ తిరుగు ఉండదు. దేశ రాజకీయాల్లో ఆయన లాంటి నాయకుడు మరొకరు లేరు. ఆయన మొదట సబ్ రిజిస్ట్రార్‌గా ఉద్యోగంలో చేరి ఆ తర్వాత ఆయన సినిమాల్లోకి వచ్చారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన స్థాపించిన ప్రాంతీయ పార్టీ అయిన తెలుగుదేశం దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించింది. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో ముఖ్య పాత్ర పోషించిందని పేర్కొన్నారు.

### రైతులు, మహిళలు, యువతకు దిక్సూచి ఎన్టీఆర్

ఎన్టీఆర్ పాలన రైతులకు అండ, మహిళలకు భరోసా, కార్మికులకు అభయం, యువతకు దిక్సూచి అయింది. సమాజమే దేవాలయం...ప్రజలే దేవుళ్లు అనే నినాదాన్ని శాశ్వత విధానంగా ఎన్టీఆర్ మార్చారు. తెలుగుదేశం జెండా ఆడబిడ్డలకు అండ, రైతన్నలకు భరోసా, యువతకు విశ్వాసం. 1983లో రాజకీయాల్లో యువతకు ఎన్టీఆర్ అవకాశాలు కల్పించారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించారు. భవిష్యత్‌లో పార్టీకి సమర్థ నాయకత్వం ఉండేలా భవిష్యత్ కార్యాచరణ చేపడుతున్నాం. జాతీయ కార్య ర్వాహక అధ్యక్షులు లోకేష్ మహానాడు తొలిరోజున ప్రతిపాదించిన 33 శాతం రిజర్వేషన్‌ను మనమే ప్రారంభిద్దాం. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించాలని కేంద్రాన్ని మరోమారు కోరతామని తెలిపారు.

# ట్రెండ్ సెట్టర్‌గా మహానాడు

- వర్చువల్‌గా 24 లక్షల మంది హాజరు
- వివిధ అంశాలపై 21 తీర్మానాలు
- 88 మంది నాయకుల ప్రసంగం
- ఆడబిడ్డలకు మహానాడు అంకితం
- చట్టసభల్లో స్త్రీశక్తి 33 శాతం సీట్లు
- ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని తీర్మానం





మంగళగిరి(చైతన్యరథం): తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక మైన తెలుగుదేశం పార్టీ మహానాడు 2026 సరికొత్త చరిత్ర సృష్టించింది. నరేంద్ర మోదీ పిలుపు మేరకు పొదుపులో భాగంగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన ఈ మహానాడు ప్రపంచానికి కొత్త మార్గం చూపించింది. 1875 క్లస్టర్లు, 12 దేశాల నుంచి వేలాది నాయకులు, కార్యకర్తలు వర్చువల్‌గా పాల్గొన్నారు. మొత్తం 24.5 లక్షల మంది వర్చువల్‌గా భాగస్వామ్యం అయి చరిత్రను తిరగ రాశారు. మహానాడు వేదికగా 21 తీర్మానాలు ప్రవేశపెట్టారు. వీటిలో స్వర్గీయ ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కోరారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు అమలు చేస్తామని ప్రకటన చేశారు. ముసాయిదా తీర్మానాల పుస్తకంలో తెలుగుదేశం పార్టీ చరిత్ర, కార్యకర్తల పోరాటం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరంగా పొందుపరచారు. ఈ మహానాడులో 88 మంది కార్యకర్తలు, నాయకులు వివిధ తీర్మానాలపై ప్రసంగిం చారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగట్టి.. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం ఎలా అడుగులు వేస్తోందో వివరిం చారు. గొడ్డలి పార్టీ అబద్ధాలు, అక్రమాలను ఎండగట్టారు. ఈ విజయం కేవలం మహానాడుతో ఆగకూడదని, ముసాయిదా తీర్మానాల్లోని ప్రతి అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకత్వం స్పష్టం చేసింది. బడుగు, బలహీన వర్గాలకు ప్రజా ప్రభుత్వం ఏమి చేస్తోందో వివరించాలని, అభివృద్ధిని అడ్డుకునే గొడ్డలి పార్టీ కుట్రలను బహిర్గతం చేయాలని పిలుపునిచ్చింది.

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే అధినేతలుగా ఉంటారని, కార్యకర్తలే పార్టీ ఊపిరని, వారి సంక్షేమం తన బాధ్యత అని పార్టీ అధినేత స్పష్టం చేశారు. జెన్ జీ యువతకు గత ఐదేళ్లలో జగన్ పాలన రాష్ట్రాన్ని ఎలా నాశనం చేసిందో తెలియజేయాలని, మళ్లీ అలాంటి విధ్వంసం జరగకుండా చైతన్యం కల్పిం చాలని నిర్ణయించింది.






# మహానాడులో ఎన్టీఆర్‌కు ఘన నివాళి



- జోహార్లు అర్పించిన నాయకులు
- రెండోరోజు ఘనంగా పసుపు పండుగ
- 20 నిమిషాల ముందే ప్రారంభం
- 'కాలపురుషుడి సంతకం' పుస్తకాన్ని
- ఆవిష్కరించిన అధినేత చంద్రబాబు

మంగళగిరి(చైతన్యరథం): ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో విగ్రహానికి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, మంత్రులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, టీడీపీ నాయకులు పూలమాల వేసి నివాళు లర్పించారు. రెండోరోజు షెడ్యూల్ కన్నా 20 నిమిషాల ముందే మహానాడు ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్ల నుంచి పెద్దఎత్తున వర్చువల్‌గా పాల్గొన్నారు. మహానాడు వేదిక నుంచి 'కాలపురుషుడి సంతకం' పేరిట రాసిన పుస్తకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు.

### తెలుగుజాతి ఆత్మగౌరవ పతాక ఎన్టీఆర్: లోకేష్

ప్రపంచానికి తెలుగుజాతి ఖ్యాతిని చాటి చెప్పిన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా లోకేష్ నివాళులర్పించారు. తెలుగుజాతి ఆత్మ గౌరవంగా తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అణగారిన వర్గాలకు అండగా పసుపు జెండాని నిలబెట్టారు. మహిళా సాధికార తకు బాటలు వేశారు. ప్రజలకోసం.. ప్రగతి కోసం తెలుగు దేశం పార్టీని అంకితం చేశారు.సంక్షేమానికి చిరునామా అయ్యారు.అన్నా అంటే నేనున్నానంటూ ఆదుకున్నారు. కోట్లాది హృదయాల్లో కొలువైన మరణం లేని మహా మనిషి ఎన్టీఆర్‌కు జోహార్లు. తాతా..మీరే తెలుగు ప్రజల కీర్తి.. మీరే మాకు నిత్యనూతన స్ఫూర్తి అని గుర్తు చేసుకున్నారు.





## ప్రజల హృదయాల్లో శాశ్వతం ఎన్టీఆర్

### కలల సాకారానికి ఎన్డీయే కట్టుబడి ఉంది
### ప్రధాని నరేంద్ర మోదీ ఘననివాళి

ఢిల్లీ: ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులర్పించారు. పేద, అణగారిన వర్గాలకు గౌరవం తీసుకు రావడమే లక్ష్యంగా ప్రజా సంక్షేమం, సుపరిపాలన పట్ల ఆయన కున్న అంకితభావం నేటికీ ప్రజల హృదయాల్లో శాశ్వత స్ఫూర్తిగా నిలిచిందన్నారు. చిత్ర పరిశ్రమకు ఆయన అందించిన సేవలు తరతరాలకు గుర్తుంటాయన్నారు. ఎన్టీఆర్ జీవితం, ఆశయాలు అసంఖ్యాకమైన వ్యక్తులకు అపారమైన స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని కొనిడాయారు. చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీ యే ప్రభుత్వం.. ప్రజల కోసం ఆయన కలలను సాకారం చేయడానికి కట్టుబడి ఉందన్నారు.



## ఎన్టీఆర్ సంస్కరణలు దేశానికే ఆదర్శం

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు నివాళి

అమరావతి(చైతన్యరథం): నటుడిగా తెలుగు తెర మీద, నాయకుడిగా తెలుగు ప్రజ మీద తనదైన ముద్రవేసిన మహోన్నతుడు నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు నివాళులర్పించారు. ఎన్టీఆర్ అంటే సినిమాలకు, రాజకీయాలకు అతీతమైన విలక్షణమైన వ్యక్తిత్వం. దేశభక్తితో పాటు తెలుగుభాష పట్ల ప్రేమ కలిగిన వ్యక్తి. తెలుగు వాడినంటూ గర్వంగా చెప్పుకున్న తెలుగు రేడు ఆయన. ఎన్టీఆర్ వ్యక్తిత్వం చిరస్మరణీయమైనది, భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమైనది. దేశ రాజకీయ ముఖచిత్రాన్ని మలుపు తిప్పి.. విలువలతో కూడిన రాజకీయాలకు నిజమైన నిర్వచనాన్ని చెప్పి, ప్రత్యామ్నాయ రాజకీయాల మార్గదర్శకుడిగా, ప్రజాభ్యుదయమార్గ నవ్య పథగామిగా ఎన్టీఆర్ తనదైన ముద్ర వేశారు. ప్రత్యేకించి నీతివంతమైన పాలనతో, అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిం చిన ప్రజానాయకుడు. వారి పాలనా కాలంలో మునుపెన్నడూ లేని విధంగా చేపట్టిన అనేక సంస్కరణలు నేటికీ దేశంలోని అనేక రాజకీయ పార్టీలు ఆదర్శాలుగా ఆచరిస్తున్నాయి. వారి మేనిఫెస్టో లో చేర్చి విజయాలను సాధించాయి..ఇప్పటికీ సాధిస్తున్నాయి. ఈ స్ఫూర్తి ప్రతిఒక్కరికీ ఆదర్శం కావాలని ఆకాంక్షించారు.



## సీఎం చంద్రబాబు బక్రీద్ శుభాకాంక్షలు



అమరావతి(చైతన్యరథం): బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో మహానాడు వేదికపై పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ.షరీఫ్ సహా ముస్లిం నేతలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

### త్యాగం, విశ్వాసానికి ప్రతీక బక్రీద్: లోకేష్

టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బక్రీద్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, విశ్వాసం, అల్లాహ్ ఆజ్ఞల పట్ల సంపూర్ణ విధేయత కు ప్రతీక అయిన బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరసోదరీ మణులకు శుభా కాంక్షలు. హజ్రత్ ఇబ్రహీం చూపిన త్యాగ భావం మానవాళికి ఆదర్శం. సమాజ శ్రేయస్సు, సోదరభావం, మానవతా విలువలు వెల్లివిరిసే బక్రీద్ పండుగను ఆ అల్లాహ్ దీవెనలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఢిల్లీ ఏపీ భవన్‌లో ఎన్టీఆర్ జయంతి

ఢిల్లీ: ఏపీ భవన్ అంబేద్కర్ ఆడిటోరియంలో ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులు కొనియాడారు. ఎన్టీఆర్ చిత్రపటం వద్ద అధికారులు, సిబ్బంది నివాళు లర్పించారు. సినిమా రంగంలోనే కాకుండా రాజకీయాల్లోనూ సరికొత్త ప్రభంజనం సృష్టించి తెలుగు జాతి ఖ్యాతిని, ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహోన్నత నేత అని పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం కోసం రూ.2కే కిలో బియ్యం,జనతా వస్త్రాలు, పక్కాగృహాల వంటి విప్లవా త్మకమైన, చరిత్రాత్మక మైన పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.





## ఎన్టీఆర్ స్ఫూర్తితోనే అన్న క్యాంటీన్లు

### జయంతి సందర్భంగా పవన్‌కళ్యాణ్ నివాళి

అమరావతి(చైతన్యరథం): ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భం గా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఘనంగా నివా ళులర్పించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'కథానాయకుడిగా ప్రేక్షకుల నీరాజనాలు అందు కుని రాజకీయ జీవితంలోకి వచ్చి ప్రజాపక్షం వహించిన నేత ఎన్టీఆర్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అందిం చిన సేవలు మరువలేనివి. ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. రూ.2లకే కిలో బియ్యం పథకం ద్వారా పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో పని చేశారు. ఆ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను నిర్వహిస్తోందని పేర్కొన్నారు.






# కార్యకర్తలే పార్టీకి శాశ్వత నిధి

- పోరాట యోధులకు పాదాభివందనం
- వారి త్యాగాలను ఎప్పటికీ మరువం
- గొడ్డలి పార్టీ అరాచకాలను ఎండగడదాం
- ప్రజాప్రభుత్వం మళ్లీ మళ్లీ రావాలి
- మహానాడు రాజకీయ తీర్మానంలో చంద్రబాబు
- పార్టీ ఆవిర్భావం-ఎదుర్కొన్న ఆటుపోట్లపై మననం
- భవిష్యత్ కార్యాచరణపై క్యాడర్‌కు దిశానిర్దేశం



మంగళగిరి(చైతన్యరథం): మహానాడు వేదికపై రెండోరోజు రాజకీయ తీర్మానంలో పార్టీ అధినేత చంద్రబాబు ప్రసంగించారు. పార్టీ పుట్టుక నుంచి ఇప్పటివరకు సాధించిన విజయాలు, ఎదుర్కొన్న కష్టాలు మననం చేసుకున్నారు.కార్యకర్తల పోరాటాన్ని గుర్తు చేశారు. 1982 మార్చి 28న అన్న నందమూరి తారకరాముడు తెలుగుజాతి ఆత్మగౌరవ నినాదంతో తెలుగుదేశం పార్టీని ప్రకటించడం రాజకీయాల్లో సంచలనం సృష్టించారు. ఫలితంగా పార్టీ నెలకొల్పిన తొమ్మిది నెలలకే అధికారంలోకి వచ్చి కాంగ్రెసేతర తొలి ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. సమాజమే దేవాలయం -ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా బడుగులు, మహిళలు, రైతులు, యువకుల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతోంది. కూడు, గూడు, గుడ్డ లేని పేదలు రాష్ట్రంలో ఉండరాదన్న ఎన్టీఆర్, ఆ దిశగా చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయి. మునసబు, కరణాల వ్యవస్థను రద్దు చేయడం ద్వారా రైతులు, పేదలకు ఎన్టీఆర్ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను ప్రసాదించారు. మండల వ్యవస్థ ఏర్పాటు ప్రభుత్వాన్ని ప్రజలకు దగ్గర చేసింది. తండ్రి ఆస్తిలో కూతురికి సమాన హక్కు చట్టం మహిళల స్వాభిమానాన్ని పెంచి స్వావలంబన సాధనకు బాటలు వేసింది.రాజకీయాల్లో విద్యావంతులకు, బీసీలకు అధికారంలో ప్రాధాన్య మివ్వడం వల్ల రాష్ట్రంలో రాజకీయ ముఖచిత్రం సరికొత్త రూపాన్ని సంతరించుకుంది. స్థానిక సంస్థలో బీసీలకు, మహిళలకు, మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా ప్రజాక్షేత్రంలో రాజకీయ సమానత్వానికి బలమైన పునాదులు పడాయని పేర్కొన్నారు. తెలుగు జాతిఆత్మగౌరవ నినాదంతో మొగ్గ తొడిగిన తెలుగు దేశం జాతీయ దృక్పథంతో ముందుకు సాగుతోంది. జాతీయ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తూనే కాంగ్రెసేతర ప్రభుత్వాల ఏర్పాటుకు ఇతోధికంగా కృషి చేసిందని మననం చేసుకున్నారు.

## గొడ్డలి పార్టీ విధ్వంసం

2014-19 మధ్య టీడీపీ పాలనలో నవ్యాంధ్రప్రదేశ్ సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో మేళవించి రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించాం. 2019లో గొడ్డలి పార్టీ అధికారం చేపట్టడం రాష్ట్ర చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయం.అభివృద్ధిని పూర్తిగా పక్కనబెట్టి కక్షసాధింపు రాజకీయాలు, అరాచక శక్తుల విజృంభణతో రాష్ట్రాన్ని భయభ్రాంతులకు గురిచేశారు. అమరావతిని మూడు ముక్క లాటతో సర్వనాశనం చేసి, రాష్ట్రానికి ఒక స్థిరమైన చిరునామా లేకుండా చేశారు. ఒక్క పరిశ్రమను కూడా రప్పించలేకపోగా, ఉన్న పరిశ్రమలను తరిమికొట్టి యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేశారు. యువతను గంజాయి, డ్రగ్స్‌కు బానిసలుగా చేసి వారి భవిష్యత్‌ను చిదిమేశారు. అమాయక ప్రజలపై భరించలేనంత పన్నుల భారం, విచ్చలవిడిగా పెంచిన విద్యుత్ ఛార్జీలతో సామాన్యుడి నడ్డి విరుస్తూ, పేదల ఆకలి తీర్చిన 'అన్న క్యాంటీన్లను' సైతం రాజకీయ కక్షతో మూసివేసి రాక్షసానందాన్ని పొందారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు, మూడు సార్లు ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంచి పేద ప్రజలను దోచుకున్నారు. రోడ్ల నిండా గుంతలు,విచ్చలవిడిగా పెరిగిన అప్పులు, నడిరోడ్డుపై బాబాయ్ హత్య వంటి ఘోరాలతో శాంతిభద్రతలను పూర్తిగా గాలికొదిలేసి, ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో సర్వనాశనం చేసి అంధకారంలోకి తోసేశారు. మహాకవి శ్రీశ్రీ చెప్పిన ధ్వంస రచన, హింస వచనకు గొడ్డలి పార్టీ ఐదేళ్ల పాలన అద్దంపడుతుంది. రాష్ట్ర ప్రజల క్షేమం కోరి 2024లో విశాల దేశ ప్రయోజనాల కోసం గతఎన్నికల్లో ఎన్డీయే కూటమితో జతకట్టాం. కూటమికి 164 స్థానాలివ్వడం, ఆరాచక వైసీపీని 11 స్థానాలకే పరిమితం చేయడం తెలుగు వారి విజ్ఞతకు నిదర్శనమని తెలిపారు.

## కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి వైపు పరుగులు

కూటమి ప్రభుత్వ సంకల్పమైన 'సూపర్ సిక్స్' పథకాలు ఆంధ్రప్రదేశ్ ప్రగతికి, ప్రతి ఇంటి ఆర్థిక పురోభివృద్ధికి సరికొత్త దిక్సూచిగా నిలిచాయి. సమాజంలోని అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చేలా రూపొందించిన ఈ పథకాల్లో భాగంగా పెన్షన్ పథకాన్ని రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచి ఏటా రూ.36వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికీ ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, పాఠశాల విద్యార్థులకు ఏటా రూ.15,000 అందించే 'తల్లికి వందనం' వంటి విప్లవాత్మక కార్యక్రమాలు మహిళా సాధికారతకు బాటలు వేశాం.యువగళం ద్వారా 20లక్షల ఉద్యోగా కల్పన, రైతులకు ఏటా రూ.20,000 పెట్టుబడి సాయం అందించే 'అన్నదాత' పథకాలు రాష్ట్రంలో అటు యువతకు భరోసానిస్తూ, ఇటు వ్యవసాయ రంగానికి ఊతమిస్తూ రాష్ట్రాన్ని సంక్షేమ, అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నాయి. రైతే రాష్ట్రానికి వెన్నెముక అనే నమ్మకంతో సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, వ్యవసాయానికి అవసరమైన నీటి వనరుల కల్పన, రైతుకు గిట్టుబాటు ధర, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ప్రోత్సాహం వంటి అంశాలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చాం. పోలవరంతో పాటు వెలిగొండ, హంద్రీనీవా, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి 36 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు.

## యువత భవితకు భరోసా

యువతకు ఉద్యోగాలు కల్పించడం ద్వారానే రాష్ట్ర భవిష్యత్తు బలోపేతం అవుతుందని విశ్వసించి ఐటీ, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, తయారీ రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించాం. రెండేళ్లలో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి 24 లక్షల ఉద్యోగా కల్పన దిశగా అడుగులు వేస్తున్నాం. ఇప్పటికే 6.28 లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించి వారి భవిష్యత్‌కు భరోసా కల్పించాం. మహిళా సాధికారతకు కృషిచేస్తున్నాం. 'డ్వాక్రా' సంఘాలతో బలోపేతం, స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లతో రాజకీయంగా, ఆర్థికంగా నిర్ణయాత్మక శక్తులుగా మార్చారు. మహిళల ఆర్థిక స్వావలంబన పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేం దుకు కూటమి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. 44 వసంతా ల ఈ జైత్రయాత్రలో సామాన్య కార్యకర్తల త్యాగాల పునాదుల పైనే ఈనాడు మనం సాధించిన విజయం నిలిచి ఉంది. గత ఐదేళ్ల అరాచక పాలనలో అధికార మదంతో కొందరు మన కార్యకర్తలను శారీరకంగా హింసించినా, ఆస్తులను ధ్వంసం చేసినా, అక్రమ కేసులతో జైలుపాలు చేసినా.. స్వార్థ ప్రయోజ నాల కోసం జెండా మార్చకుండా, నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడిన ప్రతిఒక్క పోరాట యోధుడికి ఈ వేదికగా శిరస్సు వంచి పాదాభివందనం చేశారు. పుంగనూరులో నామినేషన్ పత్రాలను లాక్కోవాలని చూసినప్పుడు ప్రాణాలకు తెగించి తొడగొట్టి మీసాలు మెలేసిన అంజిరెడ్డి తాత ధైర్యం, మెడపై కత్తి పెట్టినా 'జై తెలుగుదేశం' అంటూ ప్రాణాలర్పించిన తోట చంద్రయ్య లాంటి వీరుల రక్తం ఈ పార్టీ మూలాల్లో ప్రవహి స్తోంది. తెలుగుదేశం పార్టీకి శ్రమించే కార్యకర్తలే శాశ్వత నిధి అని అధినేత స్పష్టం చేశారు. సామాజిక న్యాయం సాధనలో భాగంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభ్యున్న తికి ప్రభు త్వం ప్రత్యేక కట్టుబాటుతో పనిచేస్తుందని తెలియజేస్తున్నాం. ఇప్పటికే సూపర్‌సిక్స్ హామీలను అమలు చేసి సూపర్ హిట్ చేశాం. అన్ని వర్గాల సంక్షేమం కోసం పెన్షన్ పథకానికి రెండేళ్ల లో రూ.63 వేల కోట్లు ఖర్చు చేశాం. విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల్లో వారికి మరింత అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

## స్వర్ణాంధ్ర సాకారానికి గొడ్డలి పార్టీ అడ్డు

గొడ్డలి పార్టీ పాలనలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభం, పెట్టుబడుల తగ్గుదల, పరిశ్రమల వలస, సాగునీటి ప్రాజెక్టుల నిర్లక్ష్యం, యువతలో నిరుద్యోగం వంటి అనేక సవాళ్లను ఎదుర్కొన్నాం. రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి మార్గంలో నడిపించాల్సిన చారిత్రాత్మక బాధ్యతను ప్రజలు కూటమి ప్రభుత్వంపై పెట్టారు. ప్రజల ఆశయాలను కేంద్ర బిందువుగా తీసుకుని అభివృద్ధి - సంక్షే మమే సమాన ప్రాధాన్యంతో అమలు చేయడమే లక్ష్యంగా భావించి రెండేళ్ల పాలనలో ప్రగతి పథంలో దూసుకు పోతున్నాం. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే టీడీపీ లక్ష్యం. స్వర్ణాంధ్ర నిర్మాణం కోసం ప్రతి కార్యకర్త, ప్రతి ప్రజాప్రతినిధి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన, ప్రజా భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రకటించారు. ఏ ప్రభుత్వం అయినా ఎక్కువ కాలం పాలన సాగిస్తేనే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుంది. ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రం 25 ఏళ్లు వెనక్కి వెళ్లింది. మళ్లీ ఇప్పుడిప్పుడే ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నారు. మంచి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధిని కళ్లారా చూస్తున్నారు. గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ 2029లో తిరిగి అధికారంలోకి వచ్చే విధంగా ప్రజారంజక పాలన సాగి స్తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడతామని మహానాడు వేదికగా తీర్మానించారు.






చైతన్యరథం

# యువతను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దుతాం

- రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి
- పారిశ్రామికాభివృద్ధి కోసం 22 క్లస్టర్లను గుర్తించాం
- వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- సోషల్ మీడియాలో ఫేక్ కంటెంట్‌పై అప్రమత్తం
- జెన్-జీతో ఆత్మీయ భేటీలో మంత్రి నారా లోకేష్
- యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపు





మంగళగిరి(చైతన్యరథం): యువత అంకితభావం, సమష్టి కృషి, త్యాగం అలవర్చుకోవాలని టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మహానాడు సందర్భంగా జెన్-జీతో నారా లోకేష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. యువత అభిప్రాయాలు తెలుసుకున్నారు. జెన్ జీ ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. రాష్ట్రానికి ఏఐ, క్వాంటం టెక్నాలజీలు వస్తున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా కరిక్యులమ్‌లో మార్పులు చేయాల్సిన అవ సరం ఉంది. ఉన్నత విద్యలో ఇప్పటికే పెద్దఎత్తున సంస్కరణలు తీసుకువచ్చాం. పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం కోసం ప్రజా ప్రభుత్వం క్లస్టర్ బేస్డ్ విధానంతో ముందుకువెళుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 22 పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించాం. డేటా, ఐటీ, క్వాంటం, రాయలసీమలో ఆటోమోటివ్, కర్నూలులో రెన్యూ వబుల్ ఎనర్జీ వంటి క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నాం.

ఒకేచోట ప్రధాన పరిశ్రమలతో పాటు అవసరమైన అనుబంధ పరిశ్రమలు, విడి భాగాల తయారీ యూనిట్లను నెలకొల్పడం ద్వారా ఎకోసిస్టమ్ నిర్మిస్తున్నాం. పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల కోసం స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టిసారించాం. రాష్ట్రానికి ఇప్పటి వరకు రూ.23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, రిలయన్స్ వంటి సంస్థలు పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నాయి. వచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి. యువతను నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా తీర్చిదిద్దుతాం. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం అని స్పష్టం చేశారు.

### సోషల్ మీడియా సమాచారంపై క్రాస్ చెక్ చేసుకోవాలి

సోషల్ మీడియాలో ఫేక్ కంటెంట్‌ను ఎక్కువగా వ్యాప్తి చేస్తున్నారు. డీఎస్సీపై ప్రతిపక్ష నేత నిరాధార ఆరోపణలు చేసి బెంగళూరుకు పారిపోయారు. ముఖంపై బురదజల్లి మీరే తుడుచు కోవాలన్నట్లుగా ప్రవర్తించారు. దీనివల్ల లక్షలాది మంది యువత ఆందోళనకు గురవుతారు. వారి భవిష్యత్ ప్రమాదంలో పడుతుం ది. మేం పారదర్శకంగా 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేశాం. సోషల్ మీడియా సమాచారంపై యువత క్రాస్ వెరిఫికేషన్ చేసుకోవాలి. యువత తమకు నచ్చిన రంగంలో విజయం సాధిం చాలంటే కలిసికట్టుగా పనిచేయాలి. నేను టీమ్ వర్క్‌ను విశ్వసిస్తా. కొన్ని త్యాగాలు కూడా చేయాలి. నేను బాబు గారితో పోటీపడా లంటే ఎక్కువ కష్టపడాలి. ఈ రోజు నేను సక్సెస్ అయ్యానంటే కోటిమంది కార్యకర్తలు కారణం. అనుకున్నది సాధించేవరకు విడిచిపెట్టకూడదు. నా ఫ్యాషన్ ప్రజలకు సేవ చేయడం, ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నెం.1 చేయడం. ఫ్యాషన్ అనేది చాలా అవసరం. తర్వాత టీమ్ వర్క్, త్యాగం. కుటుంబసభ్యులతో నేను ఎక్కువ సమయం గడపలేకపోతున్నాను. నా లక్ష్యం ఒక్కటే బాబు గారితో, మోదీ గారితో పోటీపడాలి. విజయానికి దగ్గరి దారులు లేవు. కష్టపడటం ఒక్కటే మార్గం. ఇతర నగరాల గురించి ఎంత కాలం మాట్లాడుకుంటాం. అమరావతి, విశాఖ, రాయలసీమ గురించి కూడా మాట్లాడుకోవాలని పేర్కొన్నారు.

### యువతకు తెలుగుదేశం అవకాశాలు


యువత రాజకీయాల్లోకి రావాలి. తెలుగుదేశం పార్టీ యువత కు అనేక అవకాశాలు కల్పిస్తోంది. గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో సభ్యుడు కావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. యువత పోరాటం అలవర్చుకోవాలి. పాదయాత్రలో నేను ప్రతిరోజూ పోరాడాను. నా స్టూల్ లాక్కున్నారు. మైక్ లాక్కున్నారు. ప్రతిరోజూ పోరాటమే. జీవితం ఎప్పుడూ స్ట్రెయిట్ లైన్‌లా ఉండదు. 2019 ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసి ఓడిపోయాను. 2024 ఎన్నికల్లో 91 వేల మెజార్టీతో విజయం సాధించాను. ఆ రోజు భయపడి ఉంటే ఇది సాధ్యమయ్యేది కాదు. కొంతమంది విద్యార్థు లు పరీక్షల్లో ఫెయిల్ అయితే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇది సరికాదు. ఒక్క పరీక్ష మీ జీవితాన్ని నిర్ణయించలేదనే విష యాన్ని గ్రహించాలి. విద్యార్థులకు అన్ని విధాలా అండగా నిలుస్తామని తెలిపారు.

### మహిళలకు మద్దతుగా నిలవాలి

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అంతా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. మహిళా సాధికారత ప్రతి ఇంటి నుంచి మొదలవ్వాలి. మా ఇంట్లో మా అమ్మ, బ్రాహ్మణి ఈ విషయంలో స్ఫూర్తిగా నిలిచారు. యువతకు ఉద్యోగాల కల్పనే ఏకైక అజెండాగా పనిచేస్తున్నామని, రాష్ట్రానికి రాయల్ ఎన్ ఫీల్డ్ ఎంత ముఖ్యమో.. పచ్చళ్లు పెట్టే కంపెనీ కూడా అంతే ముఖ్యమని, ఎంఎస్‌ఎంఈల వల్ల ఎక్కువ ఉద్యోగాలు వస్తాయన్నారు.

ఈ కార్యక్రమంలో కేఎల్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ నాలుగో ఏడాది చదువుతున్న గుంటూరుకు చెందిన వేమూరి సాత్విక్, విజయవాడ ఎస్‌ఆర్‌ఆర్ కాలేజీలో డిగ్రీ పూర్తిచేసిన చరణ్ యాదవ్, కేఎల్‌యూలో ఇంజనీరింగ్ పూర్తిచేసిన విజయవాడకు చెందిన సత్యసాయి పవన్‌కుమార్, అమరావతి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ బయోలజీలో మూడో ఏడాది విద్యనభ్యసిస్తున్న ఖ్యాతి వర్ధిని పాల్గొన్నారు.

# మహిళా నాయకత్వాన్ని తయారుచేస్తాం



- సిద్ధాంతపరంగానే సంస్కరణలు
- నా తెలుగుదేశం.. నా బాధ్యత శాసనం
- స్థానిక ఎన్నికలకు సిద్ధంగానే ఉన్నాం
- జగన్‌రెడ్డిలా ఏకగ్రీవాలు చేసుకోం
- ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం
- డీఎస్సీలో అక్రమాలు జరిగితే నిరూపించాలి
- రాజారెడ్డి రక్తచరిత్రనే ఆయనే బయటపెట్టారు
- మహానాడులో ఇష్టాగోష్ఠిగా నారా లోకేష్

అమరావతి(చైతన్యరథం): మహానాడు మరో సంచలన రికార్డు నమోదు చేసుకుందని టీడీపీ కార్య నిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ అటెండెన్స్‌లో వారంతా నమోదు చేయించుకున్నారని వివరించారు. గురువారం మహానాడులో మంత్రి లోకేష్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రంలోని నియోజక వర్గాల్లో ఇప్పటినుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామన్నారు. పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలు తీసుకురావాల్సి ఉందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచి పార్టీలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. పదవీకాల పరిమితిని తీసుకు వచ్చింది తామేనని గుర్తు చేశారు. ఎన్నికల గురించి కాదు.. సిద్ధాంతపరంగా తాము సంస్కరణలు తీసుకువస్తున్నామని చెప్పారు. గత మహానాడులో తాను ఆరు శాసనాలు గురించి చెప్పానని గుర్తు చేశారు. ఇప్పుడు 'నా తెలుగుదేశం.. నా బాధ్యత' అని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎవరైనా తన ప్రసంగం ముందు నా తెలుగుదేశం.. నా బాధ్యత అని చెప్పాల్సిందేనని స్పష్టం చేశారు. జెన్‌జీ ఏమి ఆశిస్తుందో ఆలోచించి అందుకు అనుగుణంగా తాము ముందుకు వెళ్లాల్సి ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. జగన్‌లా ఏకపక్షంగా ఏకగ్రీవాలు చేసుకోమని చెప్పారు. తాము ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎన్నికలలో నామినేషన్ల పేపర్లు లాక్కుని ఎలా వ్యవహరించారనేది అందరం చూశాం. అందుకనే ఆయన ఏకగ్రీవాలు చేస్తే ఊరుకోమని చెబుతున్నారు. నాడు వారు చేశారు కాబట్టే నేడు చేస్తామని భయపడుతున్నట్లుందని జగన్‌రెడ్డి వైఖరిని ఎండగట్టారు.

### ఆరునెలల తర్వాత వెలిగిందా?

డీఎస్సీ పరీక్షలు, నియామకాలు పూర్తయిన ఆరు నెలలు తర్వాత అందులో అక్రమాలు జరిగాయని దుష్ప్రచారం చేస్తున్నారు. ఆయనకు ఇప్పుడు ట్యూబ్ లైట్ వెలిగినట్లుందని వ్యంగ్యంగా అన్నారు. అప్పట్లోనే కోర్టులో డీఎస్సీపై జగన్ ఎన్నో కేసులు వేయించారని గుర్తు చేశారు. అన్ని పిటిషన్లను కోర్టు కొట్టివేసింది.. ప్రభుత్వాన్ని ఎక్కడా తప్పు పట్టలేదని వివరించారు. ఈ అంశంపై దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ కూడా విసిరానని గుర్తు చేశారు. దీనిపై జగన్ స్పందిస్తే బాగుంటుందని వ్యాఖ్యానించారు. ఒక్క టీచర్ కానీ.. అధికారి కూడా డీఎస్సీపై ఫిర్యాదు చేయలేదు. అక్రమాలు జరిగి ఉంటే దమ్ముంటే నిరూపించాలని లెవన్ టీమ్ కెప్టెన్‌కు సూటిగా సవాల్ విసిరారు. జగన్.. ఆయన కుటుంబ చరిత్రను ఆయనే తవ్వి తీయించారు. రాజారెడ్డి చేసిన అరాచకాలు, బైరైటీస్ గనుల కోసం వాళ్లు ఎంతమందిని హత్య చేశారనేది జనానికి తెలియచేసిన ఘనత జగన్‌దేనని వ్యాఖ్యానించారు. తాను జగన్ కాదని.. ఆయన లాగా తన వద్ద గొడ్డలి లేదంటూ వ్యాఖ్యానించారు.




మహానాడు


ధన్యవాదాలు












2026


2026




2026


మహానాడు




## ఆంధ్రుల ఆరాధ్యదైవం

# ఎన్టీఆర్‌కు ఘన నివాళి

### *ఎన్టీఆర్ ఆశయాలే టీడీపీకి మార్గదర్శకం: మంత్రి అచ్చెన్న*

అమరావతి (చైతన్య రథం); తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, మహానటుడు నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... ఎన్టీఆర్ కేవలం ఒక నాయకుడు కాదు, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ఆంధ్రుల ఆరాధ్యదైవం, తెలుగు వాడి తెగువకు, స్వాభిమానానికి చిరునామా అని కొనియాడారు. ఢిల్లీ పెద్దల ముందు తెలుగు ప్రజల దమ్ము ఏంటో దేశానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. తెలుగు ప్రజల ఆరాధ్యుడు, విశ్వ విఖ్యాతుడు ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన కారణజన్ముడు అని అన్నారు. సినీ వినీలాకాశంలో రాముడిగా, కృష్ణుడిగా చెరగని ముద్ర వేసిన ఎన్టీఆర్... రాజకీయ రంగంలో ధృవతారగా వెలిగారని తెలిపారు. ప్రజల జీవితాల్లో పెను మార్పులు తెచ్చిన ఆధునిక సంఘ సంస్కర్తగా ఆయన నిలిచిపోయారని చెప్పారు. రాజకీయాల్లో ప్రజలే దేవుళ్లు, సమాజ సేవే ధ్యేయం అని నిరూపించిన మహోన్నత వ్యక్తిత్వం ఎన్టీఆర్ సొంతమని అన్నారు. పేదలకు రెండు రూపాయల కిలో బియ్యం, మహిళలకు ఆస్తి హక్కు, గ్రామీణ అభివృద్ధి, సంక్షేమ పాలన వంటి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలతో ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రను మార్చిన నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. తెలుగు ప్రజల గౌరవాన్ని కాపాడేందుకు స్వీయ గౌరవ నినాదంతో పార్టీని స్థాపించి, కేవలం తొమ్మిది నెలల్లో అధికారంలోకి రావడం ప్రపంచ రాజకీయ చరిత్రలోనే అరుదైన ఘట్టమని అన్నారు. తెలుగు జాతి గర్వంగా నిలిచేలా చేసిన మహానుభావుడు ఎన్టీఆర్



అని కొనియాడారు. అన్నా అంటే నేనున్నానంటూ ప్రజలను ఆదుకున్న మహానేత ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. తెలుగు ప్రజల కీర్తిగా, తరతరాలకు నిత్యనూతన స్ఫూర్తిగా ఎన్టీఆర్ నిలిచిపోతారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నేటి తరాలు ఎన్టీఆర్ ఆశయాలను తెలుసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన, తెలుగు జాతి గౌరవం కోసం ఆయన చూపిన మార్గంలోనే తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.

# సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్

### రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత

తాడేపల్లి/అమరావతి (చైతన్య రథం): నటనలోనే కాదు పాలనలోనూ తనదైన ముద్ర అన్న ఎన్టీఆర్ వేశారని, తెలుగు జాతి ఉన్నంత వరకూ ఆయన ప్రజల్లో గుండెల్లో ఉంటారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలను నాంది పలికిన మహనీయుడు ఎన్టీఆర్ అని, బడుగు, బలహీన వర్గాలకు, మహిళలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించారని కొనియాడారు. నటసార్వభౌముడు, అన్న ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా గురువారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం ఆయన చిత్రపటానికి మంత్రి సవిత పూలమాలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సినీ రంగంలో రారాజుగా వెలిగిన అన్న ఎన్టీఆర్... రాజకీయాల్లోనూ విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలను నాంది పలికిన మహనీయుడు అని కొనియాడారు. మహిళలకు, బడుగు, బలహీన వర్గాలకు చట్ట సభల్లో అవకాశమిచ్చి, రాజ్యాధికారంలో భాగస్వాములు చేశారన్నారు. మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించడమే కాకుండా మహిళా విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పారన్నారు. భూ దోపిడికి అడ్డుకట్ట వేస్తూ, పటేల్ - పట్వారీ వ్యవస్థను రద్దు చేశారన్నారు. కూడు,



గూడు, నీడ నినాదంతో పేదల ఆత్మగౌరవం పెంచారన్నారు. ఎన్టీఆర్ చూపిన బాటలో సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ పయనిస్తూ, టీడీపీ మరింత బలోపేతం చేశారన్నారు. మహిళలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# “స్వర్ణాంధ్ర విజన్ సాధిస్తాం”

### *2029 గెలుపుపై అఖండ నమ్మకం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కూన*

మంగళగిరి (చైతన్య రథం): టీడీపీ మహానాడులో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నివాళి అర్పిస్తూ ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడారు. 44 ఏళ్ల టీడీపీ చరిత్ర సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, సాంకేతిక ప్రగతికి మారు పేరుగా నిలిచిందని ఆయన గర్వంగా పేర్కొన్నారు. అన్న ఎన్టీఆర్ భౌతికంగా దూరమైనా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడని కూన అన్నారు. బడుగు బలహీన వర్గాలు, మహిళలు, యువత, విద్యావంతులకు సముచిత న్యాయం అందించిన శక్తి అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ స్ఫూర్తిని, చంద్రబాబు నాయుడు స్థితప్రజ్ఞతను, లోకేష్ పోరాట పటిమతో ముందుకు సాగి స్వర్ణాంధ్ర విజన్ సాధిస్తామని కూన ప్రకటించారు. కూటమి 2029 అఖండ గెలుపు కోసం త్యాగాలు చేస్తామని ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు విజన్‌తో నేడు తెలుగు వారి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేస్తున్నారని, తెలుగు వారి బ్రాండ్‌ను ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని కూన అభివర్ణించారు. అమరావతి అంటే కేవలం భవనాలు కాదు, అది తెలుగు వారి ఆత్మగౌరవం, తెలుగు జాతి కల అని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు ఉన్నచోట అభివృద్ధి, అభివృద్ధి ఉన్న చోట పరిశ్రమలు, పరిశ్రమలు ఉన్న చోట ఉద్యోగాలు వస్తాయని కూన చెప్పారు. దక్షిణాసియాలోనే తొలిసారిగా అమరావతిలో క్వాంటమ్ టెక్నాలజీకి శ్రీకారం



చుట్టిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని గర్వంగా ప్రస్తావించారు. 23 నెలల కాలంలోనే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 21 లక్షల ఉద్యోగాలు తీసుకొచ్చిన చరిత్ర చంద్రబాబు నాయుడిది అని ప్రశంసించారు.

## తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్: మంత్రి ఆనం



మంగళగిరి (చైతన్య రథం): తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా మహానేత ఎన్టీఆర్ నిలిచారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కొనియాడారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావుకి నివాళి అర్పించిన మంత్రి.. సినీ రంగంలో అనేక పాత్రలకు జీవం పోసి... రాజకీయాల్లో పేద ప్రజలకు ఆశాకిరణంగా మారిన మహానుభావుడు ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. సంక్షేమ పాలనకు బాటలు వేసి... సామాన్యుడికి రాజకీయాల్లో గుర్తింపు తీసుకొచ్చిన దూరదృష్టి నాయకుడని కొనియాడారు. రూ.2 కిలో బియ్యం, మహిళలకు ఆస్తి హక్కులువంటి సంస్కరణలతో ప్రజల జీవితాల్లో చారిత్రాత్మక మార్పులు తీసుకొచ్చారని, రాజకీయాలకు విలువలు, ప్రజాసేవకు కొత్త నిర్వచనం ఇచ్చిన మహానాయకుడు ఎన్టీఆర్ అంటూ నివాళి అర్పించారు. ప్రతి తెలుగువాడు గర్వంగా స్మరించుకునే మహోన్నత వ్యక్తిత్వం ఎన్టీఆర్ సొంతమని అంటూ.. ఎన్టీఆర్ ఆశయాలు, సంక్షేమ సిద్ధాంతాల సాధనే ఆయనకు నిజమైన నివాళిగా మంత్రి ఆనం పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలే శాశ్వత మార్గదర్శకం

### -ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ



మంగళగిరి (చైతన్య రథం): టీడీపీ మహానాడు 2026లో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తూ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మాట్లాడారు. ఎన్టీఆర్ తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత అని ఆయన కొనియాడారు. 1923 మే 28న నిమ్మకూరులో జన్మించిన ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు వరమని బండారు అన్నారు. సినీ రంగంలో రాముడు, కృష్ణుడిగా కోట్లాది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్ 300కు పైగా చిత్రాల్లో నటించి మహానటుడిగా చరిత్ర సృష్టించారని స్మరించారు. ప్రజాసేవ కోసం సినీ రంగాన్ని విడిచిపెట్టి తెలుగుదేశం పార్టీని స్థాపించిన మహానుభావుడు ఎన్టీఆర్ అని బండారు అన్నారు. కాంగ్రెస్ అహంకార రాజకీయాలకు ఎదురొడ్డి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన నాయకుడు ఆయన అని పేర్కొన్నారు. 202 సీట్లతో విజయం సాధించి ప్రాంతీయ పార్టీలకు కొత్త దారి చూపిన నాయకుడిగా ఎన్టీఆర్ చరిత్రలో నిలిచారని గుర్తుచేశారు.

రైతుల కోసం భూమి శిస్తు రద్దు చేసి సంక్షేమ పాలనకు నాంది పలికిన ఘనత ఎన్టీఆర్ సొంతమని బండారు అన్నారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ఎన్టీఆర్ లక్ష్యమని, మహిళా సాధికారత కోసం పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్థాపించి మహిళలకు ఆస్తి హక్కులు కల్పించిన ఘనత కూడా ఎన్టీఆర్‌దేనని వివరించారు.

ఎన్టీఆర్ ఆశయాలను చంద్రబాబు ముందుకు తీసుకెళ్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, లోకేష్ యువత కోసం యువగళం పాదయాత్ర చేసి ప్రజల్లో కొత్త నమ్మకం తీసుకొచ్చారని బండారు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నా ప్రజల మధ్యే నిలిచి సేవ చేస్తోందని, యువత అంతా ఎన్టీఆర్ ఆశయాలు, టీడీపీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాలని మహానాడు సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# 18వేల కోట్లు అప్పు మిగిల్చాడు

- గొడ్డలి పార్టీ ఐదేళ్లలో చేయలేని పనులు 22 నెలల్లో చేశాం
- జూన్‌లో సిఆర్ పాటిల్ తుంగభద్ర గేట్ల ప్రారంభిస్తారు
- పోలవరం నిర్వాసితులకు 2250 కోట్లు పంపిణీ చేశాం
- వెలిగొండ కోసం 2500 కోట్లు ఖర్చు చేశాం
- 23 నెలల్లో ఇరిగేషన్ శాఖలో 23వేల కోట్లు ఖర్చు చేశాం
- మూడేళ్లలో 36 ప్రాజెక్టులు పూర్తి చేసేలా షెడ్యూల్ రిలీజ్
- నదుల అనుసంధానమే చంద్రబాబు లక్ష్యం
- కూలగొట్టడం, విధ్వంశం చేయడం గొడ్డలి పార్టీ నైజం
- మహానాడులో 'ఇరిగేషన్‌పై తీర్మానం'పై మంత్రి నిమ్మల



మంగళగిరి (చైతన్య రథం): జలం ఉంటేనే జనం. జలం ఉంటేనే ప్రగతి. జలం ఉంటేనే ఉనికి –అనే విషయం మనకు చరిత్ర చెబుతున్న సత్యమని మంత్రి నిమ్మల రామానాయుడు గుర్తు చేశారు. గురువారం మంగళగిరిలో రెండో రోజు మహానాడులో ఇరిగేషన్‌పై జరిగిన తీర్మానంలో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, ఏ దేశ చరిత్రలో చూసినా, ఎక్కడ జలం ఉంటే అక్కడ నాగరికతలు అభివృద్ధి చెంది, పల్లెలనుంచి పట్టణాలు, మహానగరాలుగా అభివృద్ధి చెందిన పరిస్థితి అని అన్నారు. ఈ సత్యాన్ని గ్రహించే, అనాడు అన్న ఎన్టీఆర్ దగ్గరనుంచి, నేటి చంద్రబాబు నాయుడు వరకు సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.

రాష్ట్ర ఇరిగేషన్ శాఖ గురించి మాట్లాడాల్సి వస్తే, తెలుగుదేశం పార్టీకి ముందు, తెలుగుదేశం పార్టీ తరువాత అనే విధంగా ఉంది అని, 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటికి రాష్ట్ర ఇరిగేషన్ శాఖలో గత ఐదేళ్లు కాలంలో నిర్వీర్యం చేసి, రూ.18 వేల కోట్లు అప్పులను వారసత్వంగా ఇచ్చిన పరిస్థితి అని దుయ్యబుట్టారు. ఇటువంటి ఆర్దిక విపత్కర పరిస్దితులను ఎదుర్కొంటూ, ఏ ప్రాజెక్టు ఎప్పుడు మొదలుపెట్టాలి, ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేయాలనే లక్ష్యాన్ని చంద్రబాబు నాయుడు నిర్దేశించారని మంత్రి నిమ్మల తెలిపారు.

గత ప్రభుత్వ పాలనలో రాయలసీమకు జీవనాడి అయిన హంద్రినీవా ప్రాజెక్టు పురోగతి ఒక్క అడుగుకు కూడా ముందుకు కదలకపోతే, 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, 5ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం చేయలేని పనులను, ఇచ్చిన మాట ప్రకారం తొలి ఏడాదిలోనే రికార్డు స్దాయిలో పనులు పూర్తి చేసి 727 కి.మీ దూరంలోని కుప్పానికి కృష్ణా జలాలను తీసుకువెళ్లిన ఘనత సిఎం చంద్రబాబు నాయకుడుకే దక్కుతందని కొనియాడారు. రాయలసీమకు అత్యంత కీలకమైన తుంగభద్ర ప్రాజెక్టు గేట్లు ప్రమాదభరితంగా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తే, 5ఏళ్ళలో గొడ్డలిపార్టీ కనీసం పట్టించుకున్న పాపానపోలేదు అని, 2024లో తుంగభద్ర ప్రాజెక్టులో 19వ గేటు కొట్టుకుపోయిన పరిస్థితుల్లో కర్ణాటక ప్రభుత్వం కూడా చేతులేత్తేసిందని, చంద్రబాబు నాయుడు అప్పటికప్పుడు కన్నాం నాయుడు గారికి ఫోన్ చేసి.. వరద కొనసాగుతుండగానే స్టాప్ లాగ్ గేటు ఏర్పాటు చేసి, 80 టీసీఎంల నీటిని సముద్రం పాలు కాకుండా కాపాడారు అని తెలిపారు. అంతేకాకుండా మొత్తం 33 గేట్లను మార్చి కొత్త గేట్లును అమర్చాం అని, జూన్ నెలలో కేంద్రమంత్రి సిఆర్ పాటిల్, కర్ణాటక ముఖ్యమంత్రి, ఎపి ముఖ్యమంత్రులు తుంగభద్ర డ్యాంకు ఏర్పాటు చేసిన కొత్తగేట్లను ప్రారంభించనున్నారు అని అన్నారు.

శ్రీశైలంలో నీళ్ళుంటేనే రాయలసీమకు నీళు ళ్ళంటాయి, అటువంటి శ్రీశైలం ప్లంజ్ పూల్ ప్రమాదభరితంగా ఉంటే గొడ్డలి పార్టీ పాలనలో శ్రీశైలం వైపు కన్నెత్తి కూడా చూడలేదు. కానీ కూటమి ప్రభుత్వం 203 కోట్లు కేటాయించి, శ్రీశైలం డ్యాంకు మరమ్మత్తులు చేస్తున్నామని స్పష్టం చేశారు. హంద్రీనీవా, జిఎన్‌ఎస్ఎస్, గోరకల్లు, శ్రీశైలం, తుంగభద్ర, వంటి ప్రాజెక్టుల పనులు చేస్తూ, రాయలసీమకు నీళ్ళు తీసుకెళ్తుంటే రాయలసీమ బిడ్డ అని చెప్పుకునే వ్యక్తి, అదే రాయలసీమకు ఎందుకు వెన్నుపోటు పొడిచాడో గొడ్డలి పార్టీ నాయకుడు సమాధానం చెప్పాలి అని సూటిగా ప్రశ్నించారు.

నాడు 2014-19లో టిడిపి పాలనలో పోలవరం ప్రాజెక్టు పనులను 72 శాతం పనులు పూర్తి చేస్తే, దురదృష్టవశాత్తూ 2019లో ప్రభుత్వం మారి , పోలవరం విధ్వంశమైంది, డయాఫ్రం వాల్ ధ్వంశమైంది, పోలవరం ప్రశ్నార్ధకమైన పరిస్దితుల్లో 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు నాయుడు చెప్పడమే కాదు, పోలవరం ప్రాజక్టుకు తమ విలువైన భూములు, ఆస్దులు త్యాగం చేసినటువంటి నిర్వాసితులకు 22 నెలల్లో 2,250 కోట్లు పంపిణీ చేశారు. నాడు 2014-19 ప్రభుత్వంలో కూడా 700 కోట్లు అందించిన ఘనత చంద్రబాబు కే దక్కుతుందని, నాడు నేడు, నిర్వాసితులకు అండగా నిలబడింది చంద్రబాబే అని, వైసిపి పాలనలో మాకు ఒక్క చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదని నిర్వాసితులే చెబుతున్నారని అన్నారు.

పూర్తవ్వని వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేశామని, జాతికి అంకితం చేసి, వెనువబడిన ప్రకాశం జిల్లా రైతాంగాన్ని మోసం, దగా చేస్తే, కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల్లోనే టన్నెల్స్ లో లైనింగ్ పనులు, టిబిఎం మిషన్ తొలగింపు, ఫీడర్ కెనాల్, నల్లమల సాగర్ ఆర్ అండ్ ఆర్ పనులు కోసం 900 కోట్ల పరిహారం ఇలా 2500 కోట్లు ఖర్చు చేస్తే, 2026 చివరికల్లా పూర్తి చేసే లక్ష్యంతో చంద్రబాబు నాయుడు గారు పని చేస్తున్నారని తెలిపారు. గొడ్డలి పార్టీ పాలనలో పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనుల కోసం ఒక్క తట్ట మట్టి తీయకపోతే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2ఏళ్ళలోనే 1500 కోట్లు ఖర్చు పెట్టి, పోలవరం ఎడమ కాలువ ద్వారా ఈ ఏడాదిలోనే అనకాపల్లి వరకు గోదావరి జలాలు తీసుకెళ్ళేలా పనులు పూర్తి చేస్తున్నాం అని స్పష్టం చేశారు. 23నెలల్లోనే ఇరిగేషన్ శాఖలో 23 వేల కోట్లు ఖర్చు పెట్టి, రాబోయే మూడు సంవత్సరాల్లో 36 ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి, తన అనుభవంతో ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేసిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు.

నాడు తెలుగుబిడ్డ కే.ఎల్ రావు చెప్పినట్లు దేశంలో కరువు కాటకాలు పోవాలంటే గంగా నది నుండి యమునా, యమునా నుండి మహానది, మహానది నుండి గోదావరి, గోదావరి నుండి కృష్ణా, కృష్ణా నుండి కావేరి నదుల అనుసంధానమే శాశ్వత పరిష్కారమని చెప్పారు. కే.ఎల్ రావు స్పూర్తిని అందిపుచ్చుకున్న చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణా, పెన్నా నదులను అనుసంధానం చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు. అందులో భాగంగానే 2014-19 లో ఒక్క సంవత్సరంలోనే 1300 కోట్లతో పట్టిసీమ పూర్తి చేస్తే, 439 టిఎంసిల నీటిని తరలించి 30వేల కోట్ల ఆదాయాన్ని సృష్టించిందని స్పష్టం చేశారు. నేడు గోదావరి జలాలు వృధాగా సముద్రంలోకి పోతుంటే, ఆ గోదావరి వరద జలాలను నల్లమల సాగర్ కు తీసుకెళ్ళి, అక్కడి నుండి బనకచర్లకు తరలించి, రాయలసీమను పచ్చని పైరులా మార్చాలనే లక్ష్యంతో చంద్రబాబు పని చేస్తున్నారని పేర్కొన్నారు.

అదేవిధంగా వంశధార-నాగావళి అనుసంధానానికి నేరడి బ్యారేజీ నిర్మించి ఉత్తరాంధ్ర కల సాకారం చేస్తామని తెలిపారు. ఇలా చంద్రబాబు నాయుడు అహర్శిశలూ శ్రమించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నీరు పారిస్తుంటే, గొడ్డలి పార్టీ నాయకులు రక్తాన్ని పారిస్తామని చెబుతున్నారని విమర్శించారు. మీరు సంపద సృష్టిస్తే మేము వినాశనం చేస్తామని, మీరు కడితే, మేం పడగొడతాం, మీరు కాపాడితే, మేం కడతేరుస్తామని గొడ్డలి పార్టీ నాయకుడు చెబుతుండం ఉన్మాధానికి పరాకాష్ట అని, ఇటువంటి ఆలోచనలో ఉన్న గొడ్డలి పార్టీకి రాష్ట్రంలో శాశ్వత సమాధి కట్టి, ఇరిగేషన్ వ్యవస్ధకు బంగారు భవిష్యత్ కల్పించాలని కోరారు.

## ఎన్టీఆర్ అంటేనే.. విజయం

- తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు
- "జై ఎన్టీఆర్" నినాదంతో మహానాడులో నివాళి
- జాతీయ ఉపాధ్యక్షుడు టీడీ జనార్ధన్



మంగళగిరి (చైతన్య రథం): టీడీపీ మహానాడులో ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యక్షుడు టీడీ జనార్దన్ మహా నాయకుడికి ఘన నివాళి అర్పించారు. "జోహార్ ఎన్టీఆర్ అనే కన్నా జై ఎన్టీఆర్ అనడమే నాకు నచ్చుతుంది" అని ఆయన హృదయపూర్వకంగా పేర్కొన్నారు. అన్న ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహావ్యక్తి అని జనార్దన్ కీర్తించారు. అన్నగారి శతజయంతి వేడుకలు 'న భూతో న భవిష్యతి' అన్న విధంగా 365 రోజులు పాటు జరిపామని, ఆ ఉత్సవాలు చిరస్మరణీయమని ఆయన స్మరించారు. ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు తలుచుకుని ఏ కార్యక్రమం ప్రారంభించినా విజయవంతమవుతుంది అని జనార్దన్ అన్నారు. 44 సంవత్సరాల క్రితం ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే నేటికీ దేశమంతా అమలవుతున్నాయని, ఆ దార్శనికత అనన్యసామాన్యమని అభివర్ణించారు. పేదవాడికి పట్టెడు అన్నం పెట్టలేకపోతే నాకెందుకీ అధికారం అన్న ఎన్టీఆర్ మాటలను ఉటంకిస్తూ, ఆయన పేదల పెన్నిధి అని జనార్దన్ కళ్ళు చెమర్చారు. సినీరంగంలో అద్భుతమైన అవకాశాలను, ఆదాయాన్ని త్యాగం చేసి పేదవాడి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించడం ఆయన మహోన్నత చరిత్రకు నిదర్శనమని పేర్కొన్నారు. యువతను, బీసీలను, మహిళలను, అందరినీ రాజకీయాల్లోకి ఆహ్వానించిన మహా వ్యక్తి ఎన్టీఆర్ అని జనార్దన్ అన్నారు. రాజకీయ పార్టీ స్థాపించిన కేవలం 9 నెలల్లోనే ముఖ్యమంత్రి పదవి చేపట్టడం ఎప్పటికీ చెదరని రికార్డు అని ఆయన గుర్తు చేశారు. ఎన్టీఆర్ బౌద్ధ మతాన్ని ప్రేమించేవారని, "సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు –ప్రజాసేవకే నా జీవితం అంకితం" అని చెప్పడమే కాకుండా అలానే జీవించిన మహా వ్యక్తి ఎన్టీఆర్ అని జనార్దన్ నివాళి అర్పించారు.

### రూ.2కే కిలో బియ్యం నుంచి.. మండల వ్యవస్థ వరకూ..

## ఎన్టీఆర్ సంస్కరణలు అనన్య సామాన్యం

### మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి నివాళి



మంగళగిరి (చైతన్య రథం): టీడీపీ మహానాడులో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ఆ మహానేతకు ఘన నివాళి అర్పించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటులు స్వర్గీయ నందమూరి తారకరామారావుకు నివాళులర్పించే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా, నవ్యాంధ్ర నిర్మాతగా, అమరావతి సృష్టికర్తగా కష్టకాలంలో మనల్ని నడిపిస్తున్న చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. తాత ఆశయాలు, తండ్రి ఆలోచనలతో 'యువగళం' పాదయాత్ర ద్వారా రాష్ట్రమంతా తిరిగి గ్రామ స్థాయిలో కార్యకర్తల నాడి తెలుసుకుని పార్టీని ముందుకు నడిపిస్తున్న లోకేష్‌కు అభినందనలు తెలిపారు. సాధారణ రైతు కుటుంబంలో పుట్టి పట్టుదల, కృషినే ఆయుధాలుగా చేసుకుని సినిమా రంగంలో మకుటం లేని మహారాజుగా వెలుగొందిన ఎన్టీఆర్ ప్రతిభను మంత్రి కొనియాడారు. "భగవద్గీత చదువుతుంటే కృష్ణుడంటే ఎన్టీఆరే గుర్తొస్తారు" అని మన పూర్వ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ ఎన్టీఆర్ నటనను అప్పట్లోనే కొనియాడారని డోలా గుర్తు చేశారు. సినిమా రంగంలో తెలుగు ప్రజలు చూపించిన ఆదరణకు వారి రుణం తీర్చుకోవాలనే ఆశయంతోనే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని మంత్రి వివరించారు. 43 ఏళ్ల క్రితమే పేదల ఆహార భద్రత గురించి ఆలోచించి రూ.2కే కిలో బియ్యం పథకాన్ని తెచ్చిన దార్శనికుడు ఎన్టీఆర్ అని ప్రశంసించారు. జనతా వస్త్రాల పంపిణీతో పాటు భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా పేదల కోసం 'పక్కా ఇళ్ల పథకాన్ని' మన రాష్ట్రంలో ప్రవేశపెట్టారని డోలా పేర్కొన్నారు. రాయలసీమ కరవు వచ్చినా, దివిసీమ ఉప్పెన వచ్చినా స్వయంగా జోలెపట్టి విరాళాలు సేకరించి సామాజిక సేవలో ముందున్న ఎన్టీఆర్ ప్రజాహృదయుడని కీర్తించారు. ప్రజలకు అధికారాన్ని మరింత చేరువ చేయడానికి పాత పటేల్, పట్వారీ, మునసబు వ్యవస్థలను రద్దు చేసి మండల వ్యవస్థను తీసుకొచ్చి చదువుకున్నవారికి, యువతకు, సామాన్య ప్రజలకు రాజకీయాల్లో అధికార పీఠం దక్కేలా చేసిన గొప్ప సంస్కరణవాది ఎన్టీఆర్ అని మంత్రి అన్నారు.

ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటితే, చంద్రబాబు తెలుగు ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి ప్రపంచ నలుమూలలా ఎదిగేలా చేశారని మంత్రి అభివర్ణించారు. గత ప్రభుత్వంలో చంద్రబాబును అక్రమంగా నిర్బంధిస్తే ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలంతా ఒక్కటై నిరసన తెలిపి తమ ఆత్మగౌరవాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి 44 ఏళ్లయినా కార్యకర్తల్లో అదే ఉత్సాహం, నాయకుల్లో అదే కొత్తదనం కనిపిస్తోందని డోలా అన్నారు. ఒక ప్రభుత్వం నిరంతరాయంగా అధికారంలో ఉంటేనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతాయని, గత ఐదేళ్ల ప్రతిపక్ష కాలంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ కలలుగన్న విధంగా రాష్ట్రం మళ్లీ అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ శాశ్వతంగా అధికారంలో ఉండాలని, అందుకోసం కార్యకర్తలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.






# సంకల్పం.. కర్తవ్యం.. తెలుగుదేశం

- రాజకీయానికి సరికొత్త నిర్వచనమే ఎన్టీఆర్
- ఆనాటి ఉద్యమస్ఫూర్తి పార్టీలో ఏనాటికీ శాశ్వతం
- ప్రజలే దేవుళ్లన్నారు మన ఎన్టీఆర్
- కార్యకర్తే అధినేత అంటున్నారు చంద్రబాబు
- ఉదాత్తమైన సిద్ధాంతాలు తెలుగుదేశం సొంతం
- రాజకీయ తీర్మానంపై ప్రసంగంలో కేంద్రమంత్రి కింజరాపు



మంగళగిరి (చైతన్య రథం): “ఈసారి మహానాడు రాజకీయ తీర్మానంలో మనం గుర్తించాల్సిన రెండు విషయాలు.. సంకల్పం, కర్తవ్యం. రాష్ట్రానికి సుస్థిరమైన పరిపాలన అందించాల్సిన బాధ్యత మన తెలుగుదేశం పార్టీపై ఉంది” అని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. మహానాడు రెండోరోజు కార్యక్రమాల్లో రాజకీయ తీర్మానంపై మాట్లాడుతూ.. “మన అధినేత పిలుపుతో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జెండాను భుజానవేసుకున్న 15 లక్షల మంది కార్యకర్తలకు అభినందనలు. ముఖ్యమైన రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి అవకాశమిచ్చిన అధినేత చంద్రబాబుకి నా నమస్కారాలు. 1982లో రాజకీయ విప్లవంగా దేశస్థాయిలోనే ప్రకంపనలు సృష్టించిన పార్టీ మన టీడీపీ. ఆ రోజుల్లో తెలుగుజాతి దుర్భర పరిస్థితి చూసి రాజకీయాల్లో పెనుమార్పు తీసుకువచ్చిన సామాన్య రథసారథి అన్న ఎన్టీఆర్. తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ టీడీపీ. పార్టీని పరిపాలించడం అంటే కేవలం పేరు, రంగు, ముద్ర అచ్చు వేయడం కాదు. పార్టీలో ఉన్న కార్యకర్తలని చాటిచెప్పిన ఘనత ఎన్టీఆర్‌దే. రాష్ట్రంలో నలుమూలల్లో ఉన్న ప్రతి తెలుగువారికి రాజకీయంగా అవకాశాలు కల్పించారు ఎన్టీఆర్. మన తెలుగుదేశం పార్టీ ద్వారా యువకులకు, కొత్త వ్యక్తులకు అవకాశాలు కల్పించింది. ఆ రోజుల్లో తెలుగు దేశం పార్టీ పుట్టింది కాంగ్రెస్ పార్టీని గద్దె దించడానికి. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన పార్టీ మనది. బడుగు, బలహీన వర్గాలకు అవకాశాలు ఇచ్చి పదవులను కట్టబెట్టి గౌరవించిన పార్టీ తెలుగు దేశం. కేంద్ర కార్యక్రమాలు, కేంద్ర నిధులు మన తెలుగు ప్రజలకు అందించడానికి తెలుగు దేశం పార్టీ సిద్ధాంత రూపంలో కృషి చేస్తుంది. గత 44 సంవత్సరాలుగా అనేక సంక్షోభాలు ఎదుర్కొని దేశస్థాయిలో ప్రత్యేకమైన గుర్తింపు సాధించిన పార్టీ మన తెలుగుదేశం. ఈసారి రాజకీయ తీర్మానంలో మనం గుర్తించాల్సిన విషయాలు రెండు సంకల్పం, కర్తవ్యం. రాష్ట్రానికి సుస్థిరమైన పరిపాలన అందించాల్సిన బాధ్యత మన తెలుగుదేశం పార్టీకి ఉంది. ఎన్టీఆర్ పార్టీని మొదలుపెట్టినప్పుడు పార్టీకి ఒక సిద్ధాంతం ఉంది. “సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు” అన్నారు ఎన్టీఆర్. ఆయన సిద్ధాంతాన్ని మన అధినేత చంద్రబాబు నిజం చేస్తూనే.. కార్యకర్తే అధినేతనూ చేస్తున్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఎప్పుడూ లేనటువంటి “విజన్” అనే పదాన్ని రాజకీయాలకు పరిజయమైంది. “ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్”నుంచి “స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్” చేస్తూ రెండేళ్లలోనే రూ.24 లక్షల కోట్లు మన రాష్ట్రానికి తీసుకొచ్చి కొత్త చరిత్రకి, వరవడికి శ్రీకారం చుట్టిన వ్యక్తి యువనేత లోకేష్. రాష్ట్రంలో యువత భవిష్యత్తు బాగుపడాలంటే ముందు క్లాస్ రూంలు బాగుపడాలని ఆలోచించి పిల్లల భవిష్యత్తు బాగుపడేలా ముందడుగు వేసిన వ్యక్తి లోకేష్. ఎన్టీఆర్ ఆత్మగౌరవం అయితే, చంద్రబాబు ఆత్మ విశ్వాసం పెంచారు. లోకేష్ మనో ధైర్యాన్నిచ్చారు. ఈరోజు లోకేష్ ఆధ్వర్యంలో తెలుగుజాతి ప్రపంచస్థాయిలోనే గుర్తింపు సాధించే విధంగా కృషి జరుగుతోంది. తెలుగు దేశం పార్టీ సంస్కరణలు గ్రాస్ రూట్‌నుంచి గ్లోబల్ స్థాయి వరకు.. సామాన్య ప్రజలకు సంక్షేమం అందించే విధంగా ఉంటుంది. మన తెలుగుదేశం పార్టీ మూడు తరాలుచూస్తే.. మహిళలకు ఎంతో ప్రాధాన్యతనిచ్చింది. ప్రతిపక్ష పార్టీ మూడు తరాలుగా వేట కొడవళ్లు, కత్తులు, గొడ్డలి వరకు తీసుకొస్తే.. మన పార్టీ మూడు తరాల్లో ఆస్తిలో సమాన హక్కు, డ్వాక్రా సంఘాలు, 33 శాతం రిజర్వేషన్ కల్పించింది. విధ్వంసానికి వికాసానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు క్షేత్రస్థాయిలో ఎంత కష్టపడుతున్నామో, సోషల్ మీడియాలోనూ అంతే కష్టపడాలని కోరుకుంటున్నా” అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## ఎన్టీఆర్‌కు నివాళి: డిప్యూటీ సీఎం పవన్



అమరావతి (చైతన్య రథం): కథానాయకుడిగా ప్రేక్షకుల నీరాజనాలు అందుకుని రాజకీయ జీవితంలోకి వచ్చి ప్రజాపక్షం వహించిన నేత దివంగత ఎన్టీ రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అందించిన సేవలు మరువలేనివని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నివాళి అర్పించారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తూ.. రూ.2కే కిలో బియ్యం పథకం ద్వారా పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో పని చేశారు. ఆ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను నిర్వహిస్తోందని పవన్ కళ్యాణ్ ఎన్టీఆర్‌కు నివాళి అర్పించారు.

## ఆక్వారంగ స్థిరత్వానికి పారదర్శక విధానాలే పరిష్కారం

### ఫీడ్, సీడ్ నాణ్యతపై కఠిన పర్యవేక్షణ: మంత్రి అచ్చెన్న



అమరావతి (చైతన్య రథం): ఆక్వారంగం ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో పరిశీలిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ష్రింప్ ఫీడ్ ధరల పెరుగుదల, ముడి పదార్థాల కొరత, రైతులపై పెరుగుతున్న వ్యయభారం, ఎగుమతుల సవాళ్లువంటి అంశాలపై మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులు, ఫీడ్ తయారీదారులు, ఎగుమతిదారులు, పరిశ్రమ ప్రతినిధుల అభిప్రాయాలను ప్రభుత్వం సమగ్రంగా విన్నదన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న వేసవి పంట సమయంలో ఫీడ్ ధరల పెంపు రైతులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశముందని, అదే సమయంలో ఫీడ్ పరిశ్రమ కూడా ముడి పదార్థాల ధరల పెరుగుదలతో ఒత్తిడిని ఎదుర్కొంటోందన్నారు. రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా, పరిశ్రమ నిలదొక్కుకునేలా సమతుల్య నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఫీడ్, సీడ్ నాణ్యతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, సీసీటీవీ ఆధారిత హ్యాచరీ పర్యవేక్షణ, సీడ్ ట్రేసబిలిటీ, ఎల్‌వోటీ ఆధారిత మానిటరింగ్‌వంటి సాంకేతిక చర్యలను మరింత బలోపేతం చేస్తామన్నారు. జీఎం సోయా దిగుమతులు, ఫిష్ మీల్ లభ్యత, దిగుమతి లైసెన్సులు, ఎగుమతి పోటీతత్వంవంటి అంశాలపై కేంద్రానికి సమగ్ర నివేదిక పంపనున్నట్టు వెల్లడించారు. ఆక్వా రైతుల సంక్షేమం, ఫీడ్ పరిశ్రమ స్థిరత్వం, ఎగుమతుల వృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని, అన్ని భాగస్వామ్యులు పరస్పర సహకారంతో ముందుకు రావాలని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్, మత్స్యశాఖ కమిషనర్ రామ శంకర్‌నాయక్, అధికారులు, ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమరెడ్డి, ఏపీసీ సభ్యులు, ఏపీఎస్‌ఏడీఏ సభ్యులు, రైతు సంఘాలు, ఫీడ్ తయారీదారులు, ఎగుమతిదారుల సంఘాలు, పరిశ్రమ ప్రతినిధులు, ఇతర భాగస్వాములు పాల్గొన్నారు.

# జరిగేదదే.. రాసిపెట్టుకోండి

- రెండు దశాబ్దాలు కూటమి అధికారంలో ఉంటుంది
- విజన్-2047.. సీఎం చంద్రబాబుకే సాధ్యం
- లోకేష్ చేతిలో రెడ్‌బుక్కే కాదు, రాజ్యాంగమూ ఉంది
- హంతకులకు పదవులిచ్చిన పార్టీ వైసీపీది
- పేదలను నేతలను చేస్తున్న పార్టీ తెలుగుదేశం
- రాజకీయ తీర్మానంపై ప్రసంగంలో హోంమంత్రి వంగలపూడి అనిత



మంగళగిరి (చైతన్య రథం): “ఒక మహానుభావుడి రూపకర్త. ఇంకొక విజనరీ నాయకుడి కార్యదక్షత. మరొక యువ నాయకుడి భవిష్యత్ ప్రణాళిక. వీళ్ల ముగ్గురికీ బలమవుతూ.. వెంట నడుస్తూ.. పార్టీ కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడిన కార్యకర్త. ఇవ్వన్నీ కలిపిన తెలుగుజాతి గర్వపడే పార్టీయే తెలుగుదేశం” అని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. మహానాడు రెండోరోజు కార్యక్రమాల్లో భాగంగా రాజకీయ తీర్మానంపై మాట్లాడుతూ.. “తెలుగుదేశం ఏటా జరుపుకునే ‘మహానాడు’ నిజంగా పండుగ, జాతరే. ఈ మహానాడు రాజకీయ సభ కాదు.. బలప్రదర్శన కాదు.. తెలుగు జాతి కోసం పెట్టిన పార్టీకి దిశానిర్దేశం ఇచ్చుకుని, భవిష్యత్ ప్రణాళికలను ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాల్లో చర్చించుకునే విధాన సభ. తెలుగుజాతి ఉన్నంతవరకు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే యుగపురుషుడు ఎన్టీఆర్. యువగళం అధినేత, ఎంతోమంది యువకుల గళంగా నిలబడిన నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ మహానాడు వేదికగా రాజకీయ తీర్మానాన్ని బలపరిచే అవకాశం సామాన్య కార్యకర్తనైన నాకు అవకాశమిచ్చిన చంద్రబాబుకు ధన్యవాదాలు. ఈ మహానాడును మహిళలకు అంకితం చేసిన విజనరీ నాయకుడికి.. తెలుగు మహిళలందరి తరపున ధన్యవాదాలు. నాడు అన్న ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పటి నుంచే మహిళలకు ప్రాధాన్యతనిస్తూ వచ్చారు. నేడు దేశంలో ఎక్కడలేని విధంగా చట్టసభల్లో మహిళలు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీది.

ప్రతిపక్షాలు కూడా తెలుగుదేశం పార్టీ వేసిన బాటలోకివచ్చి వారి సత్తా ఏంటో నిరూపించుకోవాలి. ఈ రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం పని చేసి.. ప్రజలకు సంక్షేమం అందజేసిన పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం మాత్రమే. ఈ 44 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో చంద్రబాబు ఎన్నో అవమానాలు, అటుపోట్లు తట్టుకుని నిలబడ్డారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటినుంచి అంశాలను తీసుకుంటే ఎన్నో సినిమాలు తీయొచ్చు. 2014లో రాష్ట్ర విభజన తరువాత నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి అనుభవం కలిగిన నాయకుడు కావాలని రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు విజయాన్ని అందించాడు. ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికి అన్నిటిని అధిగమించి మన రాష్ట్రానికి అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా నడుస్తున్నాయి. పోలవరం పనులను కూడా పరుగులు పెట్టించారు. ఆరోజు రూ.200 ఉన్న పింఛనును రూ.2 వేలకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుదే. ఆరోజు నుంచి చంద్రబాబు ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు ఓటమికి గురైన తరువాత రాష్ట్రంలో విధ్వంసాక పాలన మొదలైంది. ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన పాలన ఐదేళ్లు అలానే కొనసాగింది.

అమరావతే రాజధానిగా ఉండాలని మహిళలు బయటకి వస్తే బుటు కాళ్లతో తన్నించాడు. యువనేత నారా లోకేష్ “యువగళం” పాదయాత్ర మొదలుపెట్టినప్పుడు అధికార మదంతో ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు. ఆనాడు నారా లోకేష్‌ని యువగళం కోసం పంపించిన నారా భువనమ్మకి నిజంగా చేతులెత్తి దండం పెట్టాలి. ఆయనకు ఆధికారం కొత్తేమీ కాదు.. తాత సీఎం, తండ్రి సీఎం, ఆయనే మంత్రిగా చేశారు. అయినా కూడా రాష్ట్ర యువత కోసం ముందుకు వచ్చారు. రోజుకు ఒక్కసారి రెడ్‌బుక్ గురించి మాట్లాడుతున్న వాళ్లలా.. గొడళ్లు చేతుల్లోపెట్టి బయటకు పంపించే పార్టీ కాదు మాది. నా చేతుల్లో రాజ్యాంగం ఉంది. దానికి అనుగుణంగానే ముందుకు సాగుతానని చెప్పిన నాయకుడు మా తెలుగుదేశం పార్టీ యువనేత. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా… అధికారం పోయిన తరువాత ఒకలా ఉంటుంది గొడ్డలి పార్టీలో. దళితుడిని చంపేసి డోర్ డెలివరీ చేసిన మనిషిని పక్కన పెట్టుకుని తరువాత మండలికి పంపిన నీచపు ఘనత గొడ్డలి పార్టీది. కానీ, మా నాయకుడు పీ-4 విధానంలో బంగారు కుటుంబాలను తయారు చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నాడు. అధికారం ఉన్నా.. లేకున్నా పేదల పక్షాన నిలబడి పోరాటం చేస్తానని చెప్పిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు. రానున్న 15 ఏళ్లు కాదు.. 20 ఏళ్లు ఇదే ప్రభుత్వం కొనసాగితే.. 2047 నాటికి దేశంలోనే కాదు.. ప్రపంచంలోనే మొట్టమొదటి స్థానంలో మన ఆంధ్రప్రదేశ్ నిలబడుతుంది… రాసిపెట్టుకోండి” అని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.




చైతన్యరథం

# వికాసంవైపు ఏపీ గమనం!

- **ఐదేళ్ల వైసీపీలో రాష్ట్రం విధ్వంసమైంది**
- **రెండేళ్ల కూటమి పాలనలో వికాసం కనిపిస్తోంది**
- **విధ్వంసం, విద్వేషం నుంచి వికాసంవైపు తీర్మానంపై సేద్యం మంత్రి అచ్చెన్న**



మంగళగిరి (చైతన్య రథం): "విధ్వంసం అంటే ఏంటో చరిత్రలో జపాన్‌లో బాంబులు పడ్డప్పుడు విన్నాం. అంతకుముందు.. రాజుల పోరాటాల్లో కోటలపై జరిగిన దాడుల్లో విన్నాం. ప్రజాస్వామ్యం పరిఢవిల్లిన కాలంలో.. 2019లో ఒక దుర్మార్గుడు పాలన సాగించిన అనంతరం ఆ పదం విన్నది తిరిగి ఏపీలోనే" అంటూ ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలనపై వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విరుచుకుపడ్డారు. మహానాడు రెండోరోజు కార్యక్రమాల్లో భాగంగా "విధ్వంసం, విద్వేషం నుంచి వికాసం వైపు.." అన్న తీర్మానంపై మంత్రి అచ్చెన్న మాట్లాడారు. "ప్రజలు అప్రమత్తంగా లేకపోతే ప్రమాదం జరుగుతుంది. ఆ ప్రమాదమే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో జరిగింది. తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకొని లక్ష కోట్లు దోచిన వ్యక్తి... 11 ఛార్జ్ షీట్లు, 16 నెలలు జైల్లో ఉన్న దొంగకు అధికారం ఇవ్వడం ప్రజలు చేసిన తప్పు.

అధికారాన్ని కనీసం రాష్ట్రం గురించి, ప్రజల గురించి ఆలోచించకుండా రాష్ట్రాన్ని విధ్వంసం చేయడమే లక్ష్యంగా పని చేశాడు. దానికి సాక్షులుగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా అసెంబ్లీలో చూసి అనుభవించి చెబుతున్నాను. తండ్రి వైఎస్ఆర్ నుంచి నేటి జగన్మోహన్‌రెడ్డి వరకు రాష్ట్ర ప్రజలంటే వాళ్లకి కోపం ద్వేషం ఎందుకో తెలియదు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని రాష్ట్రాన్ని దోచేశారు. వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఎందరో ముఖ్యమంత్రులుగా పనిచేసినా వారున్నారు. కానీ ఒక దుర్మార్గుడు మాత్రమే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడు. 30 ఏళ్లు సీఎంగా ఉండాలని కక్ష గట్టి పని చేశాడు. అందులో బాధితులు టీడీపీ కార్యకర్తలు. మనల్ని వేధించినా, ఆస్తులను దోచుకున్నా, కష్టపెట్టినా కార్యకర్తలను లోకేష్ అక్కున చేర్చుకున్నారు. ఆ ఫలితమే 2024 ఎన్నికల కూటమి విజయం. ప్రజా వేదిక విధ్వంసంతో జగన్‌రెడ్డి ధ్వంస రచన మొదలెట్టి... రాష్ట్రాన్ని విధ్వంసం చేశాడు. చంద్రబాబుతో పోల్చుకునేస్థాయి, వ్యక్తిత్వం జగన్‌కు లేదు. నారా లోకేష్ కాలి గోటికి కూడా జగన్ పనిచేయడు. తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకొని అవినీతి చేసిన సొమ్ముతో అధికారంలోకి వచ్చాడు.

పేదవాడికి అన్నంపెట్టే అన్న క్యాంటీన్లను రద్దు చేశాడు. చంద్రబాబు తెచ్చిన ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని, ప్రతి పరిశ్రమను, సాగునీటి ప్రాజెక్టులను జగన్ విధ్వంసం చేశాడు. విధ్వంసకుడి పాలనలో రాష్ట్రంనుంచి పరిశ్రమలు పెట్టకుండా పారిపోయారు. నేడు సమర్థవంతమైన నాయకుడు, రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబును చూసి లక్షల కోట్ల విలువైన పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయి. 24 మాసాల్లో రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చి 24 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేలా కృషి చేసిన నాయకుడు చంద్రబాబు. విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసంవైపు తీసుకెళ్తున్నాం. పోలవరం, అమరావతి శరవేగంగా పూర్తవుతున్నాయి. అభివృద్ధి వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధికి చంద్రబాబు కృషి చేస్తున్నారు. 2014-19లో రూ.68 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేసి 23 ప్రాజెక్టులను పూర్తి చేశాం. 2019-24లో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను రాయలసీమ బిడ్డ జగన్‌రెడ్డి రద్దు చేశాడు. సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేశాడు. నేడు కూటమి ప్రభుత్వంలో 24 నెలల్లోనే రూ.24 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఖర్చు చేశాం. జగన్ ప్రెస్ మీట్ చూస్తే, నాది కాదు మా కుటుంబ నేపథ్యమే ఫ్యాక్షనిజం విధానంలో పుట్టిందని, మాది గొడ్డలి పార్టీ అని ఒప్పుకున్నాడు. వైఎస్ రాజారెడ్డిని చేరదీసిన మంగంపేట బైరటీస్ యాజమానినే హత్య చేసిన కుటుంబం అతనిది. తాత రాజారెడ్డి వేట కొడవళ్లతో, తండ్రి వైఎస్ఆర్ కత్తులతో, మనవడు జగన్ గొడ్డలితో రాజకీయం చేస్తున్నాడు. ఐదేళ్ల పాలనలో ఒక్క ఉపాధ్యాయ ఉద్యోగం ఇవ్వలేని అసమర్థుడు జగన్. నేడు డీఎస్సీపై మాట్లాడటం సిగ్గుచేటు. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్టు... డీఎస్సీపై జగన్ తీరు అలాగే ఉంది. గొడ్డలి పార్టీని డైవర్ట్ చేసేందుకే నారా లోకేష్‌పై విమర్శలు చేస్తున్నారు. వెన్నుపోటు పదం జగన్‌రెడ్డికే కరెక్ట్‌గా వర్తిస్తుంది. కాంగ్రెస్ పార్టీని ఉపయోగించుకొని సోనియా, రాహుల్‌గాంధీని ఉపయోగించుకొని వైఎస్ఆర్ సీఎం అయ్యాడు. ఆ పదవిని అడ్డు పెట్టుకొని జగన్ లక్ష కోట్లు దోచుకున్నాడు. సీఎం పదవి ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పోడిచినవాడు జగన్. ఐదేళ్ల పాలనలో రూ.13 లక్షల కోట్ల అప్పులు... రూ.2.26 లక్షల బకాయిలు. రెండేళ్ల పాలనలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ చేశాం. సీపీఎస్ రద్దుతో ఉద్యోగులకు వెన్నుపోటు పోడిచిన వ్యక్తి జగన్. చేసిన అభివృద్ధి సంక్షేమం చెప్పుకోలేక పోవడంతో 2019లో మనకు నష్టం జరిగింది. 2029లో జగన్ రెడ్డికి ఆ అవకాశం ఇచ్చేదిలేదు. జగన్‌లా అబద్ధాలు కాకుండా చేసింది చెబుతాం. చంద్రబాబు, లోకేష్‌లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విధ్వంసంనుంచి వికాసంవైపు తీసుకెళ్తున్నారు" అని అచ్చెన్నాయుడు భావోద్వేగంతో ప్రకటించారు.

**జెన్-జి ఆశాకిరణం లోకేష్**

ఇదే తీర్మానంపై ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. విధ్వంసం అంచులనుంచి మళ్లీ పునర్నిర్మాణ దిశగా అడుగులు వేస్తున్నది స్వర్ణాంధ్ర అని ప్రకటించారు. గత ప్రభుత్వంలో ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభమైన విధ్వంసక పాలన... రాష్ట్రంలోని అన్ని రంగాలను నిర్వీర్యం చేసిందన్నారు. "వైసీపీ పాలన రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం మోపింది. అదనంగా రూ.2.29 లక్షల కోట్ల బకాయిలతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టింది. జగన్మోహన్ రెడ్డి పాలన ప్రజా వ్యతిరేకంగా, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా సాగింది. "భయపడుతూ బతికితే ఎక్కువ బతకము... తెగించి బతికితే తక్కువగా బతకం" అన్న ధైర్యంతో దుర్మార్గపు పాలనకు ఎదుర్కొన్నాం. ఇక, మహిళలను కేవలం గౌరవించాలనే మాటలు చెప్పడమే కాదు... ఆ గౌరవాన్ని కార్యరూపంలో చూపిస్తున్న నాయకుడు లోకేష్. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారు లోకేష్. జెన్-జి యువత అవినీతి, హింస, కక్ష రాజకీయాలకు దూరంగా ఉండే నాయకత్వాన్ని కోరుకుంటోంది. ప్రజల కోసం ఆలోచించే క్లీన్ ఇమేజ్ నాయకత్వానికే యువత ప్రాధాన్యమిస్తోంది. రాబోయే రోజుల్లో యువతరం, మహిళలే దేశ దశా దిశను నిర్ణయించే శక్తిగా మారబోతున్నారు. జెన్-జి ఆశయాలు, ఆకాంక్షలు అర్థం చేసుకుని ముందుకు నడిపించే నాయకుడిగా లోకేష్‌ని యువత విశ్వసిస్తోంది. అభివృద్ధే మార్గంగా... ప్రజల సంతోషమే విజయంగా... రాష్ట్రాన్ని నెంబర్-1గా నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం దూసుకుపోతోంది. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన నిజమైన కార్యకర్తలకు సముచిత గుర్తింపు, న్యాయం తప్పనిసరిగా జరగాలి, జరుగుతుంది" అని కోటంరెడ్డి పేర్కొన్నారు.

---

# మన ఇజం.. టూరిజమే!

**- రోడ్లు, ఫిషింగ్ హార్బర్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఎకనామిక్ జోన్లు**

**- ఇది కదా కూటమి ప్రభుత్వ ప్రగతి మంత్రం: చైర్మన్ మంతెన**



మంగళగిరి (చైతన్యరథం): దార్శనికుడు చంద్రబాబు దృష్టిలో తెలుగుదేశం పార్టీ ఇజాలలో టూరిజం అతి ముఖ్యమని ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు పేర్కొన్నారు. రోడ్లు, ఫిషింగ్ హార్బర్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఎకనామిక్ జోన్లు, అమరావతి -అభివృద్ధి వికేంద్రీకరణ, టూరిజం అభివృద్ధి తీర్మానంపై మహానాడు రెండోరోజు కార్యక్రమంలో మాట్లాడారు. "విజన్-2047 లక్ష్యంలో భాగంగా సీఎం చంద్రబాబు కృషి అనిర్వచనీయం. 2019-24 మధ్య ఏపీకి వచ్చిన పెట్టుబడిదారులు పారిపోయేలా చేసిన వ్యక్తి జగన్‌రెడ్డి. మన రాష్ట్రంలో పోర్టులువల్ల అంతర్జాతీయ వ్యాపారం పెరుగుతుంది. లక్షలాది ఉద్యోగాలు సృష్టికి అవకాశం ఉంటుంది. ఎగుమతులు, దిగుమతులు పెరగడంవల్ల రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది. గత ప్రభుత్వం పోర్టు పనులను గాలికొందిలేయడం వల్ల అనేక పరిశ్రమలు వెనక్కి మళ్లిపోయాయి. పోర్టు మీద ఆధారపడిన పరిశ్రమలు నిలిచిపోయాయి. వాటిని కూటమి ప్రభుత్వం పునఃప్రారంభించింది. మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులను ఈ యేడాది చివరినాటికి ప్రారంభించేందుకు వాటి పనులను వేగవంతం చేశారు. కాకినాడ్ గేట్ వే పోర్టును 2028 సెప్టెంబర్ నాటికి ప్రారంభించబోతున్నాం. దీనివల్ల ఎగుమతులు, దిగమతులు పెరగడానికి ఉపయోగపడుతుంది. తీరప్రాంతంలోని ప్రతి 50కిలోమీటర్లకు ఒక పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్ తెచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. వీటిద్వారా పంటలు, పరిశ్రమల ఉత్పత్తుల ఎగుమతులు, దిగుమతులను పెంచాలన్నది ప్రయత్నం. తిరుపతిజిల్లా దుగరాజపట్నంలో రూ.29,253కోట్ల వ్యయంతో భారీ గ్రీన్ ఫీల్డ్ పోర్టును భారతదేశంలో తొలి మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్‌ను ఏర్పాటు చేసి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దేందుకు చంద్రబాబు పనిచేస్తున్నారు. మారిటైం బోర్డు పాలసీని ఏర్పాటు చేసి పోర్టుల అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి పరుగులు పెట్టిస్తున్నారు. ఆర్సెల్లార్ మిట్టల్, గ్రీన్ కో కంపెనీలకు క్యాపిటవ్ పోర్టులను చంద్రబాబు ఇచ్చారు. కాకినాడ, కృష్ణపట్నం, విశాఖపట్నం పోర్టులను విస్తరించాల్సిన పరిస్థితులను గత ప్రభుత్వం ప్రక్కనపెట్టి, వాటిని నిర్వీర్యం చేసింది. రాష్ట్రంలో అత్యధిక ఎయిర్ పోర్టులు వస్తే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు విజన్. భోగాపురం ఎయిర్ పోర్టును 2014-19 మధ్య చంద్రబాబు తీసుకొస్తే...దానిని వైసీపీ పాలనలో ఈ భోగాపురానికి ఎర్రబస్సే అవసరం లేదు, ఎయిర్ పోర్టు ఎందుకు అని ఎద్దేవా చేశారు. నేడు మనం ఆ ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేసి, త్వరలో ప్రారంభించబోతుంటే వైసీపీ నేతలు భోగాపురం ఎయిర్ పోర్టును తామే నిర్మించామని ప్రగల్భాలు పలుకుతున్నారు. భోగాపురం జీఎంఆర్ మాన్సస్ ఏవియేషన్ సిటీగా తీసుకురావడం వల్ల ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఎడ్యుకేషన్ హబ్ గా భోగాపురం మారబోతుంది. భోగాపురం భూముల సమస్యలను మాన్సస్ ట్రస్ట్ ద్వారా పరిష్కరించిన ఘనత చంద్రబాబుది. రాష్ట్రంలో 9 గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేయడానికి చంద్రబాబు కృషి చేస్తున్నారు. వాటికి అవసరమైన భూములను కూడా సేకరిస్తున్నారు. నెల్లూరు జిల్లాలో విమానాశ్రయాన్ని పీపీపీ మోడల్‌లో టెండర్ల దశకు తీసుకొచ్చారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు చంద్రబాబు చేస్తున్న కృషిని ప్రత్యేకంగా చూడాలి. సుస్థిర ప్రభుత్వంతోనే ఇవన్నీ సాధ్యం కనుక.. కూటమి ప్రభుత్వం చిరకాలం అధికారంలో నిలుపుకోవాల్సిన బాధ్యత మన శ్రేణులపైనే ఉంది" అని పిలుపునిచ్చారు.

---

### ఆధునికతను అందుకుంటూనే..

# ఆధ్యాత్మికానందం అనుభవిద్దాం

**ఆధునికత, ఆధ్యాత్మికత, ఆనంద ఆంధ్రప్రదేశ్ తీర్మానంపై మంత్రి ఆనం**



మంగళగిరి (చైతన్య రథం): "రాష్ట్రం అధునికతవైపు పరుగులు తీయాలి. అదే సమయంలో ఆధ్యాత్మికతలోని ఆనందాన్ని ప్రతి కుటుంబం అనుభవించాలి. ఇదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష" అని దేవాదాయ మంత్రి ఆనం రామరానారాయణ రెడ్డి స్పష్టం చేశారు. తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తోన్న రెండోరోజు మహానాడులో ఆధునిక, ఆధ్యాత్మికత, ఆనంద ఆంధ్రప్రదేశ్ తీర్మానంపై మంత్రి ఆనం మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ అనేది కేవలం ఒక రాష్ట్రం కాదు.. భారతీయ ఆత్మకు దక్షిణ ద్వారం. అభివృద్ధి అంటే కేవలం సంపద కాదు.. ధర్మంతో కూడిన సమృద్ధి.. శక్తితో కూడిన శాంతి.. విజ్ఞానంతో కూడిన వినయం. కేవలం ఆర్థిక ప్రగతి అయితే సమాజం యంత్రంలా మారుతుంది.. కేవలం ఆధ్యాత్మికతే లక్ష్యమైతే.. ప్రపంచ పోటీలో మనం వెనుక పడతాం. నేడు ప్రపంచం వేగంగా మారుతుంది.. సాంకేతికత విప్లవం మానవ జీవితాన్ని మారుస్తుంది. ఏఐ, డిజిటల్ గవర్నెర్స్, గ్లోబల్ మార్కెట్‌లు మన భవిష్యత్తును నిర్దేశిస్తున్నాయి. అధునికత, ఆధ్యాత్మికత, ఆనంద ఆంధ్రప్రదేశ్‌ను కేవలం అభివృద్ధి దృక్పదంలా కాకుండా భారతీయ నాగరీకతను అధునిక యుగంలో పునర్వచించే దార్శనిక యజ్ఞం. మన వేదాలు సత్యమేవ జయతే అని చెప్పాయి. అదే సత్యం పరిపాలనలో పారదర్శకంగా ఉండాలి. అదే ధర్మం రాజకీయాల్లో నైతికతల మారాలి. మన రాష్ట్రంలో నిర్మాణంలో మతసామరస్యం, సామాజిక న్యాయం, మహిళ గౌరవం, యువత సాధికారికత, రైతు సంక్షేమం, ప్రకృతి సంరక్షణ అని సమానంగా ప్రాధాన్యత పొందాలనేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భావన. ముఖ్మమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో యువ నేత నారా లోకేష్ సహకారంలో రాష్ట్ర భవిష్యత్తు తరాలకు మంచి చేస్తుంది. అందుకు సమష్టిగా కృషి చేద్దాం" అని మంత్రి రామనారాయణ పేర్కొన్నారు. టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ మాట్లాడతూ -గొడ్డలి పార్టీ పాలనలో దేవాలయాలు ధ్వంసమయ్యాయి. తిరుపతి లడ్డు అపవిత్రమైంది. అదే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత.. తిరుపతి లడ్డూ తయారీ పోటు కార్మికులకు రూ.23వేలనుంచి రూ.45వేలకి జీతాలు పెరిగాయి. అదీ సీఎం చంద్రబాబు ఆధ్యాత్మిక నిబద్ధత. శ్రీవాణి ట్రస్ట్‌లోని డబ్బులను గొడ్డలి పార్టీ నాయకులు దోచేశారు. అదే కూటమి ప్రభుత్వంలో శ్రీవాణి ట్రస్ట్‌నుంచి వచ్చే సొమ్ముతో దేశవ్యాప్తంగా 5వేల దేవాలయాలు నిర్మాణం చేపట్టాం. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా లోన్ అప్లై చేసుకునే అవకాశం కల్పించిన చంద్రబాబు, అర్చకుల వేతనం రూ.10 వేల నుంచి రూ.15వేలకు పెంచారు. ధూప దీప నైవేద్యం కింద చిన్న ఆలయాలకు రూ.5 నుంచి రూ.10వేలకు పెంచి, దీనికోసం రూ.32 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు. యువగళం హామీమేరకు వేద పండితులకు సీఎం చంద్రబాబు.. రూ.3వేల గౌరవ వేతనం కల్పించడాన్ని ఇక్కడ ప్రస్తావించుకోవాలి. గొడ్డలి పార్టీ పాలనలో ఇబ్బందులు పడి తీవ్రంగా నష్టపోయిన మహిళలు, యువత, రైతులు.. కూటమి పాలనలో ప్రశాంతంగా ఉన్నారని టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక వ్యాఖాయనించారు.






# కేంద్రం సాయంతో రాష్ట్రం ప్రగతిపథం!

- **అమరావతి.. పోలవరానికి కేంద్రం భారీసాయం**
- **కేంద్ర సహకారంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం**
- **రాష్ట్రానికి కేంద్ర సాయం తీర్మానంపై కేంద్ర మంత్రి పెమ్మసాని**

మంగళగిరి (చైతన్య రథం): రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందాలంటే కేంద్ర సహకారం తప్పనిసరి అని నమ్మిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతికి రూ.15,000 కోట్లు కేంద్ర బడ్జెట్‌లో కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చరిత్రలో ఎవరూ కదిలించలేని విధంగా అమరావతికి చట్టబద్ధత తీసుకొచ్చామని, సంకెళ్లతో అమరావతిని గొడ్డలి పార్టీ బంధిస్తే.. సంకల్పంతో అమరావతిని సాధించామని పేర్కొన్నారు. గోదావరి నీళ్లు సముద్రంలో కాకుండా రైతు జీవితాల్లో కలవాలనే లక్ష్యంతో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తున్నామన్నారు. “2014-19లోనే పోలవరం పనులు 70 శాతం పూర్తి చేశాం. గత వైసీపీ ప్రభుత్వం కేవలం ఐదు శాతం పనులు మాత్రమే చేసింది. 2027నాటికి పోలవరం పూర్తిచేసి 30 లక్షల ఎకరాలు సస్యశ్యామలం చేస్తాం. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు కోసం కేంద్రం రూ.11,400 కోట్లు సాయం చేసింది. ఉక్కును కరిగించవచ్చు గానీ.. ఆంధ్రుల సంకల్పాన్ని జగన్ కరిగించలేడు. నాడు పంచాయతీ రాజ్ శాఖమంత్రిగా ఉన్న నారా లోకేష్ గ్రామాల్లో సీసీ రోడ్లు వేయడానికి ఎంతో కృషి చేశారు. గత వైసీపీ ప్రభుత్వం కేంద్ర పథకాలు సద్వినియోగ పరుచుకోవడంలో విఫలమైంది. కూటమి ప్రభుత్వంలో రూ.12,000 వేల కోట్లు చెల్లించి సుమారు 82 కేంద్ర పథకాలు పునరుద్ధరించడం జరిగింది. అమృత్ స్కీమ్ కింద కొత్తగా 2 లక్షల కొత్త కుళాయి కనెక్షన్లు ఇచ్చాం. నీళ్లు అందించడం సంక్షేమం కాదు.. ప్రభుత్వాల బాధ్యతని జగన్మోహన్ రెడ్డి గుర్తించలేక పోయాడు. ఈ రెండేళ్లలో రూ.20,000 కోట్ల రైల్వే ప్రాజెక్టులు తీసుకొచ్చాం. 316 ఆర్వోబీ పాంట్లు, 16 వందే భారత్ రైళ్లు, 73 అమృత్ భారత్ స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నాం. రూ. 2500 కోట్లతో అమరావతిలో రైల్వే ప్రాజెక్టు, సౌత్ కోస్ట్ రైల్వే జోన్ సాధించాం. జగన్ ఐదేళ్లలో భోగాపురం ఎయిర్ పోర్టు కోసం కేవలం రూ.600 కోట్లు ఖర్చు చేస్తే... కూటమి ప్రభుత్వం రూ.4,000 కోట్లు ఖర్చు చేసి ప్రారంభానికి సిద్ధం చేసింది. పూర్వోదయ పథకం కింద రాయలసీమలో రూ.40 వేల కోట్లతో హార్టీ కల్చర్ హబ్ అభివృద్ధి చేస్తున్నాం. గూగుల్ నుంచి గ్రీన్ హైడ్రోజన్ వరకు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ముద్ర వేసుకుంది. ఇదీ -కేంద్రం సహకారంతో కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతి” అని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# అభివృద్ధికి బలమైన పునాది

**- మౌలిక రంగాలలో అసాధారణ పురోగతి**

**- తీర్మానంపై ఎమ్మెల్యే సోమిరెడ్డి స్పష్టం**



మంగళగిరి (చైతన్య రథం): మునుపటి తెలుగుదేశం పాలనలో సాధించిన అభివృద్ధికి రెంటింపుగా గత రెండేళ్ల కూటమి పాలనలో మౌలిక సదుపాయాల రంగాలలో అసాధారణ పురోగతి సాధించిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. 'మౌలిక సదుపాయాల రంగాలలో అసాధారణ పురోగతి' తీర్మానంపై మాట్లాడుతూ.. “గత వైసీపీ ప్రభుత్వంలో రహదారులు, వ్యవసాయం, నీటిపారుదల వంటి కీలక శాఖలకు కేటాయించిన బడ్జెట్‌లో కనీసం సగం కూడా ఖర్చు చేయని దుస్థితి చూశాం. 2014-19 మధ్య తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 25,194 కి.మీ మేర రహదారులు నిర్మించి అభివృద్ధికి బలమైన పునాది వేశారు. 2019-24 మధ్య వైసీపీ పాలనలో కేవలం 1,800 కి.మీ రోడ్ల నిర్మాణంతో రాష్ట్ర మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే 5,050 కి.మీ మేర రహదారులు నిర్మించి అభివృద్ధికి మళ్లీ వేగం తీసుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రగతిని వేగవంతం చేసేందుకు రూ.81,879 కోట్ల విలువైన మరో 8 ప్రతిష్టాత్మక జాతీయ రహదారులకు కేంద్రం ఆమోదం తీసుకురావడం రాష్ట్ర అభివృద్ధికి కీలక ముందడుగు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలోని 45,378 కి.మీ రోడ్లలో దాదాపు 50 శాతం రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులు గత ప్రభుత్వ వేధింపుల కారణంగా 1,631 రోజులపాటు ఉద్యమం చేశారు. ఈ పోరాటంలో 230మంది రైతులు, మహిళలు ప్రాణత్యాగాలు చేశారు. రాష్ట్ర రాజధాని కోసం భూములిచ్చిన రైతులను రోడ్డుపై కూర్చొని భోజనం చేసే పరిస్థితికి తీసుకురావడం గత ప్రభుత్వ అమానుష వైఖరికి నిదర్శనం. ఇప్పుడు “మావిగన్” పేరిట డ్రామాలు చేస్తున్నా... గొడ్డలి పార్టీకి ఇంకా గన్ కల్చర్, బెదిరింపు రాజకీయాలు పోలేదని ప్రజలు గుర్తిస్తున్నారు. అమరావతికి అండగా కేంద్ర ప్రభుత్వం చట్టపరమైన మద్దతు ఇవ్వడం రాష్ట్ర భవిష్యత్తుకు గొప్ప భరోసా. నేడు రాష్ట్రానికి వస్తున్న ప్రతిష్టాత్మక సంస్థలు, పెట్టుబడులు అన్నీ చంద్రబాబు, లోకేష్ కృషి, విజన్ ఫలితమే. గ్రీన్ ఎనర్జీ రంగంలో రాయలసీమను దేశంలోనే అతిపెద్ద హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. 2029నాటికి 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పరుగులు పెడుతోంది” అని సోమిరెడ్డి పేర్కొన్నారు.

# సామాజిక స్థిరత్వానికి శాంతిభద్రతలే పునాది

***తెలుగుదేశం పార్టీ విశ్వసించేది అదే: ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ***



మంగళగిరి (చైతన్య రథం): రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సామాజిక స్థిరత్వానికి పటిష్టమైన శాంతిభద్రతలే పునాది అని విశ్వసించే పార్టీ తెలుగుదేశమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ పేర్కొన్నారు. టీడీపీ మహానాడు రెండోరోజు కార్యక్రమాల్లో భాగంగా శాంతిభద్రతల తీర్మానంపై అనూరాధ మాట్లాడారు. “గత ఐదేళ్లు అరాచక, గొడ్డలి పాలన కొనసాగితే... ఇప్పుడు ప్రజల భద్రతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలిస్తోంది. 2019లో సానుభూతి ఓట్లకోసం సొంత బాబాయిని గొడ్డలి వేటు వేసి, గుండెపోటు అని కథలల్లిన ఘనత జగన్‌రెడ్డిది. వైసీపీ పాలనలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలపై దాడులు, హత్యలు పెరిగాయి. ఇక మహిళలపై అత్యాచారాలకు అంతులేదు. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో నాగమ్మ హత్యాచారానికి గురైతే కనీసం పట్టించుకోలేదు.

అమరావతి మహిళా రైతులపై అక్రమ కేసులు పెట్టి పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పించిన ఘనత వైసీపీదే. మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్‌ను వేధించి మానసికంగా హింసించి బలితీసుకున్నారు. దళిత యువకుడు సుబ్రమణ్యాన్ని హత్య చేసి కారు డిక్కీలో తరలించిన ఘటన రాష్ట్రాన్ని షాక్‌కు గురి చేసింది. ఇసుక మాఫియాను ప్రశ్నించిన దళిత యువకుడు వరప్రసాద్‌పై దాడులకు పాల్పడ్డారు. అక్కను వేధించవద్దన్నందుకు అమరనాథ్ గౌడ్‌ను సజీవ దహనం చేసిన ఘటనలు వైసీపీ అరాచకానికి అద్దం పడతాయి.

“జై జగన్” అనలేదన్న కారణంతో పల్నాడులో తోట చంద్రయ్య హత్యకు గురయ్యాడు. సోషల్ మీడియాలో పోస్టు ఫార్వర్డ్ చేసినందుకు 70 ఏళ్ల రంగనాయకమ్మపై అక్రమ కేసులు పెట్టారు' అని వైసీపీ ఐదేళ్ల దాష్టీక పాలనపై అనూరాధ దుమ్మెత్తిపోశారు.

'డీజీపీ నివేదిక ప్రకారం కూటమి ప్రభుత్వంలో అల్లర్లు, హత్యలు, కిడ్నాప్‌లు, గంజా కేసులు గణనీయంగా తగ్గాయి. మహిళలపై నేరాలు, పోక్సో కేసుల్లో 343 శిక్షలు అమలయ్యేలా కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. నేరస్తులపై 5 మరణదండనలు, 91 జీవిత ఖైదులు అమలుకావడంతో దుష్టశక్తుల్లో భయం మొదలైంది. డ్రోన్ పహారాతో 4 వేల మందికిపైగా ఈవ్‌టీజర్లను పోలీసులు గుర్తించారు.

అత్యవసర స్పందన సమయాన్ని 8-10 నిమిషాలకు తగ్గించి పోలీస్ వ్యవస్థ సమర్థత చాటుకుంది కూటమి ప్రభుత్వంలోనే. 670మంది బాలికలు, 1,053 మంది మహిళలను క్షేమంగా గుర్తించి కుటుంబాలకు అప్పగించిన పోలీసులు, మహిళలకు భరోసా కల్పించేలా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 2,240 సెక్సువల్ ఆఫెండర్ షీట్లు ఓపెన్ చేసి వేధింపులపై కఠిన నిఘా పెట్టాం. మహిళల ఆత్మహత్యాయత్నాలు 59 శాతం తగ్గడం కూటమి ప్రభుత్వ చర్యల ఫలితమే. 12.5 లక్షల బాలికలకు ఆత్మరక్షణ శిక్షణనిచ్చి మహిళా భద్రతపై అవగాహన పెంచుతున్నాం. పాఠశాలల్లో 17,576 మంది “శక్తి వారియర్స్”ను తయారుచేసి భద్రతపై చైతన్యం కల్పిస్తున్నాం.

24,265 పాఠశాలల్లో “గుడ్ టచ్ -బ్యాడ్ టచ్”పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. శాంతి భద్రతల విషయంలో కూటమి ప్రభుత్వం ఎక్కడా నిర్లక్ష్యం చూపదని, ప్రజలకు మహిళలకు రక్షణ కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అహరహం కృషి చేస్తుంది' అని అనూరాధ స్పష్టం చేశారు.

# 'నా దేశం.. నా బాధ్యత'

- **ప్రధాని పిలుపునకు స్పందించిన తొలి రాష్ట్రం ఏపీ**
- **సమాజంపట్ల బాధ్యత కలిగిన ప్రతి పౌరుడూ దేశ నిర్మాతే**
- **నా దేశం -నా బాధ్యత తీర్మానంపై ఎమ్మెల్యే ఏలూరి**



మంగళగిరి (చైతన్య రథం): మహానాడు కేవలం పార్టీ సమావేశం కాదు, తెలుగు జాతి దశ, దిశా నిర్ణయించే మహావేదిక అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. నరేంద్ర మోదీ నినాదం 'నా దేశం -నా బాధ్యత' స్ఫూర్తితో దేశ నిర్మాణంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రాంతీయ పార్టీగా పుట్టి, దేశ రాజకీయ చరిత్రలో ఎన్నో చారిత్రాత్మక మార్పులకి శ్రీకారం చుట్టి సంచలనాలను నమోదు చేసిందని గుర్తు చేశారు. ఎన్నో సందర్భాలలో దేశంలో సుస్థిర ప్రభుత్వాల ఏర్పాటుకు కృషి సల్పింది టీడీపీయేనని అన్నారు. సమాజంపట్ల బాధ్యతగా ప్రవర్తించే ప్రతీ పౌరుడూ దేశ నిర్మాతలుగా తెలుగుదేశం పార్టీ భావిస్తోందని, చంద్రబాబు ఒక దార్శనిక నాయకుడు, తెలుగు జాతి ఉన్నతిలో ఆయన ముద్ర సుస్పష్టమని ఏలూరి వ్యాఖ్యానించారు. “గత ప్రభుత్వంలో ఐదేళ్లు మనం కార్యకర్తలుగా న్యాయం, ధర్మం కోసం పోరాటం చేశాం. ఇక ఇప్పుడు రాష్ట్ర నిర్మాణానికి కష్టించాల్సిన సమయం వచ్చింది. కార్యకర్తలుగా ప్రతిపక్షంలో వున్నప్పుడు ఆవేశం అవసరం. అధికారంలోకి వచ్చినతర్వాత ఆలోచన అవసరం. రాజకీయం అనేది ఇదివరకు రోడ్లమీద ఉండేది. ఇప్పుడు మొబైల్ స్క్రీన్స్ మీదకి వచ్చేసింది. ఈ తరుణంలో కార్యకర్తలు అందరం ఎంతో బాధ్యతగా ఉండాలి. ప్రభుత్వంపై విశ్వాసం పెంచాలి. ప్రభుత్వ ఫలాలను ప్రజల చెంతకు తీసుకువెళ్లాలి” అని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు.




చైతన్యరథం

# జగన్ దిష్టిబొమ్మ వేసుకున్నాడు..
# చంద్రబాబు రాజముద్ర వేశారు!



- **పట్టాదారు పాస్ పస్తకాలపై మంత్రి అనగాని సెటైర్**
- **రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ తీర్మానంపై ప్రసంగం**

మంగళగిరి (చైతన్య రథం): 'మీ భూమి -మీ హక్కు' ముఖ్యమంత్రి చంద్రబాబు దృక్పథమని రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించారు. 2014-19లో రెవెన్యూ శాఖలో సీఎం చంద్రబాబు అనేక సంస్కరణలు తీసుకొచ్చారని స్పష్టం చేశారు. మంగళగిరి తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మహానాడు రెండోరోజు కార్యక్రమాల్లో 'రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ' తీర్మానంపై మంత్రి అనగాని మాట్లాడారు. "మీ భూమి మీ హక్కు కార్యక్రమం చంద్రబాబు చేపట్టారు. గొడ్డలి పార్టీ నాయకుడికి భూ దాహం, ధన దాహం, రక్తదాహం ఎక్కువ. డిజిటల్ ఇండియా అనే కార్యక్రమం కేంద్రం తెస్తే... రీ సర్వేను చేసేందుకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. జగ్గయ్యపేటలో తొలి రీ సర్వే విధానానికి శ్రీకారంచుట్టి రూ.32కోట్లు ఇచ్చాం. రీ సర్వే విధానం మేం తెచ్చామని క్రెడిట్ చోరీ చేస్తున్నాడు. జగన్ ల్యాండ్ టైటిల్ యాక్ట్‌లాంటి చీకటి చట్టాన్ని తెచ్చాడు. తొలి సంతకంగా చంద్రబాబు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై సంతకం పెట్టి ప్రజలకు స్వేచ్ఛ కల్పించారు. ప్రతిచోట 70 శాతం రెవెన్యూ సమస్యలపైనే అర్జీలు వస్తున్నాయి. టైం టార్గెట్‌గా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నాం. నాలా చట్టం రద్దు చేశాం. 24 లక్షల నూతన పాస్ పుస్తకాలను ఇచ్చాం. పేద ప్రజల పట్టాదారు పాసు పుస్తకాలపై తన ఫోటో వేసుకున్న నాయకుడు జగన్. 14 భద్రతా లక్షణాలతో రాజముద్ర వేసి పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నాం మనం. ఈ-కేవైసీ చేసుకున్న తర్వాత మూడు విభాగాల్లో సర్వే చేసి రైతులు సంతృప్తి చెందితేనే పాసు పుస్తకాలను ఇస్తున్నాం. ఫోటో పిచ్చి పరిపాలకుడు 70 లక్షల హద్దు రాళ్లు వేసుకున్నాడు. దానిపై దిష్టిబొమ్మలా తన ఫోటో వేసుకున్నాడు. నాన్న సంపాదించిన ఆస్తి చెల్లికే ఇవ్వని వాడు... మన భూములను లాక్కుంటాడేమో అనే భయం ప్రజల్లో కలిగింది.

ప్రతి నెల 9వ తేదీలో రెవెన్యూ డే నిర్వహిస్తూ రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తున్నాం. తండ్రికి తగ్గ తనయుడిగా నారా లోకేష్ పని చేస్తున్నారు. జీఓ నెం.30 తీసుకొచ్చి ప్రజా హితం కోసం పాలన సాగిస్తున్నారు. విశాఖ, విజయవాడ.. చాలా ప్రాంతాల్లో పేదలకు అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాలను క్రమబద్ధీకరిస్తున్నాం. 22 వేల పట్టాలు విజయవాడ వాసులకు అందించబోతున్నాం" అని రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# తెలుగుదేశం కార్యకర్తకు ఉండే గౌరవం చాలా గొప్పది

## విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మహానాడులో 'తెలుగు జాతి విశ్వ ఖ్యాతి' తీర్మానంపై విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రసంగించారు. 'అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు వేయడం గొప్ప విషయం. భారతదేశం మొత్తం గర్వించేలా తెలుగు జాతి గౌరవాన్ని చాటిచెప్పిన ఘనత టీడీపీది. తెలుగు జాతి గౌరవం, ఔన్నత్యం తెలియని ప్రతిపక్ష పార్టీతో పోరాటం బాధాకరమని ఢిల్లీలో తెలుగువారు చెప్తున్నారు. చరిత్ర ఉన్నంత కాలం తెలుగుదేశం పార్టీ తెలుగు వాడి గుండెల్లో చిరస్థాయిలా నిలిచిపోతుంది. టీడీపీ జెండా పట్టుకుని ఒక బాధ్యత గల కార్యకర్తగా పనిచేసిన నన్ను ఈ రోజు ఎంపీగా నిలబెట్టిన ఘనత చంద్రబాబుదే. ఈ పదవిని నేను బాధ్యతగా చేయలేనేమోనని భయపడి వెనుకడుగు వేస్తే చంద్రబాబు ధైర్యం చెప్పి ముందకు నడిపించారు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు ఏ దేశం వెళ్లినా తెలుగుదేశం కార్యకర్తకు ఉండే గౌరవం చాలా గొప్పది. సామాన్య వ్యక్తిగా ఉన్న నన్ను కోట్ల మంది ప్రజలకు సేవచేసే నాయకుడిగా తీర్చిదిద్దిన పార్టీ టీడీపీ. పార్టీని ఎల్లప్పుడూ



కాపాడుకుంటూ ప్రజలకు మంచి సేవలు అందించే విధంగా కృషి చేస్తానని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను'.

# తెలుగు జాతి ఖ్యాతిని ఢిల్లీకి పరిచయం చేసిన మహనీయుడు ఎన్టీఆర్

## టీడీపీ కార్యకర్త ఓంప్రకాశ్




మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న మహానాడు గురువారం రెండో రోజుకు చేరుకుంది. 'తెలుగు జాతి విశ్వ ఖ్యాతి' తీర్మానంపై కార్యకర్త ఓంప్రకాశ్ మాట్లాడారు. 'తెలుగు జాతి అనగానే మొదట గుర్తుకు వచ్చే వ్యక్తి ఎన్టీఆర్. తెలుగింటి ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చి, ఉచిత బస్సు ప్రయాణం కల్పించి, వారికి ఆత్మగౌరవం ఇచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. తెలుగు జాతి ఖ్యాతిని ఢిల్లీకి పరిచయం చేసిన ఎన్టీఆర్. ఆ తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి పరిచయం చేసిన విజనరీ లీడర్ చంద్రబాబు. తెలుగు ప్రజల తలసరి ఆదాయం పెంచిన వ్యక్తి ఆయన. ప్రతి నలుగురు ఎన్ఆర్ఐల్లో ఒకరు తెలుగు వారున్నారంటే ఆ ఘనత చంద్రబాబుదే. గొడ్డలి పార్టీ నేత యువతను గంజాయి మత్తులో ముంచి వారి భవిష్యత్తును నాశనం చేశాడు. తిరుమల లడ్డూలను కల్తీ చేసి కోట్లాది భక్తుల మనోభావాలను గాయపరిచాడు. దళితులను చంపి డోర్ డెలివరీ చేసిన దారుణ చరిత్ర వైసీపీది. ప్రపంచం అంతా గూగుల్ గురించి మాట్లాడుతుంటే ఆ గూగుల్ కూడా ఏపీ గురించి చర్చించేలా చేసిన యువ నాయకుడు నారా లోకేష్. వాళ్లు కార్యకర్తల చేతులకు గొడ్డలి ఇస్తే మా నాయకుడు +శీశీస్త్రశ్రీవ ఇచ్చాడు. వాళ్లు కార్యకర్తలను హింసకు పురికొల్పితే... మా నాయకుడు కార్యకర్తలను పొలిట్‌బ్యూరో స్థాయికి తీసుకొచ్చారు.' అన్నారు.

# మాట జారినా, తప్పు చేసినా తాట తీసేదాకా తగ్గం

## టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గల్లా మాధవి

మంగళగిరి (చైతన్యరథం): మహానాడు రెండో రోజు సభలో 44 ఏళ్ల టీడీపీ ప్రస్థానంపై పొలిట్‌బ్యూరో సభ్యురాలు గల్లా మాధవి మాట్లాడారు. 'నిన్న ప్రవేశపెట్టిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించి యావత్ రాష్ట్ర మహిళల తరపున మీకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను లోకేష్ అన్న. పట్టెడన్నం పెట్టడమే పరిపాలన అయితే, మెరుగైన వైద్యం ఇవ్వడమే పరిపాలన అయితే, బడుగు, బలహీనవర్గాలకు ఆసరాగా, భరోసాగా నిలవడమే అధినాయకత్వం అయితే ఆ నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం తెలుగుదేశం పార్టీ. మహిళలకు సమాన హక్కులు, సాధికారత, యువతకు ఉద్యోగాలు, పెట్టుబడులు, పారిశ్రామికీకరణతో పేదరిక రహిత రాష్ట్రం లక్ష్యంగా చంద్రబాబు పనిచేస్తున్నారు. ఆయన పరిపాలనలో అభివృద్ధి,



సంక్షేమం, ప్రజా భరోసా కలిసి ముందుకు సాగుతున్నాయి. తెలుగు వారి ఆత్మగౌరవం, ఆర్థిక సామాజిక ఉన్నతి కోసం టీడీపీ ప్రస్థానం ఎన్నో కష్టాలు, ఆటుపోట్లను ఎదుర్కొంటూ ముందుకు సాగుతోంది. ఎన్టీఆర్ నుంచి లోకేష్ వరకు, సామాన్య కార్యకర్త నుంచి చంద్రన్న దాకా అందరూ పోరాటాలతోనే పార్టీని నిలబెట్టారు. రాష్ట్ర విభజన తర్వాత జీవం కోల్పోయిన రాష్ట్రాన్ని టీడీపీ నాయకత్వం ముందుకు నడిపించింది. గత పాలనలో తెలుగు వారి ఆత్మగౌరవం దెబ్బతింది, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 44 ఏళ్ల టీడీపీ ప్రస్థానంలో ఎదుర్కొన్న కష్టనష్టాలు, త్యాగాలను కొద్ది సమయంలో వివరించడం సాధ్యం కాదు. ప్రజల కోసం పుట్టిన పార్టీ టీడీపీ.. అధికార పీఠాల కోసం ఏర్పడిన పార్టీ కాదు. పడిన ప్రతిసారీ మరింత బలంగా లేచిన నాయకత్వం ఎన్టీఆర్, చంద్రబాబు, లోకేష్‌లది. ఈ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యం. టీడీపీ కార్యకర్తలు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పార్టీ కోసం పనిచేస్తారు. నాయకులు, కార్యకర్తలు మంచికి మంచి.. చెడుకు చెడు అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతారు. త్యాగాలకైనా సిద్ధం.. మాట జారినా, తప్పు చేసినా తాట తీసేదాకా తగ్గం. ప్రతి కార్యకర్త "జై తెలుగుదేశం.. జైజై తెలుగు దేశం" నినాదంతో ముందుకు సాగాలి.'

# పేదల సంక్షేమానికి, మహిళా సాధికారతకు బాటలు వేసిన మహోన్నతుడు ఎన్టీఆర్

## డీసీసీబీ చైర్మన్ నాగేశ్వర్‌యాదవ్

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మహానాడులో 'తెలుగు జాతి విశ్వ ఖ్యాతి' తీర్మానంపై డీసీసీబీ చైర్మన్ నాగేశ్వర్‌యాదవ్ మాట్లాడారు. 'పేరు, సంపద కోసం కాదు.. పేదలకు అండగా నిలబడేందుకే రాజకీయాల్లోకి వచ్చిన మహా నాయకుడు ఎన్టీఆర్. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిన మహానుభావుడు ఆయన. కృష్ణుడిగా, రాముడిగా, వేంకటేశ్వరస్వామిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. రూ.2 కిలో బియ్యం, పక్కా గృహాలు, జనతా వస్త్రాలతో పేదల సంక్షేమానికి కొత్త దిశ చూపిన ప్రభుత్వం ఎన్టీఆర్‌ది. మహిళలకు ఆస్తి హక్కు కల్పించి మహిళా సాధికారతకు బాటలు వేసిన నాయకుడు ఎన్టీఆర్.

పటేల్, పట్వారీ వ్యవస్థలను రద్దు చేసి మండలాల ఏర్పాటు ద్వారా గ్రామ పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది టీడీపీయే. రైతు కేవలం పొలానికే పరిమితం కాకుండా పాలనలో భాగస్వామి కావాలన్నదే ఎన్టీఆర్, చంద్రబాబు విజన్. రైతు బిడ్డలకు రాజకీయ అవకాశాలు కల్పించి గౌరవ స్థానాలకు చేర్చిన పార్టీ తెలుగుదేశం. విజనరీ లీడర్ చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి- ప్రజాసంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నారు. టెక్నాలజీతో మహానాడును వినూత్నంగా నిర్వహించిన నవ తరం నాయకుడు లోకేష్. భవిష్యత్తు తరాలకు దిక్సూచిగా నిలుస్తున్న యువ నేత ఆయన.' అన్నారు నాగేశ్వరయాదవ్.






## సాగునీటి రంగాన్ని పునరుజ్జీవింపజేసిన

# అపర భగీరథుడు చంద్రబాబు

### ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర

మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ మహానాడు రెండో రోజు సభలో అన్నదాతకు అండగా తీర్మానంపై ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రసంగించారు. 'నాగలి గుర్తును పార్టీ జెండాలో పెట్టి రైతు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది టీడీపీ. నిర్లక్ష్యానికి గురైన సాగునీటి రంగాన్ని పునరుజ్జీవింపజేసిన అపర భగీరథుడు చంద్రబాబు. తెలుగు గంగ, హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులతో రాయలసీమకు సాగునీరు అందించిన ఘనత టీడీపీది. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులొచ్చాయి. రైతులకు రూ.50కే హార్స్‌పవర్ అందించి వ్యవసాయానికి అండగా నిలిచింది ఎన్టీఆర్ ప్రభుత్వం. బీడు భూములను పచ్చని పొలాలుగా మార్చిన సాగునీటి ప్రాజెక్టుల వెనుక చంద్రబాబు విజన్ ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించిన అనేక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చంద్రబాబు హయాంలోనే పూర్తయ్యాయి. 2024 తర్వాత రాష్ట్రంలో నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టిన నాయకుడు చంద్రబాబు. విజన్-2047లో భాగంగా 5 ప్రధాన నదులు, 69 ఉప నదులను అనుసంధానించనున్న కూటమి ప్రభుత్వం. పట్టిసీమ ద్వారా 439 టీఎంసీల నీటిని మళ్లించి 13 లక్షల ఎకరాల్లో పంటలను కాపాడాం. హంద్రీ-నీవా ద్వారా 738 కి.మీ దూరంలోని కుప్పానికి కృష్ణా జలాలు తీసుకెళ్లిన ఘనత చంద్రబాబుదే. కేవలం 250 రోజుల్లోనే 52.03 టీఎంసీల కృష్ణా జలాలను రాయలసీమకు తరలించిన ప్రభుత్వం టీడీపీది. జగన్ పాలనలో రైతు ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలో రెండో స్థానానికి చేరింది. జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పోలవరం డయాఫ్రంవాల్ దెబ్బతింది. పోలవరానికి



కేంద్రం ఇచ్చిన రూ.3,500 కోట్లను గత ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించింది. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటిపై రూ.32 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. చంద్రబాబు హయాంలో సాగునీటి ప్రాజెక్టులపై రూ.68వేల కోట్ల పెట్టుబడులు పెట్టాం. పోలవరం తొలి దశకు రూ.30,436 కోట్ల అంచనాలకు కేంద్ర ఆమోదం తీసుకొచ్చిన ప్రభుత్వం టీడీపీయే. కేవలం 23 నెలల్లోనే పోలవరానికి రూ.7,862 కోట్ల అడ్వాన్స్ నిధులు రాబట్టాం. పోలవరం భూ నిర్వాసితులకు తొలి విడతగా రూ.2,250 కోట్ల ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందించాం. 'అన్నదాత సుఖీభవ" ద్వారా రైతులకు ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయం అందించిన ప్రభుత్వం మనది. డీబీటీ ద్వారా రూ.8,985 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసి పారదర్శక పాలన చూపించాం. ధరలు పడిపోయినప్పుడు పొగాకు, మామిడి, కోకో, ఉల్లి, మిర్చి, టమాటా రైతులకు రూ.1,200 కోట్ల మద్దతు అందించాం. ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్ ఇచ్చి భారీ ఊరటనిచ్చిన ప్రభుత్వం టీడీపీది. రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నాం. వైసీపీ తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రైతుల్లో భయాందోళనలు పెంచింది. కూటమి ప్రభుత్వం వచ్చాక 24.61 లక్షల పాస్ పుస్తకాలను రైతులకు నేరుగా అందించాం. "పూర్వోదయం" పథకం కింద లక్ష కోట్ల పెట్టుబడులతో రాయలసీమ అభివృద్ధికి ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

## కష్టపడే రైతులకు ప్రభుత్వం అండ

**- ఎమ్మెల్యే జయనాగేశ్వర్‌రెడ్డి**



మంగళగిరి (చైతన్యరథం): మహానాడు రెండో రోజు సభలో 'అన్నదాతకు అండగా' తీర్మానంపై ఎమ్మెల్యే జయనాగేశ్వర్‌రెడ్డి ప్రసంగించారు. 'తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్‌కి నివాళులు. అన్నదాతే రాష్ట్రానికి బలం' అనే భావనతో టీడీపీ పార్టీ జెండాలో రైతుకు ప్రాధాన్యం ఇవ్వడం ఎన్టీఆర్ దూరదృష్టికి నిదర్శనం. అన్నం పెట్టే రైతన్నను దేవుడిలా భావించిన మహోన్నతుడు ఎన్టీఆర్. పొలం దున్నే చేతిని గౌరవించడం అంటే తల్లిని గౌరవించినట్టేనని భావించిన గొప్ప నాయకుడు ఆయన. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మి వ్యవసాయాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబు. కేవలం సబ్సిడీలకే పరిమితం కాకుండా... స్మార్ట్ అగ్రికల్చర్, ఆధునిక సాంకేతికత, నీటి నిర్వహణ, మార్కెట్ సదుపాయాలు, రైతు రిజిస్ట్రేషన్ వంటి కార్యక్రమాలతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. కష్టపడే రైతుకు విత్తనం నుంచి విక్రయం వరకు ప్రతి దశలో అండగా నిలుస్తోంది కూటమి ప్రభుత్వం. రైతుల పేరుతో రాజకీయాలు చేసిన గొడ్డలి పార్టీ... అధికారంలో ఉన్నప్పుడు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే రైతులకు రూ.1200 కోట్ల మద్దతు ధర అందించడం... రైతుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. గొడ్డలి పార్టీ పాలనలో 9సార్లు తుఫాన్లతో రూ.20 వేల కోట్ల పంట నష్టం జరిగినా... కేవలం రూ.1612 కోట్లే ఇచ్చి రైతులను మోసం చేశారు. అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోయినా... గొడ్డలి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రాయలసీమకు నీరు అందించి రైతు జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ తెలుగుదేశం. గాలేరు కేవలం ఒక కాలువ కాదు... అది రైతన్న ఆశల ప్రవాహం. తెలుగుగంగ ప్రాజెక్ట్ రాయలసీమ రైతుల భవిష్యత్తును మార్చిన జీవనాడి. పట్టిసీమ ప్రాజెక్ట్‌ను రికార్డు సమయంలో పూర్తి చేసి దేశం దృష్టిని ఆకర్షించిన ఘనత చంద్రబాబుదే.'

## వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత చంద్రబాబుదే

### ఎమ్మెల్యే బెందాళం అశోక్



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ మహానాడు రెండో రోజు సభలో అన్నదాతకు అండగా తీర్మానంపై ఎమ్మెల్యే బెందాళం అశోక్ ప్రసంగించారు. 'అన్నదాతకు అండగా నిలిచిన ఘనత నాడు అన్న ఎన్టీఆర్‌ది. నేడు చంద్రబాబుది, కూటమి ప్రభుత్వానిది. చంద్రబాబు 1997లో వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ తీసుకురావడం వల్ల రైతులకు నీటి నిర్వహణలో భాగస్వామ్యం కల్పించి వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేశారు. 1999లో తెచ్చిన రైతుబజార్లు రైతులకు ఎంతో ఆధారంగా నిలిచాయి. మైక్రో ఇరిగేషన్, ఫారిన్ మెకనైజేషన్, సాయిల్ హెల్త్ కార్డులు, పొలంబడి వంటి కార్యక్రమాల ద్వారా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత చంద్రబాబుదే. చంద్రబాబు విజన్ ఉన్న నాయకులు...ఆ విజన్ ద్వారానే వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారు. 2019-24 మధ్య కాలంలో రైతుల కోసం చంద్రబాబు చేసిన పోరాటాలను మనం అసెంబ్లీలో చూశాం....రైతుల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సంస్కరణలతో అన్ని రంగాలను బాగుచేస్తుంటే....దీన్ని చూడలేక సైకో బ్యాచ్ రప్పా రప్పా అంటూ హడావుడి చేస్తున్నారు. 2014-19 మధ్య వృద్ధి రేటు 16శాతం ఉంటే...2019-24లో 10శాతానికి పడిపోయింది. 2024లో అధికారంలోకి వచ్చిన మన కూటమి ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే వ్యవసాయరంగం వృద్ధి రేటును 15శాతానికి పెంచారు. 'అన్నదాత సుఖీభవ' ద్వారా రైతులకు రూ.9వేల కోట్లు ఇచ్చి మన ప్రభుత్వం ఆదుకుంది. యువ నాయకుడు నారా లోకేష్ 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోనే రెండవ అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. తనను తాను నిరూపించుకున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తూ, భరోసానిస్తూ పార్టీని పటిష్టంగా ముందుకు నడుపుతున్నారు. భవిష్యత్తులో లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీకి రానున్న 40ఏళ్లు తిరుగు ఉండదని మేమంతా నమ్ముతున్నాం.

## రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి: జొన్నలగడ్డ

మంగళగిరి (చైతన్యరథం): మహానాడు రెండో రోజు సభలో 'అన్నదాతకు అండగా' తీర్మానంపై టీడీపీ కార్యకర్త జొన్నలగడ్డ యామయ్య ప్రసంగం వివరాలు... 'రైతులు నీటి కోసం రాత్రి వేళల్లో పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి. వర్షాలపై ఆధారపడి వ్యవసాయం సాగుతున్న సమయంలో లోకేష్ గ్రామానికి వచ్చి రైతుల సమస్యలు తెలుసుకుని 130జలసిరి భూములు మంజూరు చేయించారు. వాగులపై 8 చెక్‌డ్యామ్‌లు నిర్మించి భూగర్భ జలాలు పెరిగేలా చేశారు. నాగార్జునసాగర్ కాలువ పూడికతీతతో ప్రతి ఎకరాకు నీరు అందేలా చేశారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20వేల ఆర్థిక సాయం అందుతోంది. గత పాలనలో కరెంటు సమస్యలతో ఇబ్బందులు ఉండేవి.. కానీ కూటమి వచ్చాక 9గంటల నిరంతర విద్యుత్ అందుతోంది. రైతు రథం ద్వారా వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నారు. గతంలో పాస్‌బుక్‌లో రాజకీయ నాయకుల ఫొటోలు ఉండగా, ఇప్పుడు రైతు ఫొటోతో పట్టాదారు పాస్‌బుక్ ఇస్తున్నారు. రైతుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. కాబట్టి చంద్రబాబుకి, లోకేష్‌కి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు

# ప్రజల్లో సెంటిమెంట్ రేకెత్తించడానికే తప్పుడు రాతలు

**- చంద్రబాబు విజన్‌తోనే వ్యవసాయరంగ అభివృద్ధి**

**- తెలంగాణ టీడీపీ సీనియర్ నేత దుర్గాప్రసాద్**

మంగళగిరి (చైతన్యరథం): మహానాడు రెండో రోజ సభలో అన్నదాతకు అండగా (తెలంగాణ వ్యవసాయం, ఇరిగేషన్) తీర్మానంపై తెలంగాణ టీడీపీ సీనియర్ నేత దుర్గాప్రసాద్ ప్రసంగంలో ముఖ్యాంశాలు... తెలంగాణలో టీడీపీకి ఉన్న ఇరిగేషన్ (నీటిపారుదల), అగ్రికల్చర్ (వ్యవసాయ) విధానాలపై మహానాడులో స్పష్టత ఇవ్వాల్సిన అవసరం వచ్చింది. 'నిన్న ఒక పత్రిక రాత్రికి రాత్రే పిచ్చి రాతలు రాసింది, ఎవరో ఒక నాయకుడు తెలంగాణ పదం గురించి మాట్లాడిన చరిత్రను చంద్రబాబుకి ఆపాదిస్తూ విషరాతలు రాశారు. కేవలం రాజకీయ లబ్ధి పొందడానికి, ప్రజల్లో మళ్లీ సెంటిమెంట్‌ను రేకెత్తించడానికే చంద్రబాబుపై ఇలాంటి తప్పుడు రాతలు రాశారు, దీనిని పూర్తిగా ఖండిస్తున్నాం. యువ నేత నారా లోకేష్ కమిటీలు వేసి తెలంగాణలో పార్టీని మళ్లీ బలోపేతం చేస్తామని చెప్పగానే భయం పుట్టుకుని ఆ రాతలు రాశారు. భౌగోళికంగా ఆంధ్ర, తెలంగాణ విడిపోయినా.. మనమంతా అన్నదమ్ములమేనని, కలిసికట్టుగా ముందుకు సాగాలని చంద్రబాబు ఎన్నో అంతర్జాతీయ వేదికలపై చెప్పారు. చంద్రబాబు ఒక సమిట్‌కి వెళ్లినప్పుడు కూడా "తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి" అని పిలుపునిచ్చారని, ఆయనకున్న విశాలమైన విజన్ మరెవరికీ లేదు. చంద్రబాబు, టీడీపీ కేవలం రెండు రాష్ట్రాల్లోనే కాదు.. అండమాన్ నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరి కోసం, తెలుగువారి ఆత్మగౌరవం కోసం పనిచేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో ఎన్నో మార్పులు తెచ్చిన ఘనత చంద్రబాబుది, నేడు వాడుతున్న డ్రిప్ ఇరిగేషన్, భూసార పరీక్షా కేంద్రాలు ఆయన విజన్ వల్లే వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లు పాలించినా వ్యవసాయానికి ఏమీ చేయలేదు, విజన్ ఉన్న చంద్రబాబే వ్యవసాయాన్ని ఆధునీకీకరించారు. కృష్ణా నది మోడరనైజేషన్ పనులు జరుగుతున్నప్పుడు, ఆనాడు 20 టీఎంసీల నీటిని నిల్వ చేసి తెలంగాణలోని 'భీమా ఎత్తిపోతల పథకానికి' ఇచ్చింది చంద్రబాబే.. నీటిని భీమా పథకానికి ఇవ్వడం ప్రాంతీయ తత్వమా లేక పెద్ద మనసా అనేది తెలంగాణ ప్రజలే ఆలోచించుకోవాలి. ఎక్కడ రైతులున్నా, ఎక్కడ నీటి వాటాలున్నా అందరికీ సమానంగా పంచుకోవాలనేదే తెలుగుదేశం పార్టీ నినాదం, చంద్రబాబు ఆశయం. 2014లో టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అవసరానికి 2 టీఎంసీల నీటిని, విద్యుత్‌ను వాడుకున్నారు.... కానీ ఇప్పుడు అధికారం లేకపోయేసరికి ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొడుతున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న 'నదుల అనుసంధానాన్ని' తెలంగాణ



టీడీపీ తరపున పూర్తిగా ˇమర్థిస్తున్నాం, దీనిపై పార్లమెంట్ల వారీగా ప్రజలకు వివరిస్తాం. సముద్రంలో వృథాగా కలిసే నీటిని లోయర్ స్ట్రీమ్ వారు వాడుకుంటే వేరే రాష్ట్రాల వారు కూడా తప్పుబట్టడం లేదు.. కానీ ఇక్కడి వారు మాత్రం రాజకీయాల కోసం తప్పుడు రాతలు రాస్తున్నారు. కృష్ణా-గోదావరి నదులను అనుసంధానం చేసినప్పుడు, వచ్చిన అదనపు జలాలను పక్క రాష్ట్రాలతో పాటు తెలంగాణకు కూడా ఇస్తానని ఒక స్టేట్స్‌మ్యాన్‌గా చంద్రబాబు ప్రకటించారు. ఈ నీటి వివాదాలపై సుప్రీంకోర్టు కూడా మధ్యవర్తుల ద్వారా సమస్యను పరిష్కరించుకోమని ఇటీవలే సూచించింది. రాష్ట్రం విడిపోయి 12 ఏళ్లవుతున్నా విభజన చట్టంలోని అంశాలు అమలు కాలేదు.. కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ బోర్డులు కూడా ఏ సమస్యనూ పరిష్కరించలేదు. ఈ సమస్యల పరిష్కారానికి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చొని మాట్లాడుకోవాలి, ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి కూడా ఇందుకు సిద్ధంగా ఉన్నారు. ఎట్లాంటి విద్వేషాలు లేకుండా ఆంధ్రా, తెలంగాణ రైతాంగం కోసం టీడీపీ ఎప్పుడూ పాటుపడుతుంది, తెలుగు ప్రజలు భౌగోళికంగా విడిపోయినా భారతదేశంలో, ప్రపంచంలో 'వన్ అండ్ టు'గా అన్నదమ్ముల్లా వర్ధిల్లాలనే ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాం.




## జోన్ - 2 (కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)

# ఎన్టీఆర్ జయంతి తెలుగు వారందరికీ పండుగ రోజు

**●తొమ్మిది నెలల్లోనే పార్టీని అధికారంలోకి తెచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్**

**●బడుగు బలహీన వర్గాల కోసం పెట్టిన పార్టీ టీడీపీ**

**●ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ కేశినేని చిన్ని**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ గురునానక్ కాలనీలోని ఎంపీ కార్యాలయం నందు ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు విజయవాడ పార్లమెంటు సభ్యులు ఎంపీ కేశినేని చిన్ని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్ని సంవత్సరాలైనా ఎన్టీఆర్ యుగపురుషుడైనని కేవలం 9 నెలల్లోనే పార్టీని స్థాపించి అధికారంలోకి తీసుకువచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు. పటేల్ పట్వారి వ్యవస్థను రూపుమాపి సామాన్య ప్రజలకు న్యాయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యాన్ని తగ్గించి జాతీయస్థాయిలో ఫ్రంట్‌ను అధికారంలోకి తెచ్చిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాల బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీని అన్ని విధాలుగా ముందుకు నడిపిస్తూ అధికారంలోకి పార్టీని తీసుకువచ్చారని యువ నేత లోకేష్ సైతం పార్టీని అన్ని విధాలుగా ముందుండి నడిపిస్తూ పాత తరం నవతరం యువతరం అందరినీ సమన్వయం చేస్తూ నడిపిస్తున్నారని కొనియాడారు. త్వరలో వైసిపి చేపట్టబోయే వెన్నుపోటు కార్యక్రమాలపై మాజీ సీఎం జగన్‌పై ఎంపీ చిన్ని కీలక వ్యాఖ్యలు చేశారు తల్లి చెల్లిని జగన్ వెన్నుపోటు పొడిచారని బాబాయిని గొడ్డలి పోటు పొడిచాడని అందుకే వైసిపి గొడ్డలి పార్టీ అని వెన్నుపోటు దారులంతా ఆ పార్టీలోనే ఉన్నారని తీవ్రంగా విమర్శించారు జగన్ కుటుంబ సభ్యులనే కాదు రాష్ట్ర ప్రజలందరినీ కూడా వెన్నుపోటు పొడిచారని అన్నారు. ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో టీడీపీ సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్ నాగ వంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుపోతు రమణ జాస్తి సాంబశివరావు చెన్నుపాటి గాంధీ చెన్నుపాటి ఉషారాణి నరసింహ చౌదరి సొంగ సంజయ్ వర్మ సంతోష్ కుమార్ చలసాని రమణ ప్రేమనాథ్ కోనేరు కిషోర్ బంక నాగమణి వ్యాస్ మాదిగని గురునాథం మరియు టిడిపి నేతలు పాల్గొన్నారు

# మహానాడు "ప్రజల పండుగ": రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం

కాకినాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మహానాడు–2026', రాజకీయ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ఈసారి 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ వేడుక, మహిళా సాధికారతకు అద్దం పడుతోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మహానాడు వేదికగా చేసిన ప్రకటన రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందినా, పొందకపోయినా.. 2029 సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు 33 శాతం అసెంబ్లీ, లోక్ సభ సీట్లు కేటాయించాలని తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కొనియాడారు. టీడీపీ భవిష్యత్తును నడిపించడంలో మహిళలు పురుషులతో సమానంగా అడుగులు వేయాలి. మనకు మరింత మంది మహిళా చట్టసభ సభ్యులు అవసరం" అని నారా లోకేష్ చేసిన పిలుపు మహానాడులో ప్రధానాకర్షణగా నిలిచింది. పార్టీ తీసుకున్న ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉన్న రాజకీయ పార్టీలకు మార్గదర్శకంగా నిలుస్తుందని సానా సతీష్ బాబు తెలిపారు. మహానాడు కేవలం పార్టీ కార్యక్రమం మాత్రమే కాదని, ఇది తెలుగు ప్రజలందరి పండుగని ఆయన పేర్కొన్నారు. పొదుపు చర్యల్లో భాగంగా ఈసారి హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్న మహానాడుకు కార్యకర్తల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది.

# తెలుగుదేశం పట్టుకతో రాజకీయ, సామాజిక విప్లవానికి బీజం

**●ఎన్టీఆర్ చేతిచలవ, చంద్రబాబు నాయకత్వ పోరాటపటిమే టీడీపీని ధృడపరిచింది**

**● జయంతి కార్యక్రమాలు, మహానాడులో పాల్గొన్న ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): తెలుగుదేశం పుట్టుకతో భారత రాజకీయచరిత్రలో ఒక సువర్ణాధ్యాయం ప్రారంభమైందని, సామాజిక, రాజకీయ విప్లవానికి బీజం పడిందని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. టీడీపీని లేకుండా చేస్తామని విర్రవీగిన వారే నేడు లేకుండా పోయారన్నారు. ఎన్టీఆర్ జయంతి, మహానాడు రెండోరోజు సందర్భంగా శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం నియోజకవర్గవ్యాప్తంగా జరిగిన అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత పట్టణంలోని ఎన్.ఆర్.టీ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళు లర్పించిన ప్రత్తిపాటి, తర్వాత చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు మండలాలు, పట్టణ పరిధిలోని టీడీపీ క్లస్టర్లను పరిశీలించి, అటెండెన్స్ ను పరిశీలించారు. సీనియర్ నాయకులతో మాట్లాడి, మహానాడు నిర్వహణ తీరు, ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం మహానాడులో పాల్గొన్న వారిని ఉద్దేశించి మాట్లాడారు. నాదెండ్ల లింగారావుపాలెం, సందెపూడి, సాతులూరు గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించి, పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. చివరగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహానాడులో ముగింపు వేడుకలలో మహిళలు తెలుగుదేశం పార్టీ పాటలకు నృత్యాలు చేసి ఆనంద్ ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు.

**ఎన్టీఆర్ చేతిచలవ, చంద్రబాబు నాయకత్వబలం, పోరాటపటిమే పార్టీని ధృడపరిచింది**

పార్టీని ఎంత అణచివేయాలని ప్రయత్నిస్తే అంతగా పైకి లేచిందని, అందుకు కారణం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చేతి చలవ, చంద్రబాబు నాయకత్వ, పోరాట పటిమేనని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

**లోకేశ్ నిర్ణయం... జాతీయ రాజకీయాలకే దిక్సూచి**

పార్టీలో 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్న మంత్రి లోకేశ్ నిర్ణయం, ఆ దిశగా టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషిని ప్రతి ఒక్కరూ అభినందించి తీరాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. లోకేశ్ నిర్ణయాన్ని భవిష్యత్‌లో జాతీయ రాజకీయపార్టీలు అనుసరిస్తాయన్నారు. వచ్చే ఎన్నికల్లో సీట్ల కేటాయింపులో కూడా మహిళలకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. మహిళల నాయకత్వం రాష్ట్రానికి, ప్రజలకు మంచి ఫలితాలే అందిస్తుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు.

**ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

ప్రత్తిపాటి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నేడు (29న) నిర్వహించే ఉచిత మెగా కంటి వైద్య శివిరాన్ని కంటి సంబంధిత సమస్యలతో బాధపడేవారు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. ఉదయం 9 గంటలకు పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్ లో ప్రారంభమయ్యే కంటి వైద్య శిబిరం సాయంత్రం వరకు జరుగుతుందన్నారు. శిబిరానికి వచ్చే వారిని పరిశీలించి, అవసరమైనవారికి వెంటనే శస్త్రచికిత్సలు కూడా చేస్తారని ఆయన చెప్పారు. శిబిరానికి వచ్చేవారికి భోజనం కూడా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఎండల తీవ్రత దృష్ట్యా వృద్ధులకు ప్రత్యేక వైద్యసేవలు ఏర్పాటు చేసినట్టు ప్రత్తిపాటి తెలిపారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక "ఎన్టీఆర్"

**●మహానాడు రెండవ రోజు కార్యక్రమంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు**

**●నాయకులు, కార్యకర్తలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక మహానాడు కార్యక్రమం రెండవ రోజు సందర్భంగా రాజమహేంద్రవరం నగరంలోని హోటల్ జగదీశ్వరిలో నిర్వహించిన సమావేశానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. మహానాడు రెండవ రోజు కార్యక్రమాన్ని పురస్కరించుకుని విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతిని నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత అని కొనియాడారు. సాధారణ ప్రజలకు రాజకీయాల్లో గౌరవ స్థానం కల్పించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, మహిళల సాధికారత, రైతు సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటికీ ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. మహానాడు వేదికగా తీసుకునే తీర్మానాలు రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెన్నెముక అని, వారి త్యాగాలు, కష్టపడి పనిచేసే తత్వమే పార్టీని ప్రజల్లో నిలబెట్టిందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆయనే స్వయంగా మధ్యాహ్న భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు.

# తునిలో తెలుగుదేశం పార్టీ మహానాడు

**● ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన ప్రభుత్వ విప్ యనమల దివ్వ**



తుని (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ మహానాడు వేడుకలు పార్టీ శ్రేణుల ఆనందోత్సవాల మధ్య అట్టహాసంగా ముగిసాయి. వర్చువల్ మహానాడు వేడుకలు నియోజకవర్గ పరిధిలో పది క్లస్టర్స్ పరిధిలో రెండురోజుల పాటు జరిగాయి. గురువారం ప్రభుత్వ విఫ్‌యనమల దివ్య క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన మహానాడు వేడుకలకు హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తుని పట్టణ శివారులోని అతిథి ఫంక్షన్ హాలు ఏర్పాటు చేసిన క్లస్టర్ మహానాడు నాడు వేడుకలకు హాజరైన ఆమె టీడీపీ నేతలతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసిన నాయకులకు పంచిపెట్టారు. మహానాడు సందర్భంగా లక్కీడీప్ విజేతలకు వస్త్రాలు పంపిణీ చేసారు. తొండంగి మండలంలో జరిగిన మహానాడు వేడుకలలో ఎమ్మెల్యే యనమల దివ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చోడిపల్లిపేట క్లస్టర్ వద్ద ఎన్టీఆర్ జయంతి వేడుకలకు విచ్చేసిన ఆమె... నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేశారు. మహానాడు వేడుకను విజయవంతం చేసినందుకు పార్టీ యంత్రాంగానికి యనమల దివ్వ కృతజ్ఞతలు తెలిపారు.

# నరసరావుపేటలో ఘనంగా 'డిజిటల్ మహానాడు'

**●ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ బీటీ.నాయుడు**



నరసరావుపేట (చైతన్యరథం): డిజిటల్ మహానాడు రెండో రోజు వేడుకలు పల్నాడు జిల్లా, నరసరావుపేట నియోజకవర్గ పరిధిలో అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ జోనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ బీటీ.నాయుడు మరియు జిల్లా అధ్యక్షుడు షేక్ జానీ సైదా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకుని నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించి, అనంతరం ఎమ్మెల్సీ బీటీ.నాయుడు, ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు సమక్షంలో ఎన్టీఆర్ జయంతి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశం అనంతరం విచ్చేసిన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు భోజన సదుపాయాన్ని ప్రారంభించారు.








# ఎన్టీఆర్ జయంతి తెలుగు వారందరికీ పండుగ రోజు

**●ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ గురునానక్ కాలనీలోని ఎంపీ కార్యాలయం నందు ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు విజయవాడ పార్లమెంటు సభ్యులు ఎంపీ కేశినేని చిన్ని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్ని సంవత్సరాలైనా ఎన్టీఆర్ యుగపురుషుడైనని కేవలం 9 నెలల్లోనే పార్టీని స్థాపించి అధికారంలోకి తీసుకువచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు. పటేల్ పట్వారి వ్యవస్థను రూపుమాపి సామాన్య ప్రజలకు న్యాయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యాన్ని తగ్గించి జాతీయస్థాయిలో ఫ్రంట్‌ను అధికారంలోకి తెచ్చిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.ఎన్టీఆర్ ఆశయాల బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీని అన్ని విధాలుగా ముందుకు నడిపిస్తూ అధికారంలోకి పార్టీని తీసుకువచ్చారని యువ నేత లోకేష్ సైతం పార్టీని అన్ని విధాలుగా ముందుండి నడిపిస్తూ పాత తరం నవతరం యువతరం అందరినీ సమన్వయం చేస్తూ నడిపిస్తున్నారని కొనియాడారు. త్వరలో వైసీపీ చేపట్టబోయే వెన్నుపోటు కార్యక్రమాలపై మాజీ సీఎం జగన్ పై ఎంపీ చిన్ని కీలక వ్యాఖ్యలు చేశారు తల్లి చెల్లిని జగన్ వెన్నుపోటు పొడిచారని బాబాయిని గొడ్డలి పోటు పొడిచాడని అందుకే వైసిపి గొడ్డలి పార్టీ అని వెన్నుపోటు దారులంతా ఆ పార్టీలోనే ఉన్నారని తీవ్రంగా విమర్శించారు జగన్ కుటుంబ సభ్యులనే కాదు రాష్ట్ర ప్రజలందరినీ కూడా వెన్నుపోటు పొడిచారని అన్నారు. ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# గన్నవరం నియోజకవర్గంలో వైభవంగా డిజిటల్ మహానాడు

**●ప్రసాదంపాడు, అంబాపురం క్లస్టర్ల పరిధిలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, పరిశీలకులు మన్నవ మోహన కృష్ణ**




గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గం ప్రసాదంపాడు క్లస్టర్-2, అంబాపురం క్లస్టర్-1 పరిధిలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ మహానాడు - 2026 కార్యక్రమాల్లో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మహానాడు గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు మన్నవ మోహన కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి, ఇందిరా గాంధీ వంటి ప్రధానులను, ప్రతిభా పాటిల్ వంటి రాష్ట్రపతిని అందించిన కాంగ్రెస్ పార్టీ నేడు మహిళా రిజర్వేషన్ బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించడం బాధాకరమన్నారు. గతంలో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు డీలిమిటేషన్ రొటేషన్ ప్రతిపాదించగా, నంది ఎల్లయ్య వంటి ఏపీ ఎంపీల విన్నపం మేరకు మార్పులు చేశారని గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ తన పూర్వ నాయకుల ఆశయాలకు తిలోదకాలు ఇచ్చిందని విమర్శించారు. టీఎంసీ, డీఎంకే వంటి పార్టీలు కూడా గత ప్రభుత్వాల పథకాలను అడ్డుకోకపోయినా, మహిళా బిల్లును అడ్డుకోవడంతో ప్రజలు వారిని తిరస్కరించారని పేర్కొన్నారు. 1984లో ఇందిరా గాంధీ మరణం తర్వాత దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచినా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 42 స్థానాలకు గాను 36 ఎంపీ స్థానాలు గెలుచుకుని తెలుగుదేశం పార్టీ దేశంలోనే ప్రధాన ప్రతిపక్షంగా అవతరించి చరిత్ర సృష్టించిందని గుర్తుచేశారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఎన్టీఆర్ చిరస్మరణీయుడని కొనియాడారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించడం వల్లే బడుగులకు రాజ్యాధికారం దక్కిందని అన్నారు. 2019లో తాను కేవలం 270 అతి తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయానని మళ్లీ తనను ఆదరించి రామవరప్పాడులో 6000 పైగా, ప్రసాదంపాడులో 5500 పైగా భారీ మెజారిటీ ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాంత మహిళలు సభ్యత్వ నమోదులో ముందుండి పార్టీని నడిపించారని అభినందించారు. గత ఎమ్మెల్యే పదేళ్లు అధికారంలో ఉన్నా, తన ఆఫీస్ ఎదురుగా ఉన్న సీహెచ్‌సీ సెంటర్‌ను కూడా పట్టించుకోకుండా గాలికి వదిలేశారని విమర్శించారు. తాను నాలుగు కోట్ల సీఎస్ఆర్ నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నానని చెప్పారు.

# రికార్డు స్థాయిలో టీడీపీ మహానాడు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**●44 కిలోల భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించిన ఎమ్మెల్యే...**

**●కొడాలి నానిపై ఫైర్ అయిన ఎమ్మెల్యే రాము**



గుడ్లవల్లేరు/గుడివాడ (చైతన్యరథం): రికార్డు స్థాయిలో మహానాడులో పార్టీ శ్రేణులు హాజరవడం గొప్ప విషయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. టీడీపీ కుటుంబంలో ఉన్నందుకు గర్వపడుతున్నానని ఆయన పేర్కొన్నారు. గుడ్లవల్లేరు, గుడివాడ రూరల్ మండలాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో మహానాడు వేడుకలు బుధవారం హైబ్రిడ్ మూడ్‌లో విజయవంతంగా జరిగాయి. మండలంలోని రెండు క్లస్టర్లలో జరిగిన వేడుకల్లో టీడీపీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా గుడ్లవల్లేరు పాలకేంద్రంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము స్వర్గీయ ఎన్టీఆర్, కృష్ణాజిల్లా మాజీ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని బాబురావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. “జై తెలుగుదేశం, జోహార్ ఎన్టీఆర్” అంటూ నినాదాలు చేశారు. అనంతరం మండల టీడీపీ ఏర్పాటు చేసిన 44 కిలోల భారీ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. పార్టీ శ్రేణులకు మహానాడు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కౌతవరంలోని అమ్మ కళ్యాణ మండపంలో జరిగిన వేడుకల్లో పాల్గొని దివంగత నేతల చిత్రపటాలకు నివాళులర్పించి మౌనం పాటించారు. అక్కడ కూడా ఎన్టీఆర్ జయంతి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. రూరల్ మండలంలోని కలవపూడి అగ్రహారం వెల్కమ్ ఫంక్షన్ హాల్లో జరిగిన మహానాడు వేడుకల్లో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుచికాయలపూడి గ్రామానికి చెందిన ఈశ్వరరావుకు మంజూరైన రూ.10లక్షల సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. మహానాడు సభల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ మే 28 ఎన్టీఆర్ జయంతి రోజును టీడీపీ కుటుంబ సభ్యులందరూ పండగలా జరుపుకుంటారన్నారు. రికార్డు స్థాయిలో మహానాడులో పార్టీ శ్రేణులు హాజరవడం గొప్ప విషయమని, టీడీపీ కుటుంబంలో ఉన్నందుకు గర్వపడుతున్నానన్నారు. మండలంలో మహానాడును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు చెప్పారు.

# కార్యకర్తల కుటుంబాలకు టీడీపీ భరోసా

**●రూ.5 లక్షల బీమా చెక్కులు అందజేసిన జీవీ ఆంజనేయులు**



వినుకొండ (చైతన్యరథం): నూజెండ్ల మండలం మూర్తిజాపురం గ్రామానికి చెందిన కొండమ్మ వజ్రగిరి, వినుకొండ మండలం పిట్టంబండ గ్రామానికి చెందిన జిర్రా తిరుపాల్ కుటుంబసభ్యులకు తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ ప్రమాద బీమా కింద ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కార్యకర్తల సంక్షేమానికి, వారి కుటుంబాల భద్రతకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తను తమ కుటుంబ సభ్యుడిగా భావిస్తామని, ఇలాంటి కష్టసమయాల్లో వారిని ఆదుకోవడమే కాకుండా భవిష్యత్తులోనూ అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అన్న నందమూరి తారక రామారావు ఆశయ సాధన దిశగా పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, ప్రతి కార్యకర్త సంక్షేమానికి పెద్దపీట వేసినప్పుడే పార్టీ ఆశయం నెరవేరుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలకు ధీమా కల్పించేలా ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టి, నిరంతరం వారి భద్రత గురించి ఆలోచించే ఘనత పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌కే దక్కుతుందని కొనియాడారు. అన్న ఎన్టీఆర్ జన్మదినోత్సవ వేళ పార్టీ కోసం ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తలను స్మరించుకుంటూ, వారి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని, ఈ మొత్తాన్ని బాధిత కుటుంబాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, కష్ట కాలంలో ధైర్యంగా ఉండాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు.

# కంచికచర్ల వర్చువల్ మహానాడులో ఉత్సాహంగా తెలుగు తమ్ముళ్లు

**●ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్న నేతలు.. సీనియర్ కార్యకర్తలకు ఘన సన్మానం**



కంచికచర్ల (చైతన్యరథం): కంచికచర్ల టౌన్ ఓసి క్లబ్ నందు క్లస్టర్-9 పరిధిలో నిర్వహించిన కంచికచర్ల మండల వర్చువల్ మహానాడు కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు ప్రజల ఆరాధ్య నేత స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మహానాడు వేడుకల సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని పార్టీ శ్రేణులతో ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో మాట్లాడిన తంగిరాల సౌమ్య తెలుగుదేశం పార్టీ విశిష్టతను, రాష్ట్ర అభివృద్ధిలో ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. పేదల సంక్షేమం, తెలుగు వారి ఆత్మగౌరవ పరిరక్షణ కోసం ఎన్టీఆర్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీ అభివృద్ధికి విశేషంగా సేవలందించిన సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, క్లస్టర్ యూనిట్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మహానాడుకు రూ.27 లక్షల విరాళం అందజేసిన చైర్మన్ మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా జరుగుతున్న ‘మహానాడు-2026’ కార్యక్రమానికి ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ రూ.27 లక్షల విరాళాన్ని అందజేశారు. పార్టీ అభివృద్ధి, మహానాడు విజయవంతం కోసం తన వంతు బాధ్యతగా ఈ విరాళం ఇచ్చారు. ప్రతి మహానాడుకు భారీగా విరాళాలు అందిస్తూ పార్టీకి వెన్నుదన్నుగా మోహనకృష్ణ నిలుస్తున్నారు. అంతకముందు ఒక మహానాడులో వాటర్ బాటిల్స్ పంపిణీ కోసం రూ.31 లక్షలు, మరో మహానాడుకు రూ.25 లక్షల విరాళాన్ని సమకూర్చారు. ఇప్పుడు మహానాడుకు రూ.27 లక్షలు ఆర్థిక సాయం అందించి పార్టీ పట్ల తనకున్న నిబద్ధతను మరోసారి చాటుకున్నారు.

చైతన్యరథం




# పండుగలా టీడీపీ హైబ్రిడ్ మహానాడు

ఒంగోలు (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హైబ్రిడ్ మహానాడు రెండో రోజు వేడుకలు ఒంగోలు నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో జరిగాయి. గురువారం ఒంగోలు నగరంలోని పరిధిలోని క్లస్టర్-3, కొత్తపట్నం మండలం లోని క్లస్టర్ -11, క్లస్టర్-12 డిజిటల్ సభా వేదికలకు స్థానిక శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ రావు ముఖ్య అతిథులుగా విచ్చేసి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ సరికొత్త డిజిటల్ పసుపు పండుగలో భాగస్వాములయ్యారు. యుగ పురుషుడు, తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకొని, ఆయా క్లస్టర్ల వేదికల వద్ద అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా ఎన్టీఆర్ జయంతి సంబరాల సంతోషాన్ని పంచుకుంటూ క్లస్టర్-3 వేదిక వద్ద విచ్చేసిన కూటమి శ్రేణులకు, కార్యకర్తలకు కేకు కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయంగా నిలిచిపోయారని, ఆయన ఆశయాల సాధన కోసమే చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తోందని కొనియాడారు. అనంతరం పార్టీ కోసం దశాబ్దాలుగా జెండా మోస్తూ, అంకితభావంతో పనిచేస్తున్న పలువురు సీనియర్ మరియు ఉత్తమ కార్యకర్తలను ఎమ్మెల్యే గారు, పరిశీలకులు శివప్రసాద్ గారు ప్రత్యేకంగా శాలువాలు కప్పి, ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని, వారి త్యాగాల వల్లే కూటమి చారిత్రాత్మక విజయం సాధించిందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ సీతారామయ్య, స్థానిక క్లస్టర్ ఇన్‌ఛార్జ్ లు, తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# స్వర్గీయ ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు

## రెండోరోజు మహానాడు వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తదితరులు

దర్శి (చైతన్యరథం): తాళ్లూరు మండల, క్లస్టర్ - 10 తూర్పు గంగవరం, గాలి వెంకటేశ్వర్లు కల్యాణ మండపంలో రెండో రోజు జరుగుతున్న డిజిటల్ మహానాడు వేడుకల్లో పాల్గొని, స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించన దర్శి టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, నియోజకవర్గ పరిశీలకులు రాఘవేంద్ర, ఈ సందర్భంగా డాక్టర్‌గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆశయాలను కార్యకర్తలకు వివరించారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మన ప్రభుత్వం అందిస్తున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని, సంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికీ చేరవేయడంలో మన కార్యకర్తలే ముందుండాలని అన్నారు. ఈ తాళ్లూరు మండల టీడీపీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర రెడ్డి, క్లస్టర్ రాచకొండ వెంకట్రావు, తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైసీపీ మాజీ కౌన్సిలర్లు టీడీపీలో చేరిక

రాయచోటి (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపాలిటీ 23వ వార్డు మాజీ కౌన్సిలర్ జానం రవీంద్రయాదవ్, 25వ వార్డు మాజీ కౌన్సిలర్ సయ్యద్ రియాజ్ వైసీపీని వీడారు. రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారికి మంత్రి పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని నాయకులు పేర్కొన్నారు. రాయచోటిలో టీడీపీ మరింత బలపడుతుందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పార్టీ పని చేస్తోందని మంత్రి తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో టీడీపీ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం ఉంటుందని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ... మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సేవా కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉండే విధానం మాకు ఎంతో నచ్చాయి. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న టీడీపీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# యర్రగొండపాలెంలో అంగరంగ వైభవంగా 2వ రోజు డిజిటల్ మహానాడు

## గజమాలతో ఎన్టీఆర్‌కు నివాళి అర్పించిన ఎరిక్షన్ బాబు, నాదెండ్ల బ్రహ్మం చౌదరి



యర్రగొండపాలెం (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ - 02 డిజిటల్ మహానాడు కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి గారు పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలోని నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మహానాడు ప్రసంగాన్ని స్క్రీన్‌లో వీక్షించారు.

కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్), సీనియర్ నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ల మల్లికార్జున, కో క్లస్టర్ ఇంచార్జ్ మల్లిపెద్ది రామకృష్ణ, యూనిట్ ఇంచార్జ్ తోట మహేష్ నాయుడు, గోళ్ళ సుబ్బారావు, కొత్తమాసు సుబ్రహ్మణ్యం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గిద్దలూరులో అట్టహాసంగా రెండవ రోజు మహానాడు వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

గిద్దలూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు వేడుకలు గిద్దలూరు నియోజకవర్గంలో ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన 10 క్లస్టర్లలో మహానాడు కార్యక్రమాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున నిర్వహించారు. 2 వ రోజు కూడా ప్రతి క్లస్టర్ లో పండుగ వాతావరణం నెలకొనగా, పార్టీ శ్రేణుల్లో అపార ఉత్సాహం కనిపించింది. ఈ సందర్భంగా పట్టణంలోని క్లస్టర్-9 తిరుమల కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన మహానాడు వేడుకలకు గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు 2 వ రోజుకూడా హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ముందుగా శ్రామిక , కుల వృత్తులు వారి యొక్క పనిముట్లు , తయారీ సామాగ్రి ని పరిశీలించి ప్రభుత్వం వారికి కల్పిస్తున్న సబ్సిడీ పథకాలు అమలు చేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే గారికి వివరించారు, వడ్రంగి , కొలిమి , వెదురు, ఇస్త్రీ , నాయబ్రంహ్మణ మొదలగు వాటిని శ్రామికులను ఆప్యాయంగా పలకరించి వారి కూటమి ప్రభుత్వం అందించే ఆర్థిక సాయంని అడిగి తెలుసుకున్నారు చీ= గారి జయంతి సందర్భంగా గౌ " ఎమ్మెల్యే గారు కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు తినిపించి విగ్రహం నకు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు వారి పట్ల తమ అంకితభావాన్ని వ్యక్తపరిచారు. మహానాడు వేడుకలలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు ప్రదర్శించిన దేశభక్తి, సామాజిక చైతన్య నృత్యాలు అందరినీ అలరించాయి. మహిళలు, యువత, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను మరింత కళకళలాడేలా చేశారు. తెలుగుదేశం పార్టీ పాటలకు కార్యకర్తలు , అభిమానులు నృత్యాలు చేస్తూ సభా ప్రాంగణాన్ని సందడిగా మార్చారు. డిజిటల్ మహానాడు నిర్వహణలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా నాయకులు, కార్యకర్తలు తిలకించారు. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి, యువత ఉపాధి, సంక్షేమ పథకాల అమలు, సాంకేతిక వినియోగం వంటి అంశాలపై సీఎం గారు చేసిన ప్రసంగం కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. అనంతరం ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు మాట్లాడుతూ, భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాంకేతికతను వినియోగిస్తూ డిజిటల్ మహానాడు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇంధన పొదుపు, సమయ నిర్వహణ, ప్రతి కార్యకర్తకు మహానాడు కార్యక్రమాలను చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. అన్ని క్లస్టర్లలో ఒకేసారి మహానాడు నిర్వహించడం ద్వారా గ్రామ స్థాయి కార్యకర్తల వరకు పార్టీ సిద్ధాంతాలు చేరుతున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు, నిరుద్యోగుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను ఎమ్మెల్యే వివరించారు. రాష్ట్ర అభివృద్ధి, పారదర్శక పాలన, పెట్టుబడుల ఆహ్వానం, యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మహానాడు కేవలం పార్టీ కార్యక్రమం మాత్రమే కాకుండా తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పే మహోత్సవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని మహానాడు వేడుకలను విజయవంతం చేశారు.




చైతన్యరథం

# తెలుగు జాతి నిండు గౌరవం ఎన్టీఆర్

## అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం (చైతన్యరథం): నగరంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆర్ట్స్ కళాశాల, జడ్పీ కార్యాలయం వద్ద భారీ స్థాయిలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ అబ్జర్వర్ దేవేంద్రప్ప, వందలాది మంది కార్యకర్తల నడుమ జైఎన్టీఆర్ నినాదాలతో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా నేతలు ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎన్టీఆర్ అనే మహానీయుదుని తెలుగు ప్రజలు ఎప్పటికీ మరులేరని ఎమ్మెల్యే దగ్గుపాటి పేర్కొన్నారు. ఆయన స్థాపించిన పార్టీ 44ఏళ్లుగా దిగ్విజయంగా సాగుతోంఅనేక సంక్షోభాలు, ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడి.. కోటి సభ్యత్వాల వరకు వెళ్లిందని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల కోసం ఆది నుండి అండగా నిలబడిందన్నారు. ఎన్టీఆర్ పంథాను కొనసాగిస్తూ.. పార్టీని చెక్కు చెదరకుండా అధినేత చంద్రబాబు నిలబెట్టారన్నారు. అదే బాటలో 3వ తరం నేత నారా లోకేష్ కొనసాగుతున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో స్త్రీలకు రక్షణ లేదన్నారు. ఎటు చూసినా మానభంగాలు, హత్యలే నన్నారు. మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక పరిస్థితిని మార్చి వేశారున్నారు. 24నెలల్లో 25లక్షల కోట్ల పెట్టుబడులు, 20లక్షల ఉద్యోగాలు తెచ్చారన్నారు. అనంతపురం జిల్లా వంటి ప్రాంతంలో యుద్ధ విమానాల పరిశ్రమను తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో తామంతా ముందుకు నడుస్తామన్నారు. కరవు సీమకు కృష్ణజాలలు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ దేనని జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు నగరి, రాయలసీమ థర్మల్ ప్రాజెక్టు తీసుకొచ్చింది ఎన్టీఆరేనని గుర్తు చేశారు. 44ఏళ్లలో అనేక సంక్షోభాలను ఎదుర్కొంటూ సంక్షేమాన్ని అమలు చేస్తోందన్నారు. ఎన్టీఆర్ తర్వాత చంద్రబాబు, ఆ తర్వాత నారా లోకేష్, అదే బాటలో పని చేస్తున్నారుఆయన ఏ క్షణాన పార్టీ పెట్టారో కానీ.. 23ఏళ్లు పార్టీ అధికారంలో ఉందిఅధికారంలో ఉన్నా లేకున్నా.. ప్రజల కోసమే పని చేసే పార్టీ టీడీపీ అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు అన్నారు. ఆయన వలనే ఎంతో మందికి రాజకీయంగా పదవులు వచ్చాయన్నారు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ ఉండాలన్న ఉద్దేశ్యంతో పని చేశారన్నారు. ఆ మహానీయుని కీర్తి ఎక్కడ తగ్గకుండా పని చేస్తామని పూల నాగరాజు అన్నారు. తెలుగువారి ఖ్యాతి, విఖ్యాతి, ఆరాధ్య దైవం ఎన్టీఆర్ అని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. ఆయన మరణించి 3దశాబ్దాలైనా తెలుగు ప్రజలు ఆరాధిస్తున్నారు44ఏళ్ల పాటు పార్టీ దిగ్విజయంగా కొనసాగుతోందంటే అది ఆయన చలువే అనేక సంక్షేభాలు, ఆటు పోట్లు ఎదుర్కొన్నా చంద్రబాబు పార్టీని నిలిపారన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని ఎంపీ పేర్కొన్నారు.





ధర్మవరం పట్టణంలో టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో మహానాడు వేడుకల దృశ్యాలు






## ఆదోనీలో ఆనందోత్సాహాల మధ్య మహానాడు వేడుకలు



ఆదోని (చైతన్యరథం): నియోజకవర్గంలో రెండవ రోజు డిజిటల్ మహానాడు కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో 10 క్లస్టర్లలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆదోని నియోజకవర్గంలోని 2వ క్లస్టర్‌లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతిని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోలినేని సూర్యనారాయణ, యువ నాయకులు మారుతీ నాయుడు, ఏసీ శ్రీకాంత్ రెడ్డి, బసాపురం రామస్వామి, క్లస్టర్-2 ఇంచార్జ్ బసవరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి వెంకటేష్ చౌదరి, మాధురి వీరేష్, లోక్నాథ్ రెడ్డి, నాగనాతనహళ్లి సుబ్బారెడ్డి, సంతేకొల్లూరు మల్లికార్జున, రాము గులెప్ప, నాననాపురం శేఖర్, ధనాపురం రఘు, శేషన్న మల్లికార్జున, శ్రీరామ్, బసాపురం సుధాకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ క్లస్టర్, బూత్ యూనిట్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రెండవ రోజు మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చదువులతోపాటూ క్రీడల్లోనూ రాణించాలి

కర్నూలు (చైతన్యరథం): విద్యార్థులు చదువుతో పాటు కళలు, క్రీడారంగాల్లో ప్రవేశం ఉంటే వారి సర్వతోముఖాభివృద్ధికి ఆస్కారం ఏర్పడుతుందని టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు కళారత్న పత్తి ఓబులయ్య అన్నారు. బుధవారం రాత్రి నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో కర్నూలులోని సిద్ధేంద్రయోగి కూచిపూడి నృత్య శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం కళాక్షేత్రంలో ఏర్పా టు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పత్తి ఓబు లయ్య మాట్లాడుతూ తెలుగు వారి కీర్తిని ఖండాంతరాలు చాటిన ఘనత కూచిపూడి నృత్యానికి దక్కుతుందని అన్నారు. వేసవిలో విద్యార్థులు సమ యం వృథా చేసుకోకుండా, నృత్య శిక్షణల్లో తర్ఫీదు పొందడం అభినం దనీయమన్నారు. శిక్షణ పూర్తి చేసినవారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాక్షేత్రం కార్యదర్శి సి. యాగంటీశ్వరప్ప, ఇతర ప్రతిని ధులు మహమ్మద్ మియా, జీవీ శ్రీనివాసరెడ్డి, కేవీ రమణ, పీపీ గురు మూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణలు పూర్తి చేసుకున్న చిన్నారులు ప్రదర్శించిన నృత్యాంశాలు ఆకట్టుకున్నాయి.



అనంతపురం (చైతన్యరథం): ఎన్టీఆర్ ఆశయాల సాధనకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు అన్నారు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు,

## పేదవాడికి కూడు, గూడు, గుడ్డ కల్పించిన మహోన్నతుడు ఎన్టీఆర్

స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా అనంతపురం నగరంలో ఘనంగా నివాళి కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని జడ్పీ కార్యాలయం, ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు, అలాగే జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించి, సామాన్యుడిని అధికార కేంద్రానికి చేర్చిన మహోన్నత నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాల వల్లనే ఎంతో మంది సామాన్యులకు రాజకీయంగా గుర్తింపు, పదవులు లభించాయని అన్నారు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అందాలనే మహత్తర సంకల్పంతో ఎన్టీఆర్ పాలన సాగించారని గుర్తు చేశారు. అదే అభివృద్ధి, సంక్షేమ మార్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఆ దిశగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ చూపిన సిద్ధాంతాలు, విలువలు, ప్రజాసేవా స్ఫూర్తి ఎక్కడా తగ్గకుండా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని, ఆయన ఆశయాల సాధనకే పార్టీ కట్టుబడి ఉందని పూల నాగరాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు.




# వాడవాడలా మహానాయకుడి జయంతి... శ్రేణుల ఘన నివాళులు


వేమూరులో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న శ్రేణులు


రాప్తాడులో ఎన్టీఆర్‌కు ఎమ్మెల్యే సునీత నివాళి



పెదకూరపాడులో ఎన్టీఆర్‌కు నివాళులు


యర్రగొండపాలెంలో ఎన్టీఆర్‌కు శ్రేణుల నివాళి


గుంటూరులో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు


ప్రత్తిపాడులో ఎన్టీఆర్‌కు ఎమ్మెల్యే బూర్ల నివాళి


బాపట్లలో ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే నివాళి


మార్కాపురంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కందుల


మంత్రాలయంలో ఎన్టీఆర్‌కు నివాళి


నెల్లూరులో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీ వేమిరెడ్డి



విజయవాడ తూర్పులో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న చిత్రం


ఆలూరు మహానాడు వేడుకల్లో ఎమ్మెల్యే గుమ్మనూరు


సత్తెనపల్లిలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కన్నా



కాకినాడలో ఎన్టీఆర్‌కు ఓ మహిళ నివాళి


విజయవాడలో నివాళులర్పిస్తున్న బుద్ధావెంకన్న


దర్శిలో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న గొట్టిపాటి లక్ష్మి


ధర్మవరంలో టీడీపీ నేత పరిటాల శ్రీరాం నివాళి


కళ్యాణదుర్గంలో నివాళులర్పిస్తున్న శ్రేణులు


శింగనమలలో ఎన్టీఆర్‌కు నివాళి


చింతలపూడిలో ఎన్టీఆర్‌కు ఘన నివాళి


అనంతపురంలో ఎన్టీఆర్‌కు నివాళి


కర్నూలులో ఎంపీ బస్తిపాటి కేక్ కట్ చేస్తున్న చిత్రం


పుట్టపర్తిలో ఎమ్మెల్యే పల్లె ఆధ్వర్యంలో నివాళి


చీరాలలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

## ఖండాంతరాలు దాటినా...

# పసుపు జెండా మా గుండెల్లోనే

### ఉత్తర అమెరికాలో ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జయరాం కోమటి

### వర్చువల్ విధానంలో మహానాడులో ప్రసంగం



**కాలిఫోర్నియా:** ఈనాడు అమెరికాలో దాదాపు 1.3 మిలియన్ల (13 లక్షల) మంది తెలుగువారు సగర్వంగా జీవిస్తున్నారు అంటే దానికి కారణం నారా చంద్రబాబునాయుడే అని ఉత్తర అమెరికాలో ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జయరాం కోమటి అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచి హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు రెండో రోజైన గురువారం ఉత్సాహంగా జరిగింది. ఇందులో భాగంగా "సామాజిక సంక్షేమంలో ఎన్నారై టీడీపీ పాత్ర" తీర్మానంపై జయరాం ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు ఐటీ రంగంలో చంద్రబాబు తీసుకు వచ్చిన దూరదృష్టి, విప్లవాత్మక సంస్కరణల వల్లే ఈరోజు ఇంతమంది తెలుగువారు అమెరికాలో స్థిరపడి, ఉన్నత స్థానాల్లో రాణించగలుగుతున్నారు. అమెరికా క్యాపిటా పెర్ ఇన్‌కమ్ యావరేజ్ కంటే రెండు, మూడు రెట్లు ఎక్కువ సంపాదించుకునే విధంగా మన తెలుగువారు ఉన్నారంటే అందుకు కారణమైన చంద్రబాబుకు తెలుగు జాతి ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. ఉమ్మడి రాష్ట్రం ప్రగతి కోసం, తెలుగు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన ఏకైక నాయకుడు చంద్రబాబు అన్నారు. దేశంలో ఆయనలాంటి నాయకుడు మరెక్కడా లేరన్నారు. అటువంటి నాయకుడు దొరకడం ఆంధ్రప్రదేశ్ ప్రజల సుకృతమన్నారు. మేము నాలుగు దశాబ్దాలుగా అమెరికాలో వున్నా ఫిజికల్ ఎడ్రస్ మాత్రమే ఇక్కడుంది. కానీ ఎన్నారైల మనసు మాత్రం ఆంధ్రప్రదేశ్, భారతదేశంపైనే ఉందన్నారు. టీడీపీ అధినాయకత్వం ఏ పిలుపునిచ్చినా ప్రవాసాంధ్రులు సైనికుల్లా పనిచేసే వారని, మొదటి స్పందన, మద్దతు ఎన్నారై టీడీపీ నుంచే ప్రారంభమయ్యేదని గర్వంగా చెప్పారు. అమరావతి ఉద్యమం, అమరావతి లీగల్ ఫండ్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారన్నారు. చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు మొట్టమొదట గళమెత్తింది టీడీపీ ఎన్నారైలేనని గుర్తు చేశారు. ఏపీలో వున్న తెలుగుదేశం కార్యకర్తలు ఎంత ముఖ్యమో, ఎన్నారై టీడీపీ కార్యకర్తలు కూడా అంతే ముఖ్యమన్నారు. అమెరికాలో ఉంటున్న తామంతా 24 గంటలూ టీడీపీ శ్రేయస్సు, రాష్ట్ర భవిష్యత్తు కోసమే ఆలోచిస్తూ ఉంటామన్నారు. 'సమాజమే దేవాలయం–పేదలే దేవుళ్లు' నినాదంతో అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీకి 40ఏళ్లు నాయకత్వం వహించి ముందుకు తీసుకెళ్లిన చంద్రబాబుకి కృతజ్ఞతలు చెప్పారు. తాత, తండ్రి అడుగుజాడల్లో నడిచి 'యువ గళం' పేరుతో ప్రజల్లోకి వెళ్లి ఈరోజు యువ నాయకుడిగా ఎదిగిన నారా లోకేష్ తమకు గర్వకారణమన్నారు. రానున్న 40ఏళ్లు ఆయన నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడుతుందనడంలో ఏమాత్రం సందేహం లేదన్నారు. అమెరికాలో టీడీపీకి ఎంతో ఆదరణ ఉందన్నారు. చంద్రబాబు విదేశాల్లో తిరిగి పెట్టుబడులు తెచ్చి రాష్ట్రాభివృద్ధికి ఎంతో పాటుపడ్డారన్నారు. నేడు యువ నేత లోకేష్ టెక్నాలజీని ఉపయోగించుకుని కొన్ని లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చారన్నారు. అనకాపల్లిలో ఆర్సెల్లార్ స్టీల్ ప్లాంటును తెచ్చిన శక్తిమంతుడని, ఆయన నాయకత్వంలో పార్టీకి ఎటువంటి ఢోకా ఉండదన్నారు. ఏపీఎన్ఆర్‌టీ సొసైటీ స్థాపించి ఎన్ఆర్ఐలకు ఎన్నో సేవలందిస్తున్నారన్నారు. అంతేగాక తమలో ఎంతోమందికి చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించి ఎన్ఆర్ఐలను గౌరవించారన్నారు. తమలో ఒకడైన పెమ్మసాని చంద్రశేఖర్‌ను ఎంపీగా చేయడమే కాక కేంద్ర మంత్రి పదవి ఇవ్వడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమైందన్నారు. ఖండాంతరాలు దాటినా పసుపు జెండా మా గుండెల్లోనే ఉందని, పార్టీ శ్రేయస్సు కోసం నిరంతరం పని చేస్తామని చెప్పారు. అధిక సంఖ్యలో ఎన్ఆర్ఐలు వర్చువల్ విధానంలో మహానాడును వీక్షించి జై ఎన్టీఆర్, జై చంద్రబాబు, జై లోకేష్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.




## రేపు డల్లాస్‌లో జయరాం కోమటి

# ఆత్మీయ అభినందన సభ

**డల్లాస్:** ఉత్తర అమెరికాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన ప్రవాసాంధ్రుల వారధి, తెలుగుదేశం పార్టీ శ్రేయోభిలాషి జయరాం కోమటి ఆత్మీయ అభినందన సభ నిర్వహించనున్నారు. 'ఎన్నారై టీడీపీ డల్లాస్' ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక ఆత్మీయ కలయిక జరగనుంది. ఏపీ ప్రభుత్వంలో ప్రతిష్టాత్మక బాధ్యతలు స్వీకరించినందుకు డల్లాస్‌లోని టీడీపీ కార్యకర్తలు, అభిమానులు, తెలుగు సమాజం కలిసి ఈ వేడుక నిర్వహించబోతున్నారు.

తేదీ: మే 30, శనివారం

సమయం: సాయంత్రం 06.30 గంటల నుంచి

వేదిక: ప్రిజం ఎట్ లాస్ కోలినాస్ (Prism At Las Colinas), 350E Royal Lane, Suite 123, Irving, TX 75039.

'డల్లాస్ తెలుగు కమ్యూనిటీ' సౌజన్యంతో ఎన్నారై టీడీపీ డల్లాస్ ఈ సభ నిర్వహిస్తోంది. ఈ ఆత్మీయ అభినందన సభకు డల్లాస్, పరిసర ప్రాంతాల్లోని టీడీపీ కార్యకర్తలు, అభిమానులు, ఎన్ఆర్ఐలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎన్నారై టీడీపీ డల్లాస్ విభాగం ఆహ్వానం పలుకుతోంది.





## ఖతార్‌లో ఉత్సాహంగా

# పసుపు పండుగ

**దోహా (ఖతార్):** తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన మహానాడు ఖతార్‌లోని ఎంబీఆర్‌సీ వేదికపై వేడుకగా జరిగింది. గొట్టిపాటి రమణయ్య నాయకత్వంలో పసుపు పండుగ ఉత్సాహంగా సాగింది. ముఖ్య అతిథులుగా హాజరైన పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, భారతీయం సత్యవేణి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలుగు జాతి గౌరవం నందమూరి తారకరామారావు ఆశయాలు, తెలుగుదేశం పార్టీ చరిత్ర, ప్రవాసాంధ్రుల సేవా భావాలపై వారు ప్రసంగించి అందరినీ ఉత్తేజపరిచారు. మహానాడు సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన పిల్లలకు బహుమతులు, మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. పిల్లల ప్రతిభను ప్రోత్సహించడం ఎంతో ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. సామాజిక సేవలో భాగంగా నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. అనేక మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు. రక్తదాతలకు నిర్వాహకులు సర్టిఫికెట్లు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. మహానాడు రెండో రోజు కార్యక్రమాలను ఖతార్ సభ్యులు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. విదేశాల్లో ఉన్నప్పటికీ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలతో పాటు టీడీపీ కుటుంబంతో తమ అనుబంధాన్ని కొనసాగిస్తున్నామని సభ్యులు చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ గొట్టిపాటి రమణయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి సేవ, సాంస్కృతిక కార్యక్రమాలను భవిష్యత్తులో మరిన్ని జరుపుతామని నిర్వాహకులు చెప్పారు. ఖతార్‌లో నివసిస్తున్న తెలుగు కుటుంబాలు, యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







# ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామా

## కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం

కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో కలిసి ఆయన లోక్‌భవన్‌కు వెళ్లి.. తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. అయితే ఆ సమయంలో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ అందుబాటులో లేకపోవడంతో.. ఆయన కార్యదర్శికి లేఖ అందజేశారు సిద్ధరామయ్య. గవర్నర్ బెంగళూరుకు తిరిగి వచ్చిన తర్వాత రాజీనామాపై అధికారిక నిర్ణయం తీసుకోనున్నట్లు లోక్‌భవన్ వర్గాలు వెల్లడించాయి.

రాజీనామా అనంతరం మీడియాతో మాట్లాడిన సిద్ధరామయ్య.. పార్టీ అధిష్ఠానం సూచనల మేరకే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు, పార్టీ ఐక్యత దృష్ట్యా పదవి నుంచి తప్పుకుంటున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు అసెంబ్లీలో స్పష్టమైన మెజార్టీ ఉందని రాజ్యాంగబద్ధంగా కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు. ముఖ్యమంత్రిగా తనకు సహకరించిన ప్రజలు, పార్టీ నాయకులు, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, ఎంపీ రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు సిద్ధరామయ్య. ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఈడీ అధికారులపై దాడి కేసులో 8 మంది అరెస్టు



## కేరళం రాష్ట్ర పోలీస్ చీఫ్ ఎ చంద్రశేఖర్ వెల్లడి

కేరళం మాజీ సీఎం పినరయి విజయన్ నివాసంలో ఈడీ రెయిడ్స్ సందర్భంగా అధికారులపై దాడికి యత్నించిన 8 మందిని అరెస్టు చేశామని రాష్ట్ర పోలీస్ చీఫ్ ఎ. చంద్రశేఖర్ గురువారం తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఇతర నిందితులను ఇప్పటికే గుర్తించామని కూడా తెలిపారు. హోం మంత్రి రమేశ్ చెన్నితాలతో సమావేశం అనంతరం ఆయన ఈ వివరాలు వెల్లడించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని హోం మంత్రి ఆదేశించారని అన్నారు. బుధవారం ఈడీ రెయిడ్స్ గురించి తెలియగానే భారీ స్థాయిలో పోలీసులను పంపించామని కూడా పోలీస్ చీఫ్ తెలిపారు. 'తాము వస్తున్నట్టు ఈడీ అధికారులు ముందుగా మాకు చెప్పలేదు. కానీ ఆపరేషన్ మొదలవగానే మేము భద్రత కోసం సెక్యూరిటీని పంపించాము' అని తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకూ కేరళ పోలీసులు దాదాపు 300 మందిపై కేసులు పెట్టారు. అనుమతిలేకుండా గుమిగూడటం, ప్రభుత్వ అధికారులపై దాడి, అక్రమ నిర్బంధం, హత్యాయత్నం తదితర అభియోగాలతో కేసులు నమోదు చేశారు. మ్యూజియమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ ప్రకారం, ఈడీ అధికారులపై నిందితులు కర్రలతో దాడి చేశారు. ఈ క్రమంలో ఒక అధికారి చేయికి గాయమైంది. ఈడీ వాహనం అద్దాలు పగిలిపోయాయి. ఈ దాడిలో కారు డ్రైవర్ కూడా గాయపడ్డారు. పరిస్థితి అదుపు చేసేందుకు ప్రయత్నించిన కేరళ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ పోలీసులను కూడా నిరసనకారులు టార్గెట్ చేశారు. నిరసన కారుల వల్ల దాదాపు రూ.3 లక్షల మేర నష్టం జరిగినట్టు తెలుస్తోంది. సీఎంఆర్ఎల్ మనీలాండరింగ్ కేసుకు సంబంధించి మాజీ సీఎం పినరయి విజయన్, ఆయన కుటుంబసభ్యుల ఇళ్లల్లో ఈడీ బుధవారం ఈ సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే.

# తప్పుల తడకగా సీబీఎస్ఈ మూల్యాంకనం

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రకటన

సీబీఎస్ఈ ఫలితాలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక ప్రకటన చేశారు. సీబీఎస్ఈ మూల్యాంకనంలో తప్పులు దొర్లినట్టు అంగీకరించారు. ఆ తప్పులకు తానే బాధ్యత వహిస్తున్నానని ధర్మేంద్ర ప్రకటించారు. సీబీఎస్ఈ 12వ తరగతి పత్రాల రీ వాల్యుయేషన్‌కు ఆదేశించారు. విద్యార్థులెవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ఓఎస్ఎమ్ విధానంలో లోపాలున్నాయని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాలు, రీవాల్యుయేషన్ ప్రక్రియలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ ఏడాది సీబీఎస్ఈ ప్రవేశపెట్టిన ఆన్‌స్క్రీన్ మార్కింగ్ విధానంలో తలెత్తిన సాంకేతిక లోపాల కారణంగా విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారు. పరీక్షలు రాసిన 17లక్షల మంది విద్యార్థుల్లో ఏకంగా 4,04,319 మంది తమకు సంబంధించిన జవాబు పత్రాల స్కాన్ కాపీల కోసం దరఖాస్తు చేసుకున్నారు. జవాబు పత్రాల స్కాన్ కాపీల్లో చాలా వరకు పత్రాలు అస్పష్టంగా (బ్లర్) కనిపిస్తుండగా.. మరి కొంతమంది విద్యార్థులకు ఏకంగా వేరొకరి జవాబు పత్రాలు దర్శనమిస్తున్నాయి.

# రాజస్థాన్‌లో పెనువిషాదం

## కారులో మంటలు చెలరేగి నలుగురు సజీవ దహనం

రాజస్థాన్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. కారులో మంటలు చెలరేగిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అజ్మీర్ జిల్లాలోని శ్రీ రామ్‌పుర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామ్‌సింగ్ చౌదరీ తల్లి పుశీ దేవి అనారోగ్యానికి గురైంది. పుశీ దేవి ఛాతిలో నొప్పితో బాధపడుతుండటంతో రామ్‌సింగ్ ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లడానికి సిద్ధమయ్యాడు. భార్య సూర్యాజన్ దేవి, మేనకోడలు మహిమాతో కారులో ఆస్పత్రికి బయలుదేరాడు. ఉదయం 5.30 గంటల ప్రాంతంలో కారు ఇంటినుంచి బయలుదేరింది. అయితే, శ్రీ రామ్‌పుర దగ్గర ఊహించని దారుణం చోటుచేసుకుంది. కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కారులో ఉన్న వారు బయటకు వచ్చే అవకాశం లేకుండా క్షణాల్లో కారు మొత్తాన్ని మంటలు చుట్టుముట్టాయి. కారు డోర్లు తెరుచుకోకపోవటంతో రామ్‌సింగ్, సూర్యాజన్ దేవి, మహిమా లోపల చిక్కుకుపోయారు. మంటల్లో కాలి బూడిద అయ్యారు. అయితే, పుశీ దేవి మాత్రం కారు నుంచి తప్పించుకుని బయటకు వచ్చింది. అప్పటికే ఆమె శరీరం 60 శాతం కాలిపోయింది. తీవ్రమైన కాలిన గాయాల కారణంగా ఆమె ప్రాణాలు కోల్పోయింది. కారు మంటల్లో కాలిపోవటం గుర్తించిన స్థానికులు హుటాహుటిన కారు దగ్గరకు చేరుకున్నారు. మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటల్ని ఆర్పేశారు. పోలీసులు నాలుగు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# అంత్యోదయ ఎక్స్‌ప్రెస్ రైలులో అగ్నిప్రమాదం

## మధుబని రైల్వే స్టేషన్ ప్రాంగణంలో హాహాకారాలు

మధుబని రైల్వే స్టేషన్‌లో గురువారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. జయనగర్-ఉద్నా అంత్యోదయ ఎక్స్‌ప్రెస్ రైలు అగ్నిప్రమాదానికి గురైంది. ఓ ఖాళీ బోగీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే బోగీ మొత్తం మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. ప్లాట్‌ఫామ్ నంబర్-3పై షంటింగ్ పనుల నిమిత్తం రైలు నిలిచి ఉన్న సమయంలో ప్రమాదం జరిగింది. దీంతో అధికారులు, ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మధుబని రైల్వే స్టేషన్ ప్రాంగణంలో భయాందోళనలు నెలకొన్నాయి. రైల్వే సిబ్బంది వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సుమారు పది అగ్నిమాపక వాహనాలు రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాయి. గంటపాటు శ్రమించి వారు మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంపై సమస్తిపూర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ జ్యోతి ప్రకాశ్ మిశ్రా స్పందించారు. ఈ ఘటనలో అసాంఘిక శక్తుల ప్రమేయంపైనా ఆరా తీస్తున్నట్లు జ్యోతి ప్రకాశ్ మిశ్రా చెప్పారు.

# తెలుగు రాష్ట్రాల్లో మిన్నంటిన బక్రీద్ ప్రార్థనలు

త్యాగానికి ప్రతీకగా నిలిచే ఈద్-ఉల్-అజ్హా (బక్రీద్) పండుగను దేశవ్యాప్తంగా ముస్లింలు ఇవాళ (గురువారం) అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకుంటున్నారు. ఉదయాన్నే మసీదులు, ఈద్గాలకు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) నిర్వహించారు. దేశంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసులు, స్థానిక యంత్రాంగాలు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాయి. ఢిల్లీలోని చరిత్రాత్మక జామా మసీదు, ఫతేపురి మసీదులతో పాటు ప్రధాన ఈద్గాల వద్ద వేలాది మంది నమాజ్ చేశారు. ప్రార్థనల అనంతరం భక్తులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఢిల్లీ జాయింట్ పోలీస్ కమిషనర్ మధుర్ వర్మ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ.. ఇప్పటివరకు పండుగ వేడుకలు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా అత్యంత ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు.

ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో హిందూ-ముస్లింల మధ్య ఉన్న శతాబ్దాల నాటి మత సామరస్యం మరోసారి కనిపించింది. ఇక్కడి ఒక స్థానిక దేవాలయం, ఈద్గా ఒకే ఉమ్మడి గోడను పంచుకుంటున్నాయి. ఆలయ నిర్వాహకుడు ఓం ప్రకాష్ మాట్లాడుతూ.. 'తరతరాలుగా ఇక్కడ హిందూ, ముస్లింలు ఎంతో సామరస్యంగా జీవిస్తున్నారు. ఒకవైపు ఆలయంలో పూజలు, మరోవైపు ఈద్గాలో నమాజ్ ఎలాంటి వివాదాలు లేకుండా ప్రశాంతంగా జరుగుతాయి' అని పేర్కొన్నారు. రాజస్థాన్: అజ్మీర్‌లోని ప్రపంచ ప్రసిద్ధ ఖ్వాజా గరీబ్ నవాజ్ దర్గాలో ఈ తెల్లవారుజామున 'జన్నతీ దర్వాజా'ను తెరిచారు. ఈ ప్రత్యేక



సందర్భంలో ప్రార్థనలు చేయడానికి దేశం నలుమూలల నుంచి రికార్డు స్థాయిలో భక్తులు తరలివచ్చారు. పశ్చిమ బెంగాల్: చందన్‌నగర్ పోలీస్ కమిషనర్ సునీల్ కుమార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలో ప్రశాంతత కోసం రాపిడ్ యాక్షన్ ఫోర్స్, ఎమర్జెన్సీ ఫస్ట్ రెస్పాన్స్ బృందాలతో పాటు 12 కంపెనీల సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ బలగాలను మోహరించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో కాకుండా నిర్దేశిత ప్రాంతాల్లోనే ఖుర్బానీలు నిర్వహించేలా, మాంసం పంపిణీ చేసేలా కమ్యూనిటీ నాయకులతో 22 సమన్వయ సమావేశాలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. త్యాగానికి, భక్తికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ వేడుకలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. ఈ ఉదయాన్నే ముస్లింలు సాంప్రదాయ దుస్తులు ధరించి స్థానిక మసీదులు, ఈద్గాలకు భారీగా తరలివచ్చారు. హైదరాబాద్‌లోని చారిత్రాత్మక మక్కా మసీదు, మీర్‌ఆలం ఈద్గా, సికింద్రాబాద్ ఈద్గా తదితర ప్రాంతాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఏపీలోని విజయవాడ, కర్నూలు, గుంటూరు, కడప వంటి ప్రధాన నగరాల్లోని ఈద్గాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మత గురువులు (ఇమామ్‌లు) ప్రత్యేక ప్రార్థనలు చేయించి, పండుగ విశిష్టతను, ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని వివరించారు. తెలుగు రాష్ట్రాల్లో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక దువా చేశారు. పండుగ సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో మత సామరస్యం ఉట్టిపడింది. ముస్లిం సోదరులకు హిందూ బంధువులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నమాజ్ పూర్తయిన తర్వాత ముస్లింలు తమ ఇళ్లలో సాంప్రదాయబద్ధంగా 'ఖుర్బానీ' (బలి) ఇచ్చి, ఆ మాంసాన్ని మూడు భాగాలుగా చేసి బంధువులకు, మిత్రులకు, పేదలకు పంపిణీ చేశారు.

# ఉక్రెయిన్‌తో యుద్ధం

## 5లక్షలమంది రష్యా సైనికుల మృతి



రష్యా-ఉక్రెయిన్ మధ్య నాలుగేళ్లుగా కొనసాగుతోన్న యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలో కొన్ని సంచలన గణాంకాలు వెలుగులోకి వచ్చాయి. 2022 నుంచి జరుగుతోన్న ఘర్షణల్లో రష్యాకు సైనికపరంగా భారీ నష్టం వాటిల్లినట్టు కనిపిస్తోంది.

ఈ పోరులో 5 లక్షలమంది మాస్కో సైనికులు ప్రాణాలు కోల్పోయారని బ్రిటన్ నిఘా వర్గాలు అంచనావేశాయి. మరోవైపు, యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి తాము 55 వేలమంది సైనికులను కోల్పోయినట్టు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఈ ఫిబ్రవరిలో వెల్లడించారు. ఇరువైపులా ప్రాణనష్టం భారీగానే ఉన్నా.. రెండు దేశాలు వాస్తవ లెక్కలను వెల్లడించట్లేదనే ఆరోపణలున్నాయి. గత నాలుగేళ్లుగా డాన్బాస్ ప్రాంతంలోని ఉక్రెయిన్ స్థావరాలపై దాడులకోసం రష్యా తన సైనికులను దశలవారీగా మోహరించింది. కొత్తగా చేరిన సైనికులు, జైళ్లనుంచి నియమించుకున్నవారు ఈ ఘర్షణల్లో పాల్గొన్నారు. వారికి సరైన శిక్షణ లేకపోవడం.. యుద్ధరంగంలో భారీగా ప్రాణనష్టానికి దారితీస్తున్నట్లు కనిపిస్తోంది. మరోవైపు, అమెరికా, దాని మిత్రదేశాలు సరఫరా చేసే క్షిపణి వ్యవస్థలు, ఫిరంగి, అధునాతన డ్రోన్లను ఉక్రెయిన్ ఉపయోగిస్తోంది. కమాండ్ పోస్టులు, సైనిక సమూహాలు లక్ష్యంగా జెలెన్ స్కీ సైన్యం దాడులు చేస్తోంది. దాంతో ఈ నష్టం మరింత పెరిగిందనే అంచనాలున్నాయి. ఈ దాడులను ఎదుర్కొనేలా రష్యా సుశిక్షితులైన సైనికులను నియమించుకోలేకపోతోందని, విధుల్లో ఉన్నవారిని కాపాడుకునేలా ఎలాంటి రక్షణకవచాలను సమీకరించలేకపోతోందని యూకే నిఘా వర్గాలు అంచనా వేశాయి. ఈ కారణాలే రష్యాను దెబ్బతీస్తున్నట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే. ఆర్మీలో యువతను చేర్చుకునేందుకు రష్యా ప్రభుత్వం వారికి పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ప్రకటిస్తోంది. ఇందులో భాగంగా రక్షణశాఖతో ఒప్పందం కుదుర్చుకునే వారికి, వారి కుటుంబాలకు ఉండే రుణాల్లో 10 మిలియన్ రూబుల్స్ (సుమారు రూ.1.33కోట్లు) వరకు మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. కొత్తగా సైన్యంలో చేరాలనుకునే వారు కనీసం ఏడాదిపాటు కొనసాగుతానని హామీ ఇవ్వాల్సి ఉంటుందని, ఇందుకు సంబంధించిన నిర్ణయంపై అధ్యక్షుడు పుతిన్ సంతకం చేసినట్లు వార్తలు వచ్చాయి.

## ఎట్టకేలకు సౌదీనుంచి భారత్‌కు..

# 20యేళ్లు జైలు జీవితం తరువాత విముక్తి



ఓ కేసులో 20 ఏళ్లుగా సౌదీ జైల్లో శిక్ష అనుభవిస్తున్న ఓ భారతీయుడికి ఎట్టకేలకు విముక్తి లభించింది. మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ యువకుడికి అక్కడి ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించింది. ఆయన నేడు స్వదేశానికి చేరుకున్నట్టు సౌదీలోని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. కేరళలోని కొయకాడ్‌కు చెందిన అబ్దుల్ రహీమ్ 2006లో సౌదీ అరేబియాకు వెళ్లాడు. ఓ ఇంట్లో కారు డ్రైవర్‌గా చేరాడు. అక్కడేవున్న 15 ఏళ్ల దివ్యాంగ బాలుడికి కేర్ టేకర్‌గానూ ఉండేవాడు. అప్పటికే ఆ బాలుడు ప్రత్యేక పరికరం సాయంతో శ్వాస తీసుకునేవాడు. ఓరోజు కారులో వెళ్తున్న సమయంలో బాలుడు గొడవ చేశాడు. దీంతో అతడిని సముదాయించే క్రమంలో ప్రత్యేక పరికరానికి రహీమ్ చేయి తాకడంతో అది ఊడిపోయింది. దీంతో బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ కేసులో అబ్దుల్ రహీమ్ హత్య కేసు నమోదైంది. అది ప్రమాదవశాత్తు జరిగిందని వాదించినప్పటికీ.. స్థానిక న్యాయస్థానం అతడికి మరణ శిక్ష విధించింది. దీనిని 2022లో అప్పీలు కోర్టు సమర్థించింది. సుప్రీం కోర్టు కూడా కింది కోర్టుల నిర్ణయానికి ఆమోదం తెలిపింది. చివరకు బ్లడ్‌మనీ పైనే ఆశలు మిగిలాయి. ఈ కేసును మానవతా కోణంలో చూడాలని స్థానికంగా పెద్దఎత్తున ప్రచారం జరిగింది. భారత్ కూడా దౌత్యపరంగా సంప్రదింపులు జరిపింది. ప్రవాస భారతీయ సంఘాలు కూడా తోడ్పాటు అందించాయి. బ్లడ్‌మనీ ఇచ్చేందుకు క్రౌడ్ ఫండింగ్ ద్వారా విరాళాలు సేకరించాయి. చివరకు 2024లో బాధిత కుటుంబం బ్లడ్‌మనీకి అంగీకరించింది. దీంతో సౌదీ ప్రభుత్వం అబ్దుల్ రహీంకు క్షమాభిక్ష ప్రసాదించింది. అప్పటికే అతడు 20 ఏళ్లు జైలు శిక్ష అనుభవించాడు. ఈ కేసులో బాధిత కుటుంబీకులు 1.5 మిలియన్ సౌదీ రియాల్స్ (సుమారు రూ.34 కోట్లు) పరిహారం తీసుకునేందుకు అంగీకరించినట్టు సమాచారం. ఈ న్యాయ ప్రక్రియలో సాయం అందించిన సౌదీ అధికారులు, భారతీయ సంఘాలకు రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం ధన్యవాదాలు తెలిపింది.

## ప్రాణాలు రబ్బరు పడవలో పెట్టుకుని..

# సాహసం చేసిన చైనా మాజీ పోలీసు



చైనా ప్రభుత్వంపై అసమ్మతి గళం వినిపించి, పలుమార్లు నిర్బంధానికి గురైన ఓ వ్యక్తి డేరింగ్ జర్నీ చేశాడు. చిన్న రబ్బరు పడవలో 30 గంటలపాటు సముద్రంలో అత్యంత ప్రమాదకరంగా ప్రయాణించి దేశం దాటాడు. ఈ మాజీ పోలీసు అధికారి స్టోరీ ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. 68 ఏళ్ల డాంగ్ గాంగ్ పింగ్.. చైనా మాజీ పోలీసు అధికారి. తియాన్మెన్ స్క్వేర్ అణచివేత (1989) జరిగి పదేళ్లు అయిన సమయంలో.. ఆ ఘటనను వ్యతిరేకిస్తూ ఒక లేఖపై సంతకం చేశాడు. దాంతో అతడు ఉద్యోగాన్ని కోల్పోయాడు. ఇలా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తన గళాన్ని వినిపిస్తూ పలుమార్లు అరెస్టయ్యాడు. దాంతో తనకు స్వేచ్ఛ కావాలంటే చైనాలో ఉండకూడదని నిర్ణయించుకున్నాడు. 2015లో తన కుటుంబంతో కలిసి థాయిలాండ్‌కు వెళ్లాడు. అక్కడినుంచి డాంగు మినహా మిగతా కుటుంబ సభ్యులకు కెనడా వెళ్లేందుకు అనుమతి లభించింది. డాంగ్‌ను మాత్రం థాయ్ అధికారులు చైనాకు డిపోర్ట్ చేశారు. ఆ తర్వాత మళ్లీ జైలు శిక్ష ఎదుర్కొన్నాడు. 2019లో జైలునుంచి విడుదలైన తర్వాత.. తన కుటుంబాన్ని కలుసుకునేందుకు దేశం దాటే ప్రయత్నాలను కొనసాగించాడు. అక్రమంగా సరిహద్దు దాటేందుకు యత్నించాడని చైనా అధికారులు మరోసారి అతడిని నిర్బంధించారు. ఈసారి విడులైన తర్వాత.. వెయిహై ప్రాంతం నుంచి బయల్దేరి.. సముద్రంలో ఒక రబ్బర్ బోట్‌లో తన ప్రయాణం కొనసాగించాడు. 30 గంటలపాటు డేరింగ్ జర్నీ చేశాడు. దక్షిణకొరియా తీరానికి చేరిన అతడిని మత్స్యకారులు గుర్తించారు. వారు ఇచ్చిన సమాచారంతో తీరరక్షక సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఇది చైనా, దక్షిణ కొరియా దేశాల సంబంధాలపై ప్రభావం చూపే అంశమని, దాంతో దక్షిణ కొరియా అతడిని బహిష్కరించే అవకాశం ఉందని తెలుస్తోంది. స్వేచ్ఛ కోసం, కుటుంబంతో కలిసేందుకు కొన్నేళ్లుగా డాంగ్ ప్రయత్నిస్తున్నాడని, అతడిని వెనక్కి పంపించేయొద్దని చైనాలోని మానవహక్కుల సంఘాలు కోరుతున్నాయి.

## సీజ్‌ఫైర్.. మళ్లీ పొడిగింపు



అమెరికా-ఇరాన్ యుద్ధం విషయంలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నట్టు కనిపిస్తోంది. ఇప్పటికే అమల్లో ఉన్న కాల్పుల విరమణను మరో 60 రోజులపాటు పొడిగించేందుకు, ఇరాన్ అణు కార్యక్రమంపై చర్చలను ప్రారంభించేందుకు అమెరికా, ఇరాన్ ప్రతినిధులు తాత్కాలిక ఒప్పందానికి చేరువైనట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇంకా సంతకం చేయాల్సి ఉందని పేర్కొన్నాయి. ఇరు దేశాల దాడులతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నవేళ ఈ పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## 70శాతం గాజాను స్వాధీనం

### చేసుకోమని ఆదేశించా: నెతన్యాహు



గాజా భూభాగంలో 70 శాతానికిపైగా స్వాధీనం చేసుకోవాలని సైన్యాన్ని ఆదేశించినట్టు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. హమాస్‌పై ఇజ్రాయెల్ తన పట్టు బిగిస్తోందన్నారు. "ప్రస్తుతం గాజా భూభాగంలో 60 శాతం మా చేతుల్లో ఉంది. దశలవారీగా ముందుకు సాగుతూ... 70 శాతానికి చేరుకోవాల్సిందిగా సైన్యానికి ఆదేశాలు జారీ చేశాను" అని నెతన్యాహు వెల్లడించారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య గతేడాది అక్టోబరులో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సమయంలో.. గాజాలో సుమారు 53శాతం భూభాగం ఐడీఎఫ్ నియంత్రణలో ఉంది. ఈ ఏడాది ఏప్రిల్లో ఐడీఎఫ్ విడుదల చేసిన మ్యాప్‌ల ప్రకారం.. అది 64శాతానికి పెరిగింది. గాజాలోని మరిన్ని ప్రాంతాలను స్వాధీనం చేసుకోవడం వల్ల.. దాదాపు 20 లక్షలమంది పాలస్తీనియన్ల పరిస్థితి మరింత దుర్భరమవుతుందని, వారు బలవంతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లాల్సి వస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## అమెరికా స్థావరాలపై

# ఇరాన్ ప్రతీకార దాడులు



పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు శాంతి ఒప్పందంపై చర్చలు కొనసాగుతుండగానే.. అమెరికా-ఇరాన్ మధ్య భీకర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. హర్మూజ్ సమీపంలో అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్ క్షిపణులు ప్రయోగించింది. అగ్రరాజ్య సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టింది. హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ సైనిక స్థావరాలపై అమెరికా దళాలు దాడులు చేశాయి. ఇది జరిగిన కాసేపటికే బందర్ అబ్బాస్ పోర్టువద్ద కూడా పలుమార్లు పేలుడు శబ్దాలు వినిపించాయి. ఈ దాడులను ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ దురాక్రమణ చర్యగా అభివర్ణించింది. అమెరికా పదేపదే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని ఇరాన్ ఆరోపించింది. ఇలాంటి దురాక్రమణలు కొనసాగితే.. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. అంతేగాక, తాజా దాడులకు ప్రతీకారంగా గల్ఫ్ దేశాల్లోని అమెరికా బేస్‌లను తాము లక్ష్యంగా చేసుకున్నట్టు ఐఆర్‌జీసీ తెలిపింది. కానీ, అది ఎక్కడి స్థావరం అనే విషయాన్ని వెల్లడించలేదు. అయితే తమ గగనతలంపైకి క్షిపణులు, డ్రోన్లు దూసుకొచ్చాయని కువైట్ దళాలు పేర్కొన్నాయి. వాటిని సమర్థవంతంగా అడ్డుకున్నట్టు వెల్లడించాయి.

# గుజరాత్‌పై రాజస్థాన్ నెగ్గుతుందా?

### నేడే క్వాలిఫయర్ 2 మ్యాచ్




ముల్లాన్‌పూర్: ఐపీఎల్ 2026లో ఫైనల్ బెర్తు కోసం మరో కీలక పోరుకు రంగం సిద్ధమైంది. ముల్లాన్‌పూర్ వేదికగా శుక్రవారం గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ క్వాలిఫయర్ 2లో తలపడనున్నాయి.

ఈ పోరులో నెగ్గిన జట్టు.. ఫైనల్‌కు చేరుకుంటుంది. ఓడిన జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించాల్సిందే. అయితే ఎలిమినేటర్‌లో బలమైన ఎస్ఆర్‌హెచ్‌ను ఓడించిన రాజస్థాన్.. భీకర ఫామ్‌లో ఉంది. మరోవైపు క్వాలిఫయర్ 1లో ఆర్సీబీ చేతిలో చిత్తుగా ఓడిన గుజ రాత్.. మరో అవకాశం దక్కించుకుని విజయం కోసం ఎదురు చూస్తుంది.


**ఇరు జట్ల సమీకరణాలు ఎలా ఉన్నాయంటే..**

ఈ రెండు జట్ల మధ్య హెడ్ టూ హెడ్ రికార్డులు పరిశీలిస్తే.. గుజరాత్ టైటాన్స్‌దే స్పష్టమైన ఆధిపత్యం కనిపిస్తోంది. ఇప్పటి వరకు ఐపీఎల్‌లో ఇరుజట్లు 10 సార్లు తలపడ్డాయి. అందులో గుజరాత్ 7 సార్లు విజయం సాధించగా.. రాజస్థాన్ కేవలం మూడింట్లోనే గెలుపొందింది. మరి క్వాలిఫయర్ 2లో గుజరాత్‌పై రాజస్థాన్ నెగ్గుతుందా? ఓటమి సెంటిమెంట్‌ను చెరిపేస్తుందేమో చూడాల్సి ఉంది. కాగా ముల్లాన్‌పూర్‌లో రాజస్థాన్ రాయల్స్ ఇప్పటి వరకు ఆడిన ఏ మ్యాచులోనూ ఓడిపోలేదు. క్వాలిఫయర్ 2కి కూడా ఇదే వేదిక కావడం.. ఆర్ఆర్ బ్యాటర్లు వైభవ్ సూర్యవంశీ, ధ్రువ్ జురెల్ భీకర ఫామ్‌లో ఉండటంతో గుజరాత్ గెలుపు అంత సులువు కాదని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఎస్ఆర్‌హెచ్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో టాస్ ఓడినప్పటికీ తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్ఆర్.. 243 పరుగుల భారీ స్కోర్ చేయగలిగింది. ఆ స్కోర్‌ను డిఫెండ్ చేసుకుని ఎస్ఆర్‌హెచ్‌ను చిత్తుగా ఓడించి క్వాలిఫయర్ 2కి అర్హత సాధించింది.

**అక్కడ సాయి సుదర్శన్.. ఇక్కడ వైభవ్!**

టోర్నీ ఆరంభంలో వరుస విజయాలతో ప్లే ఆఫ్స్ రేసులోకి వచ్చిన రాజస్థాన్ రాయల్స్ ఆ తర్వాత గాడి తప్పింది. ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ముంబైపై తప్పక గెలవాల్సిన పోరులో విజయం సాధిం చి.. ప్లే ఆఫ్స్‌కు చేరింది. బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న హైదరా బాద్‌ను ఎలిమినేటర్‌లో చిత్తు చేసింది. ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీ దూకుడుకు చెక్ పెట్టగలిగితేనే గుజరాత్‌కు గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అయితే గుజరాత్ టైటాన్స్ ఓపెనర్లు సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. సిరాజ్, హోల్డర్, ప్రసిద్ధ్ కృష్ణ, రబాడా, రషీద్ ఖాన్ వంటి బౌలర్లు విజృంభిస్తున్నారు. వైభవ్ విధ్వంసాన్ని గుజరాత్ బౌలర్లు కట్టడి చేస్తారా? ఇదే ఫామ్‌ను కొనసాగిస్తూ రాజస్థాన్ ఫైనల్ చేరుకుంటుందా? అనేది చూడాల్సి ఉంది. కాగా ఈ పోరులో నెగ్గిన జట్టు ఆదివారం ఆర్సీబీతో ఫైనల్ సమరంలో తలపడనుంది.

## ఆసియా క్రీడలకు వినేశ్ ఫొగాట్‌పై సుప్రీంకోర్టును ఆశ్రయించిన రెజ్లింగ్ సమాఖ్య



ఢిల్లీ: ఆసియా క్రీడల సెలక్షన్ ట్రయల్స్ 2026లో పాల్గొనేందుకు స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు ఇటీవల ఢిల్లీ హైకోర్టు అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ ఉత్తర్వును సవాల్ చేస్తూ భారత రెజ్లింగ్ సమాఖ్య(డబ్ల్యూఎఫ్ఐ) సుప్రీంకోర్టును ఆశ్రయిం చింది. ఈ పిటిషన్ జస్టిస్‌లు పి.ఎస్.నరసింహ, అలోక్ అరధేలతో కూడిన ధర్మాసనం ముందు విచారణకు రాగా శుక్రవారం వాదనలు జరగనున్నాయి. మే 22న ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వుల నుంచి ఈ న్యాయ వివాదం మొదలైంది. ఆ ఉత్తర్వులో రాబోయే సెలక్షన్ ట్రయల్స్‌లో పోటీ చేయడానికి ఫొగాట్‌కు అనుమతి లభించింది. మే 30, 31 తేదీల్లో ఆసియా క్రీడల సెలక్షన్ ట్రయల్స్ జరగనున్నాయి. ఆసియా క్రీడల కోసం భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) నిర్దేశించిన ఎంపిక ప్రమాణాలు వివక్షపూరితంగా ఉన్నాయని ఇటీవల ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది.

రెజ్లింగ్ సమాఖ్య నిర్ణయించిన ప్రమాణా లు గత ప్రదర్శనలను పరిగణనలోకి తీసుకునేలా లేవని వ్యాఖ్యానించింది. ఎంపిక ట్రయల్స్ నుంచి వినేశ్‌ను మినహాయిం చడం ఆమె తీసుకున్న ప్రసూతి విరామానికి నేరుగా ముడిపడి ఉందని వెల్లడించింది. మే 9న వినేశ్‌కు డబ్ల్యూఎఫ్ఐ జారీ చేసిన షోకాజ్ నోటీసులో.. అధిక బరువుతో పారిస్ ఒలింపిక్స్ ఫైనల్లో వినేశ్ అనర్హతకు గురికావడాన్ని దేశానికి అవమానం అని వ్యాఖ్యానించడంపై హైకోర్టు సీరియస్ అయింది. ట్రయల్స్‌లో వినేశ్ పాల్గొనేందుకు నిబంధనలు అంగీకరించవని డబ్ల్యూఎఫ్ఐ చేసిన వాదనను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది.

మే 30,31 తేదీలలో జరగనున్న ట్రయల్స్‌లో వినేశ్‌ను పాల్గొనేందుకు అను మతించాలని ఆదేశించింది. ఎంపిక ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించడానికి, ట్రయల్స్‌ను డబ్ల్యూఎఫ్ఐ ద్వారా వీడియో రికార్డ్ చేయాలని కూడా కోర్టు ఆదేశించింది.

# కేన్ విలియమన్స్ వరల్డ్ రికార్డ్



బెల్‌ఫాస్ట్: న్యూజిలాండ్ స్టార్ క్రికెటర్లు కేన్ విలియమ్సన్, టామ్ లాథమ్‌లు ఓ అరుదైన రికార్డును తమ పేరిట లిఖించుకు న్నారు. ప్రపంచవ్యాప్తంగా 12 విభిన్న దేశాలలో టెస్ట్ క్రికెట్ ఆడిన తొలి జంటగా వారిద్దరూ రికార్డులెక్కారు. ఐర్లాండ్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించారు. బెల్‌ఫాస్ట్ వేదికగా ఐర్లాండ్‌తో జరుగుతున్న టెస్టు మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ భారీ స్కోర్ దిశగా దూసుకెళ్తోంది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి కివీస్ 5 వికెట్ల నష్టానికి 361 పరుగుల భారీ స్కోర్ సాధించింది. క్రీజులో టామ్ బ్లండెల్(142), డీన్ ఫాక్స్‌క్రాఫ్ట్(38) ఉన్నారు. అంతకంటే ముందు రచిన్ రవీంద్ర(121) సెంచరీతో సత్తా చాటాడు. ఈ మ్యాచ్‌తో కేన్ విలియమ్సన్, టామ్ లాథమ్‌లు 12 విభిన్న దేశాలలో టెస్ట్ క్రికెట్ ఆడిన తొలి జంటగా రికార్డు సృష్టించారు. వీరికంటే ముందు ఈ ఇద్దరు ఆటగాళ్లు 11 దేశాలలో టెస్ట్ మ్యాచ్‌లు ఆడి షేన్ వార్న్, క్రిస్ గేల్, శివనారా యణ్ చందర్‌పాల్‌లతో పాటు పలువురు పాకిస్థాన్ దిగ్గజ ఆటగాళ్లతో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో ఉండేవారు. కానీ ఈ మ్యాచ్‌లో వారిందరిని కేన్, లాథమ్ అధిగమించారు. ఈ మ్యాచ్‌లో విలియమ్సన్ 36 పరుగులు చేసి పర్వాలేదని పించగా... టామ్ లాథమ్ మాత్రం ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరాడు. విలియమ్సన్ 2010లో భారత్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా టెస్ట్ క్రికెట్‌లో అరంగ్రేటం చేశాడు. తన తొలి మ్యాచ్‌లోనే సెంచరీ సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. అతడి కెప్టెన్సీలో కివీస్ తొలి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(2021) టైటిల్‌ను సొంతం చేసుకుంది. విలియమ్సన్ ఇప్పటివరకు 109 టెస్టుల్లో 9,497 పరుగులు చేశాడు. లాథమ్ విషయానికి వస్తే ఇప్పటివరకు 92 టెస్టులు ఆడి 16 సెంచరీలు, 31 అర్ధసెంచరీలతో 6,261 పరుగులు సాధించాడు.

# యూనివర్సల్ బేబీ బాస్ తాండవం

### *క్రిస్ గేల్ రికార్డు బద్దలు*

రాజస్థాన్: వైభవ్ సూర్యవంశీ.. ప్రస్తుతం క్రీడా ప్రపంచంలో ఇతడి పేరే మార్మోగిపోతోంది. ఎలిమినేటర్ పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లకు చుక్కలు చూపించాడు ఈ 15 ఏళ్ల కుర్రా డు. 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ.. 29 బంతుల్లో 97 పరుగులు.. తృటిలో ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డు మిస్ అయింది. అయితేనేమీ జరగాల్సిన విధ్వంసం జరిగిపోయింది. అతడి ధాటికి సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇంటిబాట పట్టాల్సి వచ్చింది. అయితే ఎస్ఆర్‌హెచ్‌పై భీకర ఇన్నింగ్స్ ఆడిన వైభవ్.. క్రిస్ గేల్ ఆల్‌టైం రికార్డును బ్రేక్ చేసి చరిత్ర సృష్టించాడు. వైభవ్ సూర్యవంశీ ఈ మ్యాచ్‌లో 97 పరుగులు చేశాడు. ఇందులో 12 సిక్సర్లు, 5 ఫోర్లు ఉన్నాయి. ఈ క్రమంలో ఒకే ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా వైభవ్ రికార్డు సృష్టించాడు. 2012లో క్రిస్ గేల్ నెలకొల్పిన 59 సిక్సర్ల రికార్డును వైభవ్ బద్దలు కొట్టాడు. ఈ సీజన్‌లో 15 ఇన్నింగ్స్‌లో 680 పరగులు చేసిన అతడు.. ఆరెంజ్ క్యాప్‌ను దక్కించుకున్నాడు. మొత్తంగా ఇప్పటి వరకు ఈ సీజన్‌లో 65 సిక్సర్లు, 55 ఫోర్లు బాదాడు.

**రికార్డులే రికార్డులు!**

ఎస్ఆర్‌హెచ్‌పై వైభవ్ కేవలం 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. దీంతో ప్లే ఆఫ్స్ మ్యాచుల్లో అత్యంత వేగవం తమైన అర్ధశతకం సాధించిన బ్యాటర్ల జాబితాలో అతడు సురేశ్ రైనాతో సమంగా నిలిచాడు. 20 బంతుల్లోపు అత్యధిక హాఫ్ సెంచరీలు సాధించిన ప్లేయర్ల జాబితాలో వైభవ్ సూర్యవంశీ.. నికోలస్ పూరన్‌తో సమంగా నిలిచాడు. 20 బంతుల్లోపు అభిషేక్ శర్మ 6 సార్లు హాఫ్ సెంచరీలు చేయగా, నికోలస్ పూరన్, వైభవ్ ఐదు సార్లు చేశారు. పవర్ ప్లేలో అత్యధిక సార్లు 50కి పైగా స్కోర్ చేసిన ప్లేయర్ల జాబితాలో వైభవ్ రెండో స్థానంలో నిలిచాడు. డేవిడ్ వార్నర్(6 సార్లు) అగ్రస్థానంలో ఉండగా, వైభవ్ సూర్యవంశీ(5 సార్లు), ట్రావిస్ హెడ్(4 సార్లు) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఐపీఎల్ పవర్ ప్లేలో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగానూ వైభవ్ సూర్యవంశీ రికార్డు సృష్టించాడు. ఎస్ఆర్‌హెచ్‌పై పవర్ ప్లేలోనే



వైభవ్ 8 సిక్సర్లు బాదాడు. ఆ తర్వాతి స్థానాల్లో సనత్ జయసూర్య, బట్లర్, బెయిర్‌స్టో, అభిషేక్ శర్మ ఉన్నారు. వీరంతా పవర్ ప్లేలో 7 సిక్సర్లు బాదారు. తాజాగా వైభవ్ ఈ రికార్డును కూడా బ్రేక్ చేశాడు.


**ప్లే ఆఫ్స్‌లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డు**


*సురేశ్ రైనా(16 బంతుల్లో)- పంజాబ్ కింగ్స్‌పై*
*వైభవ్ సూర్యవంశీ(16 బంతుల్లో)- ఎస్ఆర్‌హెచ్‌పై*
*గిల్‌క్రిస్ట్(17 బంతుల్లో)- ఢిల్లీ క్యాపిటల్స్‌పై*
*ఎంఎస్ ధోని(20 బంతుల్లో)- ముంబైపై*

# వన్‌మన్త్.. వైల్డ్ యాక్షన్ ఎపిసోడ్

మహేశ్‌బాబు కాంపౌండ్‌నుంచి రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసి. స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న మూవీలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీమేల్ లీడ్ రోల్. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మాధవన్, ప్రకాశ్‌రాజ్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న మూవీకి సంబంధించి ఏదోక వార్త నెట్టింట వైరలవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. షూటింగ్ దశలో ఉన్న వారణాసి కొత్త షెడ్యూల్ వార్త ఒకటి నెట్టింట హైప్ క్రియేట్ చేస్తోంది.

జక్కన్న టీం నెక్స్ట్ సినిమాలో వచ్చే ఓ భారీ వైల్డ్ యాక్షన్ ఎపిసోడ్‌ను ప్లాన్ చేస్తుందట. ఒళ్లు గగుర్పొడిచే స్టంట్స్, భారీ సెట్స్, ఇంటెన్స్ యాక్షన్ కొరియోగ్రఫీ లాంటి కీ ఎలిమెంట్స్‌తో ఈ షెడ్యూల్ కొనసాగనుందట. తాజా టాక్ ప్రకారం నాన్‌స్టాప్ నెలపాటు రాజమౌళి టీం ప్లాన్ చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. సినిమాలో ఇదే బిగ్గెస్ట్ యాక్షన్ సీక్వెన్స్ అని.. భారతీయ సినిమా చరిత్రలో ఇప్పటిదాకా ఎవరూ ప్రయత్నించని విధంగా ఈ సీక్వెన్స్ ఉండబోతుందన్న వార్త ఇప్పుడు మూవీ లవర్స్‌తోపాటు మహేశ్‌బాబు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఇదే నిజమైతే జక్కన్న మరోసారి తన రికార్డులను తానే బీట్ చేయడం పక్కా అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.




# మద్రాస్ హైకోర్టులో 'పెద్ది'కి ఊరట

మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సాన కాంబినేషన్‌లో రాబోతున్న 'పెద్ది' సినిమా విడుదలకు ముందే చిత్ర పరిశ్రమలో సంచలనం సృష్టిస్తోంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతున్న సినిమాపై ఇప్పటికే ట్రైలర్, పాటలతో అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ నేపథ్యంలో చిత్ర బృందానికి మద్రాస్ హైకోర్టు ఒక కీలకమైన భారీ ఊరటనిచ్చే తీర్పును వెలువరించింది. సినిమాను పైరసీ భూతంనుంచి రక్షించేందుకు కోర్టు అత్యంత ప్రాధాన్యత కలిగిన 'యాంటీ-పైరసీ ఇంజంక్షన్' జారీ చేసింది. సినిమా కాపీరైట్ హక్కులను కాపాడుకోవాలనే ఉద్దేశంతో చిత్ర నిర్మాణ సంస్థ దాఖలు చేసిన అత్యవసర పిటిషన్‌ను హైకోర్టు వెకేషన్ బెంచ్ సుదీర్ఘంగా విచారించింది. ఒకవేళ సినిమా విడుదలకు ముందో, లేదా విడుదలైన వెంటనేనో ఇంటర్నెట్‌లో అనధికారికంగా లీక్ అయితే నిర్మాతలకు భారీ ఎత్తున ఆర్థిక నష్టం వాటిల్లుతుందని న్యాయస్థానం ఈ సందర్భంగా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇందులో భాగంగానే 'పెద్ది' సినిమాను ఇంటర్నెట్‌లో అక్రమంగా అప్‌లోడ్ చేయడం, డౌన్‌లోడ్ చేయడం, ప్రసారం చేయడం లేదా కాపీ చేయడం వంటి చర్యలను పూర్తిగా నిరోధిస్తూ కఠిన ఆదేశాలు జారీ చేసింది. 'పెద్ది' టీమ్ తీసుకున్న ముందస్తు చర్యను టాలీవుడ్ వర్గాలతో పాటు సినిమా విశ్లేషకులు, ప్రేక్షకులు సైతం ఎంతో అభినందిస్తున్నారు.

## సందీప్ సినిమాల్లో హీరోయిన్లు

# గ్లామర్‌కే పరిమితం కాదు..



సందీప్ వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా 'స్పిరిట్' తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ సినిమా షూటింగ్‌లో త్రిప్తి డిమ్రీ జాయినయ్యారు. అయితే ఆమె పాత్ర గ్లామర్‌కే పరిమితం అవుతుందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మరో డైరెక్టర్ హేమంత్ మధుకర్ స్పందిస్తూ.. సందీప్ వంగా సినిమాల్లో హీరోయిన్ క్యారెక్టర్లు చాలా బలంగా ఉంటాయన్నారు. త్రిప్తి పాత్ర ప్రేక్షకులను కచ్చితంగా ఆశ్చర్యపరుస్తుందని పేర్కొన్నారు. "సందీప్ రెడ్డి వంగా మహిళా పాత్రలను రాసే విధానాన్ని ప్రేక్షకులు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. ఆయన సినిమాల్లోని కొన్ని ఇంటిమేట్ సీన్స్ చూసి, హీరోయిన్‌కు కేవలం గ్లామర్ పాత్రలే ఇస్తారని అనుకుంటారు. కానీ మీరు నిశితంగా పరిశీలిస్తే.. సందీప్ మహిళలకు చాలా బలమైన, వైవిధ్యమైన పాత్రలను ఇస్తారు. 'అర్జున్ రెడ్డి' సినిమాలో శాలిని పాండే పాత్రను చూస్తే.. ఆమె ఎక్కువగా సింపుల్ కాస్ట్యూమ్‌లోనే కనిపిస్తూ చాలా హోమ్లీ ఇమేజ్ ఉంటుంది. కానీ ఆ క్యారెక్టర్లో ఎంతో ఎమోషన్ ఉంది. అలాగే 'యానిమల్' సినిమాలో రష్మిక పాత్రను గమనిస్తే.. భర్తకు, కుటుంబానికి మధ్య జరిగే ఘర్షణలను తట్టుకునే ఒక బలమైన భార్యగా చూపించారు. 'యానిమల్' హీరో సెంట్రిక్ ఫిల్మ్ అయినప్పటికీ రష్మిక తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు" అని హేమంత్ అన్నారు. "హీరో, హీరోయిన్, విలన్.. ఇలా అందరి పాత్రలను సమానంగా, పవర్ఫుల్ రాయడంపైనే సందీప్ వంగా దృష్టి పెడతారు. ఇక 'స్పిరిట్' సినిమాలో దీపికా పదుకొణె స్థానంలో త్రిప్తి వచ్చారనే వార్తలను నేను పట్టించుకోను. ఈ రోజుల్లో దర్శకులు వారు రాసుకున్న పాత్రకు ఎవరు సరిపోతారో చూసి ఎంపిక చేసుకుంటారు. త్రిప్తి కచ్చితంగా అందరి అంచనాలను అందుకుంటారని నేను నమ్ముతున్నాను" అని హేమంత్ అన్నారు.

# విశ్వనాథ్ అండ్ సన్స్.. డేట్ కన్ఫర్మ్



తమిళ స్టార్ హీరో సూర్య నటించిన రీసెంట్ మూవీ 'కరుప్పు' బాక్సాఫీస్ దగ్గర బ్లాక్‌బస్టర్ రెస్పాన్స్‌తో దూసుకెళ్తోంది. సూర్య కెరీర్‌లో ఈ సినిమా సాలిడ్ హిట్‌గా నిలిచి ఆయనకు చాలా రోజుల తర్వాత ఓ బ్లాక్‌బస్టర్ హిట్ అందించింది. ఇక ఈ సినిమా ఇచ్చిన బూస్ట్‌తో తన నెక్స్ట్ చిత్రాన్ని రిలీజ్‌కు రెడీ చేస్తున్నాడు ఈ హీరో. దర్శకుడు వెంకీ అట్లూరి డైరెక్షన్‌లో సూర్య నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఇటీవలే విడుదలైన ఈ సినిమా ఫస్ట్‌లుక్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోగా.. తాజాగా ఈ చిత్రాన్ని ఆగస్టు 14న స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఎమోషన్స్, డ్రామా, పక్కా ఫ్యామిలీ ఎలిమెంట్స్‌తో కూడిన కథతో ఈ చిత్రం ప్రేక్షకులను అలరించనుంది. ఈ వైబ్రెంట్ పోస్టర్‌లో సూర్య ఒక డెప్త్ ఉన్న రోల్‌లో కనిపిస్తాడు. ఈ ఏడాది పండుగ సీజన్‌కు వస్తున్న అతిపెద్ద క్రేజీ ప్రాజెక్టులలో ఇది ఒకటిగా నిలవనుంది. ఈ చిత్రంలో మమితా బైజు, రాధికా శరత్‌కుమార్, రవీనా టాండన్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.

## డాన్-3..
## షారుఖ్ దగ్గరికేనా?

బాలీవుడ్ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న 'డాన్-3' సినిమా కొన్ని రోజులుగా వార్తల్లో ఉన్న విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన ఒక వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఆ ఫ్రాంచైజీలోకి మళ్లీ షారుక్ ఎంట్రీ ఇస్తే బాగుంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. గతంలో రెండు భాగాల్లోనూ షారుక్ ఖాన్ తన అద్భుతమైన నటనతో 'డాన్' పాత్రకు ప్రాణం పోశారు. అయితే మూడో భాగం స్క్రిప్ట్ విషయంలో విముఖత వ్యక్తం చేస్తూ ఆయన ఈ సినిమాను తిరస్కరించినట్టు గతంలో వార్తలు వచ్చాయి.అయితే,ఇప్పుడు 'డాన్-3' నుంచి రణ్‌వీర్ వైదొలగడంతో మూవీ టీమ్ మళ్లీ షారుక్‌తో చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.అయితే,షారుక్ ఈ సినిమా చేయడానికి ఒక ఆసక్తికరమైన కండిషన్‌పెట్టినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. 'జవాన్'చిత్రంతో తనకు భారీ బ్లాక్బస్టర్ అందించిన దర్శకుడు అట్లీని ఈ ఫ్రాంచైజీలోకి తీసుకొస్తేనే తాను మళ్లీ 'డాన్'పాత్రను పోషించడానికి సిద్ధంగాఉన్నట్టు ఆయన స్పష్టం చేశారట. దీనిపై అధికారిక ప్రకటన రానప్పటికీ బాలీవుడ్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. 2022లో షారుక్ 'డాన్-3'ని నిరాకరించడంతో మేకర్స్ రణ్‌వీర్ సింగ్ను ఎంపిక చేశారు. అయితే, గ్యాంగ్‌స్టర్ కథాంశంతో తెరకెక్కిన 'ధురంధర్' ఘనవిజయం తర్వాత రణ్‌వీర్ సింగ్ తన ఎంపికల విషయంలో జాగ్రత్త వహిస్తూ 'డాన్' మూడో భాగం నుంచి వైదొలిగారు. దీనిపై వివాదం కొనసాగుతోంది. ఇక ఈ సినిమాలో ఇతర నటీనటుల విషయంలో ఇప్పటికీ స్పష్టత లేదు. హీరోయిన్‌గా మొదట కియారా అద్వాణీని అనుకున్నప్పటికీ, ప్రస్తుతం ఆమె స్థానంలో కృతిసనన్ వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. అలాగే విలన్ పాత్ర కోసం విక్రాంత్ మాస్సే, విజయ్ దేవరకొండలను సంప్రదించారని టాక్..!





# అది.. వాళ్లకిచ్చే మర్యాద

వేరే పరిశ్రమకి వెళ్లినప్పుడు అక్కడి స్థానిక భాష మాట్లాడటం చాలా ముఖ్యమని, ఇదంతా పబ్లిసిటీ కోసం కాదంటోంది అందాల తార శ్రీలీల. భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకుల్ని అలరించే ఈ భామ.. తన డ్యాన్స్‌తో కుర్రకారుని ఉర్రూతలూగిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈమె వివిధ ప్రాంతాల ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వడం గురించి మాట్లాడింది. "నా విషయానికొస్తే... నేను ప్రతి భాషను గౌరవిస్తాను. పలు చిత్ర పరిశ్రమల్లో అవకాశాలు అందుకుంటూ పనిచేస్తున్నా... కాబట్టి ఒక ప్రాంతానికి వెళ్లినప్పుడు తప్పకుండా అక్కడి భాషలోనే మాట్లాడతా. ఆ ప్రదేశానికి, అక్కడి భాషకు, ప్రజలకు ఇచ్చే గౌరవం అది. సినీతారలకు, ప్రేక్షకులకు మధ్య భాష ఒక భావోద్వేగ వారధి లాగా ఉంటుంది. అందుకే ప్రచార కార్యక్రమాల్లో స్థానిక భాషల్లో మాట్లాడటం వల్ల వారి మధ్య దూరం తగ్గుతుందనేది నా అభిప్రాయమ"ని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె హిందీలో కార్తిక్ ఆర్యన్‌తో ఓ ప్రేమకథా చిత్రంతోపాటు ధనుష్ నటిస్తున్న మరో సినిమాలో నాయికగా నటిస్తుంది.